




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com









సంపుటి : 19 | సంచిక : 35 వెల : 4 శనివారం 18 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


### దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025'

# ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ





**న్యూఢిల్లీ,జనవరి17 :** దేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విస్తరణకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గ్రీన్ టెక్నాలజీ, ఈవీలు, హైడ్రోజన్ ఇంధనం, జీవ ఇంధనాల అభివృద్ధిపై భారతదేశం దృష్టిసారి స్తోందన్నారు. దిగ్గజ వ్యాపారవేత్తలు రతన్ టాటా, ఒసాము సుజుకీ భారతదేశ ఆటో రంగం వృద్ధికి.. మధ్యతరగతి ప్రజల కలను నెరవేర్చడానికి ఎంతో సహకారం అందించారని అన్నారు. భారత్ పెట్టుబడులకు స్వర్గధామమని.. మొబిలిటీ రంగంలో తమ భవిష్యత్తును రూపొందించుకోవాలని చూస్తున్న ప్రతీ పెట్టుబడిదారుడికి భారతదేశం అత్యుత్తమ గమ్యస్థానంగా నిలుస్తుందని అన్నారు. 'భారత్ మొబిలిటీ ఎక్స్ పో 2025'ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. పెరుగుతున్న మధ్యతరగతి, వేగవంతమైన పట్టణీకరణ, సరసమైన వాహనాలు భారతదేశంలో ఆటో రంగాన్ని ముందుకు తీసుకువెళుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. దాదాపు 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని, వీరు వాహనాలను కొనుగోలు చేయాలనుకుంటున్నారని ప్రధాని మోదీ చెప్పారు. ఈవీలను ప్రోత్సహించడానికి పలు ప్రాంతాల్లో ఛార్జింగ్ పాయింట్లను ఏర్పాటుచేశామన్నారు. మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం దేశంలో ఆటో పరిశ్రమ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఈ దశాబ్దం చివరికి ఎలక్ట్రిక్ వాహనాల(ఇ ÷ఎ)అమ్మకాలు ఎనిమిది రెట్లు పెరుగుతాయని అన్నారు. 5 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఫ్రేమ్-2 పథకం కింద రూ.8000 కోట్లకు పైగా సబ్సిడీగా ఇచ్చామని ప్రధాని పేర్కొన్నారు. దీంతో 16 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటుచేశామన్నారు. దిల్లీలోనే 1200 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ఒకప్పుడు భారతదేశంలో నాణ్యమైన రోడ్లు లేకపోవడంతో ప్రజలు కార్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపకపోయేవారని ప్రధాని పేర్కొన్నారు.

## స్కిల్ వర్సిటీకి టెక్నికల్ సహకారం

### సిఎం రేవంత్ సమక్షంలో కీలక ఒప్పందం



**హైదరాబాద్,జనవరి 17:** నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయు కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజ న్‌ల సమక్షంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఐటీఈ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ శుక్రవారం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. సింగపూర్ ఐటీఈ పదో తరగతి చదివే విద్యార్థుల స్థాయి నుంచి చదువు పూర్తి చేసిన యువత, ఆసక్తి ఉన్న ఏ వయసు వారికైనా.. పరిశ్రమలు, ఐటీ సంస్థల సహకారంతో జాబ్ రెడీ శిక్షణను ఇస్తుంది. 'స్కిల్స్ ఫర్ ఫూచర్, స్కిల్స్ ఫర్ లైఫ్' అనే నినాదంతో పనిచేస్తున్న ఐటీఈలో ప్రస్తుతం 28 వేల మంది శిక్షణ పొందుతున్నారు. మొత్తం వంద ఫుల్ టైమ్ కోర్సులకు ఆన్‌లైన్, క్యాంపస్ శిక్షణ ఇక్కడ అందుబాటులో ఉంటుంది. ఐటీఈకి ఐదు వేల పరిశ్రమలతో భాగస్వామ్యం ఉంది. పరిశ్రమలు తమకు అవసరమైన మానవ వనరులకు ఐటీఈలో నేరుగా శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయి. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ తన శిక్షకులకు ఐటీఈతో ట్రెయినింగ్ (ట్రెయినింగ్ ఫర్ ట్రెయినర్స్) ఇప్పించేలా ఒప్పందరం కుదుర్చుకుంది.

## 31నుంచి బడ్జెట్

# సమావేశాలు



**న్యూఢిల్లీ,జనవరి 17:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. రెండు విడతల్లో ఈ సమావేశాలు నిర్వహించనున్నారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత, మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 31న పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు.

## హామీలను అమలు చేసేదాకా

# నిలదీస్తూనే ఉంటా

### షాబాద్ బిఆర్ఎస్ రైతు ధర్నా సభలో కెటిఆర్



**రంగారెడ్డి,జనవరి 17:** కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీలని చెప్పి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేశారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. కేవలం ఉచిత బస్సు ప్రయాణంతో సరిపెట్టారని ఆరోపించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్‌లో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన ప్రసంగించారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న 1.67 కోట్ల మంది ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి నెలకు రూ.2,500 చొప్పున రూ.30వేలు సీఎం రేవంత్‌రెడ్డి బాకీ ఉన్నారు. ఒక్కో రైతుకు ఎకరానికి రూ.17,500 బాకీ పడ్డారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని నిరూపిస్తే రాజీనామా చేస్తా. గతంలో రైతుబంధుకు అడ్డుగా పిటిషన్ వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ మహిళలు, రైతులు నిలదీయాలని ఈ సందర్భంగా కెటిఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రుణమాఫీ వంద శాతం పూర్తయిందని నిరూపిస్తే.. నేను, మా ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తాం' అంటూ సవాల్ విసిరారు. ఆరు గ్యారెంటీలు ఇచ్చి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. కేవలం ఫ్రీ బస్సుతో సరిపెట్టారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు రేవంత్ రూ.30 వేలు బాకీ పడ్డారని.. రూ.30 వేలు ఇస్తేనే ఓటేస్తామని మహిళలు నిలదీయాలని మాజీ మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడు రూ.7600 కోట్లు రైతుబంధు వేసేందుకు తాము సిద్ధమైతే ఈసీకి లేఖ రాసి రైతు బంధును వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు.

## పాత రేషన్ కార్డులు

# తొలగించడం లేదు

### కొత్త కార్డులను 26 నుంచి ఇవ్వబోతున్నాం

### మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ



**కరీంనగర్,జనవరి 17:** పాత రేషన్ కార్డులు తొలగిస్తారనే ప్రచారం అబద్ధమని, అలాంటివి నమ్మవద్దని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ నెల26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు. అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి జనవరి 26 నుండి కొత్త కార్డులు ప్రభుత్వం ఇస్తుందని, ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. రేషన్ కార్డు అర్హత ఉండి రాకుంటే.. సంబంధిత అధికారికి, ప్రజాప్రతినిధులకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వచ్చని మంత్రి పొన్నం చెప్పారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలం ఇందుర్తి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ? 'జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుంది. తెలంగాణ ప్రజలకు కొన్ని అంశాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నా. 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే తెలంగాణలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఇప్పుడు పాత 90 లక్షల రేషన్ కార్డులు చర్చ కాదు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకుండా, కొత్తగా పెళ్లి అయిన వారికి, కొత్త కుటుంబాలు, మార్పులు చేర్పులు, అర్హత ఉండి కొత్త రేషన్ కార్డులు రాని వారికి శుభవార్త చెబుతున్నా.

## కృష్ణాజలాలపై కెసిఆర్

# పోరు ఫలించింది

### ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,జనవరి17:** బీడుబడ్డ తెలంగాణ భూములకు కృష్ణా జలాలను మళ్లించాలని ఉద్యమ నేత కెసిఆర్ చేసిన కృషి ఫలించిందని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కృష్ణా జలాల్లో వాటాపై ట్రిబ్యునల్ ఉత్తర్వులపై ఎంఎల్‌సి కవిత ఎక్స్ వేదికగా స్పందించారు. కృష్ణా నీళ్లలో మా వాటా మాకే అని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన పోరాట ఫలాలు అందుకోవడం ఎంతో దూరంలో లేదని వ్యాఖ్యానించారు. రాష్ట్రాల వారీగా నీటి కేటాయింపులపై విచారణ జరపాలని గత పదేళ్ళుగా కెసిఆర్ చేసిన వాదనకే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ మొగ్గు చూపడం సంతోషకరమని అన్నారు. ఇది బిఆర్ఎస్ పార్టీ విజయం తెలంగాణ ప్రజల విజయం అంటూ ట్వీట్ చేశారు.

## కలకలం రేపిన అఫ్జల్‌గంజ్ కాల్పుల కేసు

### పది ప్రత్యేక బృందాలతో పలుచోట్ల గాలింపు




**హైదరాబాద్,జనవరి17:** కలకలం రేపిన అఫ్జల్‌గంజ్ కాల్పుల కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పది ప్రత్యేక బృందాలతో హైదరాబాద్ సహా రాయ్‌పుర్, బిహార్‌తో పాటు అనుమానిత ప్రాంతాల్లో పోలీసుల గాలింపు కొనసాగుతోంది. కాల్పులు జరిపింది బిహార్‌కు చెందిన అమిత్ కుమార్ ముఠాగా పోలీసులు గుర్తించినట్లు సమాచారం. బీదర్‌లో దోపిడీకి పాల్పడి అక్కడ ఇద్దరిపై కాల్పులు జరిపి.. నగరంలోకి ప్రవేశించి ఇక్కడ నుంచి రాయ్‌పుర్ మీదుగా పారిపోవాలని ప్రయత్నించినట్లు పోలీసులు గుర్తించారు. దొంగలు హైదరాబాద్‌కు ఎలా చేరుకున్నారనే అంశంపై పోలీసులు దృష్టి సారించారు. కాల్పులు జరిపిన ముఠా బిహార్ పారిపోయిందా అనే కోణంలోనూ పోలీసులు విచారణ జరుపుతున్నారు. ముఠాలో ప్రధానంగా అమిత్‌కుమార్ కీలకంగా ఉన్నట్లు.. అతనిపై బిహార్‌లో దోపిడీ, దొంగతనం వంటి పలు కేసులు ఉన్నట్లు గుర్తించారు. సీసీఎస్, టాస్క్‌ఫోర్స్, శాంతిభద్రతల విభాగం పోలీసులు నిందితుల కోసం వేట కొనసాగిస్తున్నారు. బిహార్ పోలీసులను సంప్రదించిన నగర పోలీసు ఉన్నతాధికారులు అమిత్‌కుమార్ నేరాల చిట్టా గురించి ఇప్పటికే తెలుసుకున్నట్లు సమాచారం. అమిత్ ముఠా కర్ణాటకలోని బీదర్, ఆ తర్వాత హైదరాబాద్‌లో కాల్పులతో బీభత్సం సృష్టించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

### రెవెన్యూ, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జనవరి17:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి ,రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం లోని తన కార్యాలయంలో శుక్రవారంనాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ , హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాశ్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ వి.పి. గౌతమ్,జిహెచ్ ఎం సీ కమిషనర్ ఇలంబర్తి, సిఎంఆర్వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చు కోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామ కం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చిం చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇం దిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి జాబితా, నివాస స్థలం లేని వారి జాబితా రెండు జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడు తున్నామని తెలిపారు. ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్‌లో 274 మంది ఇంజనీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ,పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర ప్రభుత్వ విభాగాలలో ఇంజనీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించు కోవచ్చు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



**మంథని / రామగుండం,చేరాలరవీందర్ నేత,జనవరి-17( న్యూస్ 9):**రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించి పారిశుధ్య నిర్వహణ ఇతర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విటల్ నగరలో ప్రమాదకరంగా పగుళ్లు చూపిన వంతెన పరిశీలించిన అదనపు కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గౌతమి నగర్ లోని కాంపోస్టు యార్డ్, డ్రై రిసోర్సెస్ సెంటర్ ను పరిశీలించారు. తడి చెత్తతో కంపోస్ట్ తయారీ పటిష్టంగా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు.అనంతరం ఆదనపు కలెక్టర్ పారిశుధ్య వాహన చోదకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,...ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు క్షేత్రస్థాయిలో ఉండి విధులు నిర్వహించాలని ఆదేశించారు. సేకరించిన చెత్తను ఎక్కడపడితే అక్కడ పడ వేయకుండా డంపింగ్ యార్డ్ కు రవాణా చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులకు ప్రకారం పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన ఉపకరణాలు దుస్తులు వగైరా వెంటనే అందజేయాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రామలింగ%శీ%, ఈఈ రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగభూషణం, సునీల్ రాథోడ్, పర్యావరణ ఇంజనీరింగ్ మధుకర్ తదితరులు అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ వెంట ఉన్నారు.

# ఎండార్స్ మెంట్ డాక్యుమెంట్స్ ఎమ్మార్వో కె లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట:న్యూస్ – 9(ప్రతినిధి కమలాకర్)**ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండలంతెల్లదేవరపల్లి గ్రామంలో రైతులకు ఎండార్స్ మెంట్ డాక్యుమెంట్ ఇస్తున్న విస్సన్నపేట మండల ఎమ్మార్వో కె లక్ష్మీ కళ్యాణి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ భూమి సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెల్లదేవరపల్లి గ్రామ రైతుల సమక్షంలో చెప్పడం జరిగిందిఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి,రాయల సురేష్, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు హరినాథ్,వైస్ ప్రెసిడెంట్ ధారావతు చలపతి, ధారావతు నాగమల్లేశ్వరరావు, ధారావతు రాజేంద్రప్రసాద్,గ్రామ రైతులు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

### పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్



**మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్, జనవరి -17(న్యూస్ 9):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని వారు పాస్ పోర్ట్ కోసం, ఉద్యోగ నియామకాల కోసం, బయట దేశాలకు వెళ్లడం కోసం, తదితర కంపెనీ, సంస్థలు, పరిశ్రమలలో పనిచేయడం కోసం పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ (పీవీసీ) పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ (పీసీసీ) కోసం దరఖాస్తు లు చేసుకొనే వారు కొంతమంది వారిపై గతంలో కేసులు నమోదు కాబడిన కూడా తమపై ఏలాంటి కేసులు లేవని పోలీస్ కేసుల క్లియరెన్స్ నిమిత్తం తప్పుడు అఫిడవిట్ లు సమర్పించడం జరుగుతుంది. రామగుండం కమీషనరేట్ స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిబ్బంది వారి దరఖాస్తు ఆధారంగా విచారణ చేసినప్పుడు కొంతమంది పై కేసులు నమోదు కాబడినవి అని గుర్తించడం జరిగింది. గతంలో కూడా తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఇప్పుడు తప్పుడు అఫిడవిట్ లు ఇచ్చిన సుమారు 20 మందిని స్పెషల్ బ్రాంచ్ వారు గుర్తించడం జరిగింది వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరుగుతుంది. భవిష్యత్తు లో కూడా పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరు తప్పుడు అఫిడవిట్ సమర్పించినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ హెచ్చరించారు. అఫిడవిట్ నోటరీ చేసే వాళ్ళు కూడా మీ దగ్గరకు అఫిడవిట్ కోసం వచ్చే వాళ్లకు కూడా తప్పుడు సమాచారంతో అఫిడవిట్ సమర్పిస్తే విచారణలో పోలీసు వారు గుర్తించడం ద్వారా కేసులు నమోదు కాబడతాయని తెలియజేయాలని సూచించారు.

# రెండు రోజులు నీటి సరఫరా బంద్...

### ప్రధాన పైప్ లైన్ లీకేజీ కి కొనసాగుతున్న మరమత్తు పనులు....

**దేశాయిపేట** ఫిల్టర్ బెడ్ కు నీరు చేరే ప్రధాన పైపులైన్ కు పేరుకవాడ ప్రాంతం లోని పూల రంగయ్య కిరాణ దుకాణం వద్ద ఏర్పడ్డ లీకేజీ కి మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున నేడు రేపు (శని ఆదివారాల్లో)రెండు రోజుల పాటు నీటి సరఫరా జరగదని బల్దియా ఈ ఈ శ్రీ రామోజు శ్రీనివాస్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కారణం గా కేఎంసి వాటర్ ట్యాంక్ కంటి (ఐ – హాస్పిటల్)దవాఖాన వాటర్ ట్యాంక్ రంగంపేట మట్టెవాడ కొత్తవాడ రామన్నపేట పోతన నగర్ హంటర్ రోడ్ ప్రాంతంలోని సంతోషిమాత కాలనీ గాయత్రి నగర్ శాయంపేట లోని కొంత ఏరియా లో రెండు రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయా ప్రాంతల కు చెందిన ప్రజలు గమనించి సహకరించారని ఈఈ కోరారు.

# మాతా శిశు ఆస్పత్రిపై మంత్రికి నిర్లక్ష్యం ఎందుకో చెప్పాలే

### రెండు నెలలుగా డాక్టర్‌ను నియమించలేని దుస్థితి సర్కారుది...
### ఇందిరమ్మ పాలన అంటే ఎమర్జెన్సీ పాలనే కన్పిస్తాంది...
### మెరుగైన వైద్యసేవలందించిన చరిత్ర బీఆర్ఎస్ సర్కార్‌ది...
### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -17(న్యూస్ 9):**

ఆడబిడ్డల కాన్పు తల్లిదండ్రులకు భారం కాకూడదనే గొప్ప ఆలోచనతో ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాతా శిశు ఆస్పత్రి నిర్మాణం చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తే ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ ఆస్పత్రిపై మంత్రి నిర్లక్ష్యం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. శుక్రవారం మంథని పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రిని ఆయన సందర్శించి ఆయా వార్డులను పరిశీలించారు. ఆస్పత్రిలో ఎంత మంది డాక్టర్లు ఉన్నారని, సిబ్బంది ఎంతమంది అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రెండు మాసాలుగా గైనకాలిజిస్ట్ వైద్యుల నియామకం జరుగలేదని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... నిత్యం ముఖ్యమంత్రితో కలిసి తిరుగుతున్న మంథని ఎమ్మెల్యే తన సొంత నియోజకవర్గంలోని మాతా శిశు ఆస్పత్రిలో ఒక వైద్యుడిని నియమించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన నాయకుడికి ఒక పెద్ద పదవి వస్తే ప్రజలు ఎంతో ఆనందిస్తారని, తమకు ఎంతోమేలు జరుగుతుందని ఆశిస్తారని, కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా జరుగుతోందన్నారు. మంథని ప్రజల ఓట్లతో గెలిచి మంత్రిగా అయిన మంథని ఎమ్మెల్యే మంథని ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని, రెండు నెలలుగా మాతా శిశు ఆస్పత్రిలో ఒక గైనకాలజిస్ట్





డాక్టర్‌ను నియమించడంలో విఫలం అయ్యారని ఆయన ఎద్దేవా చేశారు. మంత్రి హెూదాలో ఉండి ఈ ప్రాంత ప్రజలను పురోగతిలోకి తీసుకెళ్లాల్సి ఉండగా అందుకు బిన్నంగా తిరోగమనంలోకి తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. మంథని ఎమ్మెల్యేను ఐదు సార్లు, ఆయన తండ్రిని మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంథని ప్రజలను ఓట్ల యంత్రాలుగానే చూస్తున్నారే తప్ప వారి గురించి ఏనాడు ఆలోచన చేయలేదని అన్నారు. రెండు నెలలుగా వైద్యుడిని నియమించకపోవడం ఎవరి తప్పో ఆలోచన చేయాలన్నారు. తాము ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే వాటికి సరైన సమాధానం చెప్పకుండా కింది స్థాయి నాయకులతో తనను దూషించిపిస్తున్నారని, మాతా శిశు ఆస్పత్రి విషయంలో ఒక స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆనాడు తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంథనిలో మాతా శిశు ఆస్పత్రిని మంజూరీ చేయించి నిర్మించామని, అటుతర్వాత వైద్యులను నియమించి ఈ ప్రాంత ఆడబిడ్డలకు కాన్పులు చేయించామని అన్నారు. సామాజిక వైద్యశాలలో ఆడబిడ్డలు కాన్పులై వేసవికాలంలో ఉక్కపోతతో ఇబ్బందులు పడుతుంటూ తన ఆడబిడ్డల్లా బావించి ఏసీలు పెట్టించామని, అలాగే మాతా శిశు ఆస్పత్రిలో కూలర్లు అందించామని ఆయన గుర్తు చేశారు. ఈనాడు మంథని ఎమ్మెల్యే మంత్రిఅయ్యారని ఆస్పత్రికి మంచి రోజులు వచ్చాయని, మరిన్నిసౌకర్యాలు మెరుగుపడు తాయని భావిస్తే అందుకు బిన్నంగా ఆస్పత్రిని నిర్లక్ష్యంగా వదిలేశారని ఆయనవాపోయారు. ఒక వైద్యురాలు లేకపోవడంతో ఆస్పత్రిలో సుమారు 20మంది సిబ్బంది ఖాళీగా ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, ఎంతో మంది ఆస్పత్రికి వైద్యంకోసం వచ్చి డాక్టర్ లేక గోదావరిఖరి, కరీంనగర్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంథనికి 30కిలో మీటర్ల దూరంలోనే కలెక్టర్ కార్యాలయం ఉందని, అయినా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి పెట్టకపోవడం బాధాకరమన్నారు. తరచూ ఈ ప్రాంతంలో పర్యటించే కలెక్టర్ మాతాశిశు ఆస్పత్రిలో వైద్యుల నియామకం ఎందుకు చేయడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే స్పందించి మాతా శిశు ఆస్పత్రిలో వెంటనే వైద్యురాలును నియమించి మెరుగైన సేవలుఅందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ లెక్కించడం



**ఐనవోలు** శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ లెక్కించడం జరిగినది. హుండీ ఆదాయం తేది.16.10.2024 నుండి 16.01.2025 వరకు 91 రోజులకు రూ. 31,59,335/- వచ్చినది. వివిధ అర్జీత సేవ టిక్కెట్ల ద్వారా రూ.53,74,034/- ఆదాయం సమకూరింది. మొత్తం రూ. 85,33,369/- ఆదాయం వచ్చినది. హుండీలో వచ్చిన మిశ్రమ వెండి బంగారం సీల్ చేసి తిరిగి హుండీలో భద్రపరచడం జరిగింది. ఈ హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ డివిజన్ పరిశీలకులు డి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇందులో దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఐనవోలు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్స్ పి రమేష్ రాజుకుమార్, ఐనవోలు మండల ఆర్.ఐ ఆర్.సంధ్య,అర్చక సిబ్బంది, ఒగ్గు పూజారులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవాసమితి, మహబూబాబాద్ సభ్యులు పాల్గొన్నారు.

# వరంగల్లో మరో చైన్ స్నాచింగ్..

**వరంగల్:** గిర్మాజీపేట, రాధిక థియేటర్ సమీపంలో ఓ మహిళ మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు పుస్తెలు గొలుసు దొంగిలించిన గుర్తుతెలియని వ్యక్తి..స్థానిక ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధిత మహిళ సూర్యదేవర లక్ష్మి..కేసు నమోదు చేసుకొని సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు నిర్వహిస్తున్న ఇంతేజార్ గంజ్ పోలీసులు..

# గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల నియామకం..

**వరంగల్:** ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్..వరంగల్ బల్దియాలో ప్రస్తుతం పని చేస్తున్న ఇద్దరు డిప్యూటీ ఇంజనీర్లకు పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ..ఖమ్మంలో డిఈ గా పనిచేస్తున్న మాధవికి వరంగల్ బల్దియా విభాగం ఈఈ గా పదోన్నతిని కల్పిస్తూ బదిలీ చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్..

# ప్రజల దృష్టిని మళ్లించేలా రాజకీయ ఎత్తుగడలు

### కేసులపై ప్రజలను తప్పదోవ పట్టిస్తున్న కెటిఆర్
### రైతుభరోసాపైనా రాజకీయ ధర్నాలు – బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ జీవన్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి17:** ప్రజల దృష్టిని మళ్లించడమే లక్ష్యంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్ పోరాటం చేయడంతోనే కాంగ్రెస్ రైతుభరోసా ఇచ్చిందని చెప్పడానికి ప్రయత్నాలు చేస్తున్నారని చురకలంటించారు. అందుకే బిఆర్ఎస్ నేతలు రైతు దీక్ష చేపట్టారని దుయ్యబట్టారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పాటుపడు తోందని, ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్‌పై విచారణ జరుగుతోందని, అయితే తనపై వచ్చిన ఆరోపణలను కేటీఆర్ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఫార్ములా కేసు రేసు నుంచి దృష్టి మరల్చే ఎత్తుగడలను కేటీఆర్ చేస్తున్నారని ఆక్షేపించారు.శుక్రవారం సీఎల్పీ మీడియా పాయింట్‌లో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము దీక్ష చేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అమలు చేస్తుందని చెప్పుకోవడానికి బీఆర్ఎస్ నేతలు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిలో దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందని తెలిపారు. రైతు భరోసా పేరుతో ఈనెల 26వ తేదీ నుంచి రైతుకు ప్రోత్సహం కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని జీవన్‌రెడ్డి చెప్పారు. రైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు.

# మంత్రివర్గంలో జిల్లాకు దక్కని ప్రాతినిధ్యం

### కడప జిల్లాపై ప్రభుత్వం శీతకన్ను
### ఏడు నెలలైనా అభివృద్ధి శూన్యం – పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

**కడప,జనవరి17:** కడప జిల్లాపై కూటమి ముఖ్య మంత్రి చంద్రబాబు కక్ష కట్టడం దురదృష్టకరమని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కడప జిల్లా ప్రజలు 7 అసెంబ్లీ స్థానాలకు గాను 5 స్థానాలలో టిడిపి కూటమి అభ్యర్థులను గెలిపించారు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం కడప జిల్లాకు అన్యాయం చేస్తునే ఉంది. శుక్రవారం వేంపల్లెలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి 7 నెలలు అయ్యింది. ఈ ఏడు నెలల కాలంలో జిల్లాకు అనేక అన్యాయాలు జరిగాయి. రాష్ట్ర మంత్రివర్గంలో జిల్లాకు ప్రాతినిధ్యం లేదు. గతంలో జిల్లా నుంచి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించేవారు. ప్రస్తుతం ఒక్క మంత్రి కూడా జిల్లా నుండి లేక పోవడం శోచనీయం. రాష్ట్ర ప్రభుత్వం రెండు దఫాలుగా నామినేటెడ్ పదవుల జాబితా ప్రకటించింది. అందులో కడప జిల్లా నుంచి ఒక్కరికి కూడా ఒక్క చైర్మన్ పదవి ఇవ్వలేదు. పుష్పక విమానం లాంటి టిటిడి బోర్డులో కూడా కడప జిల్లా నుంచి ఒక్కరూ కూడా లేరు. శాంతి భద్రతల దృష్ట్యా కడప జిల్లా సున్నితమైన, కీలకమైన జిల్లా. గత రెండున్నర నెలలుగా ప్రభుత్వం కడపకు రెగ్యులర్ ఎస్పీని నియమించక పోవడం దారుణం. పొరుగున ఉన్న అన్నమయ్య జిల్లా ఎస్పీనే ఇన్ ఛార్జ్ ఎస్పీగా ఉంచారు. కేంద్ర ప్రభుత్వం 2023 డిసెంబర్ 4న కొప్పర్తి పారిశ్రామిక వాడకు రూ. 250 కోట్లతో ఎంఎస్ ఎంఈ టెక్నాలజీ సెంటర్ ను మంజూరు చేసింది. దీన్ని కొప్పర్థి నుండి అమరావతికి తరలిస్తూ 2024 సెప్టెంబర్ 24న రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు 2024-25 విద్యా సంవత్సరానికి 50 ఎంబిబిఎస్ సీట్లు కేటాయిస్తూ నేషనల్ మెడికల్ కమిషన్ 2024 ఆగస్టు 16న లెటర్ ఆఫ్ ప్రామిస్ ఇచ్చింది. తాము నిర్వహించలేక వసతి సౌకర్యం లేదని, ఫ్యాకల్టీ లేదు, ఆ సీట్లు మాకు వద్దని రాష్ట్ర ప్రభుత్వం 2024 సెప్టెంబర్ 9న జాతీయ మెడికల్ కమిషన్ కు లేఖ వ్రాయడం విడ్డూరంగా ఉంది. లేఖ రాయడం వలన మెడికల్ కళాశాలకు 50 సీట్లు రాకుండా పోయాయి. రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల చేయని కారణంగా కడప ? రాయచోటి ? మదనపల్లి ? బెంగుళూరు నూతన బ్రాడ్ గెజ్ పనులు మధ్యలో నిలిచి పోయాయి.. రోడ్డు విస్తరణ పేరుతో 4 సంవత్సరాల క్రిందట వేంపల్లె ? రాయచోటి రోడ్డును త్రవ్వి వదిలి పెట్టడం జరిగిందని, వాటిపై దృష్టి పెట్టలేదని ఆయన చెప్పారు. కడప ? రాజంపేట ? కోడూరు ? రేణిగుంట జాతీయ రహదారి టెండర్లు అయిపోయి 15 నెలలైనా పనులు మొదలు పెట్టలేదన్నారు. ఈ మార్గంలో రద్దీ ఎక్కువ కావడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు చెప్పారు. విభజన చట్టం ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ఎ÷–లాంట్ నిర్మాణం జరగలేదని వాటి ఊసే లేదన్నారు. ముఖ్యమంత్రి కడప జిల్లాకు వస్తున్న సందర్భంగా కడప జిల్లాకు చెందిన సమస్యలపై దృష్టి సారించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ధ్రువ కుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, సుబ్బ రాయుడు, వెంకటేష్, రమణ, మహబూబ్ బాషా, వేమా రాజా, వేమయ్య, బద్రి, రవి,మదార్ పాల్గొన్నారు.

# మేనకోడలితో శారీరక సంబంధం

### బ్లాక్‌మెయిల్‌తో యువతి ఆత్మహత్య – నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**బెంగళూరు,జనవరి 17:** బెంగళూరులో దారుణం జరిగింది. ప్రైవేట్ ఫోటోలు, వీడియోలు లీక్ చేస్తానని సొంత మేనమామ బ్లాక్ మెయిల్ చేయడంతో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని(24) హోటల్ గదిలోనే నిప్పంటించుకుంది. జనవరి 12న ఈ ఘటన జరగ్గా..16న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం..24 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సుహాసి సింగ్.. ఆరేళ్లుగా ఆమె తన మామ(ప్రవీణ్), అత్తతో కలిసి ఐఖీ పురంలోని ÷ూ ప్యారడైజ్ అపార్ట్‌మెంట్‌లో ఉంటోంది. కాలక్రమేణా సుహాసీ సింగ్ తన మేనమామ ప్రవీణ్ ఇద్దరూ తరచుగా కలిసి ప్రయాణించేవారు. ఈ క్రమంలో మేనమామ ప్రవీణ్ తో శారీరకంగా దగ్గరైంది. అయితే ఇద్దరు ఏకాంతంగా ఉన్న ప్పుడు ఆమెకు తెలియకుండా ప్రవీణ్ ఫోటోలు,వీడియోలు తీసి పెన్ డ్రైవ్ లో సేవ్ చేశాడు. అయితే కొన్ని రోజుల తర్వాత సుహాసి సింగ్ ప్రవీణ్ ను దూరం పెట్టింది. సుహాసీ వేరే వ్యక్తితో క్లోజ్ గా ఉంటున్న విషయాన్ని ప్రవీణ్ తెలుసుకున్నారు.ఆమె వాట్సప్ లో చాటింగ్ కూడా చదివాడు. ఇవన్నీ తెలిసి కూడా తనతో సంబంధం కొనసాగించాలని తన మేనకోడలుసుహాసి సింగ్ పై ఒత్తిడి తెచ్చాడు. ఐటీపీఎల్ మెయిన్ రోడ్డులో తాను బుక్ చేసుకున్న హోటల్ గదిలో సుహాసిని కలవాలని డిమాండ్ చేశాడు. రాకపోతే తనతో సన్నిహితంగా ఉన్న ఫోటోలు ,వీడియోలను తన ఆమె తల్లిదండ్రులకు పంపిస్తానని బెదిరించాడు. దీంతో సుహాసి ఒక బాటిల్ లో పెట్రోల్ తీసుకుని హోటల్ గదికి వెళ్లింది. శారీరకంగా కలవాలని ఒత్తిడి తేవడంతో హోటల్ గదిలోనే తనను తాను నిప్పంటించుకుంది. ప్రవీణ్ ఆమెను బాత్రూమ్‌కి తీసుకెళ్లి షవర్ ఆన్ చేసి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించాడు.. కానీ అప్పటికే సుహాసికి తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను విక్టోరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదే రోజు జనవరి 12న రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందింది. నిందితుడు ప్రవీణ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి దగ్గరి నుంచి మొబైల్, పెన్ డ్రైవ్ ను స్వాధీనం చేసుకున్నామని వైట్‌ఫీల్డ్ డిప్యూటీ పోలీస్ కమిషనర్ శివకుమార్ గునార్ తెలిపారు. హెచ్ఏఎల్ పోలీస్ స్టేషన్‌లో బీఎన్ఎస్ సెక్షన్ల కింద ప్రవీణ్ అతని భార్యపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని చెప్పారు పోలీసులు.

## గ్రామ సభలో ప్రభుత్వ వైఫల్యాలను
# ఎండగట్టాలి

- అర్హులను సచివాలయంలో గుర్తిస్తారా...? గ్రామ సభల్లోనా?
- రైతు కూలీలందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి
- రైతు కూలీలకు ఈజీఎస్ నిబంధన తొలగించాలి
- కేసీఆర్ హయాంలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డులపై ప్రశ్నించాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు
- సిద్దిపేట నియోజకవర్గ పార్టీ శ్రేణులతో టెలీ కాన్ఫరెన్స్



సిద్దిపేట, జనవరి 17

కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు విషయాల్లో ప్రజలను ఘోరంగా మోసం చేస్తోందని, గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం సిద్దిపేట నియోజకవర్గం పార్టీ శ్రేణులతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 నెలలు అవుతుందన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఆరు గ్యారంటీలు ఆటకెక్కించందన్నారు. ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డ్స్, ఇండ్ల విషయంలోనూ మోసం చేస్తుందని ఆయన మండిపడ్డారు. గ్రామాల్లో వీటిపై గ్రామ సభలు నిర్వహిస్తున్నారని, ఈ గ్రామ సభల్లో పార్టీ శ్రేణులు పాల్గొని నిజమైన, అర్హులైన పేదలకు రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు పై నిలదీయాలన్నారు. ఆత్మీయ భరోసా పేరు మీద రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని, ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలుచేయాలని అడగాలాన్నారు. రాష్ట్రంలో 50 లక్షల ఈజీఎస్ కార్డులు ఉంటే కోటి రెండు లక్షల మంది ఉపాధి హామీ కూలీలుగా పనిచేస్తున్నారని, సిద్దిపేట జిల్లాలో రూ.2లక్షల మంది ఉపాధి హామీ కూలీలు ఉంటే ప్రభుత్వం తెచ్చిన నిబంధన లోతో 75 వేల మందికే వర్తిస్తుందన్నారు. మిగతా లక్షా 25వేల మంది కూలీల సంగతి ఏందీ.. వీరంతా కూలి పనికి వెళ్లే నిరుపేదలు. ఎస్సీ ఎస్టీ, బీసీ రైతుల ఎక్కువగా ఉంటారని, గుంట భూమి ఉన్న రైతులను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించం అని ప్రభుత్వం చెప్పడం దురదృష్టకరమని అన్నారు. ఎకరం లోపు భూమి ఉన్న రైతు కు కూడా ఈ పథకం వర్తించాలని గ్రామ సభలో అడగాలన్నారు. ఇరవై రోజులు పని దినాలు ఉంటేనే కూలిగా గుర్తింపు అనే నిబంధన కూడా సరైనది కాదన్నారు. అనారోగ్య సమస్యలతోనూ ఇతర సమస్యలతోనూ అరవై ఏళ్ళు నిండిన రైతుకు, పనికి వెళ్ళని కూలీలను ఉపాధి హామీ కూలీలుగా గుర్తించరని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. రైతు కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలన్నారు. హైదరాబాద్ సచివాలయం లో కూలీలను గుర్తించాలా.. గ్రామ సచివాలయం వద్ద గ్రామ సభల్లో గుర్తించాలా..? అని గట్టిగ నిలదీయాలన్నారు.
రైతు భరోసా రూ.10వేలను రూ.15 వేలు చేస్తామని ఎన్నికల్లో ప్రగల్బాలు పలికి కోతలు ఎగవేతలతో రూ 12 వేలు ఇస్తున్నారని విమర్శించారు. రైతు భరోసా అందరికి వచ్చేలా చుడాలన్నారు.

ఇందిరమ్మ ఇల్ల విషయం లో ఇంటి స్థలం ఉండి కిరాయి ఉన్నవారికి, గుడిసెల్లో ఉండే వారికి, కవర్లు కప్పి ఉన్న ఇళ్లకు, అనాథలకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు స్థలం ఉంటే ఇది వర్తిస్తుందని, ఇలాంటి వారిని గుర్తించి అర్హులైన వారికి అందేలా చూడాలన్నారు. రేషన్ కార్డు విషయంలో ఇప్పటికి గ్రామాల్లో, పట్టణం లో కుల గణన సంబంధం పెట్టి కొంతమందికే వచ్చాయని, ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న వారి సంగతి, కేసీఆర్ ప్రభుత్వం లో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న వారి సంగతి ఏంటి అని గ్రామ సభల్లో నిలదీయండన్నారు. గ్రామ సభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రజల వైపు నిలబడాలన్నారు. నిజమైన, అర్హులైన పేదలందరికి న్యాయం జరిగేల చూడాలని.. ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

## సిద్దిపేటను
# చార్మినార్ జోన్ లో కలపాలి



- టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, విక్రమ్ రెడ్డి
- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతిపత్రం అందజేత



సిద్దిపేట, జనవరి 17

సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, విక్రమ్ రెడ్డి లు మంత్రిని కోరారు. ఈ మేరకు శుక్రవారం బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాను రాజన్న సిరిసిల్ల జోన్ లో కలపడం వల్ల ఉద్యోగులు ప్రమోషన్లలో, మిగతా విషయాలలో నష్టపోయారన్నారు. 317 మీద ఉపసంఘంలో సభ్యులైన పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందించామని, దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. టీఎన్జీవోస్ సిద్దిపేట జిల్లా పక్షాన మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిఎన్జీవో సహాధ్యక్షుడు నిమ్మ సురేందర్ రెడ్డి, కోశాధికారి అశ్వక్ అహ్మద్, సిద్దిపేట యూనిట్ అధ్యక్షులు మఠం శశిధర్, కార్యదర్శి పోతుల సత్యనారాయణ, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు ఎన్ ఎం నాగేశ్, కార్యదర్శి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26 నుండి
# రైతు భరోసా అందిస్తాం

- కందుల కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- నియోజకవర్గానికి 3,500 ఇండ్లు అందిస్తున్నాం
- త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- ఆయిల్ ఫామ్ సాగు పై వ్యవసాయ మంత్రితో అవగాహన కల్పిస్తా
- మంత్రి పొన్నం ప్రభాకర్
- సిద్దిపేట మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

సిద్దిపేట, జనవరి 17





రైతు భరోసా కార్యక్రమాన్ని ఈ నెల 26 నుంచి ప్రారంభించనున్నామని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ నాఫెడ్, టీసీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. కందుల కు క్వింటాల్ కు రూ.7550 మద్దతు ధర అందిస్తున్నట్లు పేర్కొన్నారు. వడ్లు, పత్తి, సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను సమర్త వంతంగా నిర్వహించి 48 గంటల లోనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు గుర్తు చేశారు. అదే విధంగా సన్న వడ్లకు రూ.5వందల బోనస్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా పథకం ద్వారా రూ.12 వేలు అందించనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా భూమి లేని ఉపాధి కూలీలకు రూ.12 వేలు అందిస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుందని సర్వే ఆధారంగా పారదర్శకంగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా రూ.2 లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేసినట్లు తెలిపారు. త్వరలోనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు జిల్లాలో పర్యటించి ఆయిల్ ఫాం సాగు పై రైతులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు.కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో సదానందం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా మార్కె టింగ్ అధికారి నాగరాజు,వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ వెంకటయ్య,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనాయకులు నాయిని నర్సింహారెడ్డి,దరిపల్లి చంద్రం,అత్తుఇమామ్,సతీష్ గౌడ్,సూర్యవర్మ,మహిళ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి,గయాసోద్దీన్,మంద పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా
# లబ్దిదారుల సర్వే



- ఏడీఏ పద్మ
- రెండో రోజు కొనసాగిన సర్వే

సిద్దిపేట, జనవరి 17

ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా సర్వేను నిర్వహిస్తున్నామని ఏడీఏ పద్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమార్థం పెట్టుబడి సహాయం కొరకు ఏర్పాటు చేసిన రైతు భరోసా పథకంపై శుక్రవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలతో పాటు మరో రెండు గ్రామాలలో రెండవ రోజు సర్వేను కొనసాగించారు. గ్రామంలో పర్యటించి రేషన్ కార్డు లబ్ధిదారులను విషయాలు అడిగి తెలుసుకుని, నిరుపయోగం ఉన్న భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. సర్వేలో తహసిల్దార్ సలీమ్, రెవెన్యూ అధికారి బాలయ్య, ఆర్ఐ సంజీవ్, పంచాయతీ కార్యదర్శి గీత స్థానిక నాయకులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కొండా సురేఖ పర్యటన
# విజయవంతం చేయాలి

- జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్



**నంగునూరు,జనవరి 17** తెలంగాణ ప్రభుత్వం పట్టిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మోడల్ హౌస్ నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ తెలిపారు. భూమి పూజ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ చేతుల మీదుగా చేయనున్నట్లు తెలిపారు. నేడు నిర్వహించే ఈ కార్యక్రమానికి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ మరియు ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా నంగునూరు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు యువజన కాంగ్రెస్ ఎన్ఎస్ఐ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బ్యాంకులో తుపాకులతో బెదిరించి నగదు దోపిడీ

**మంగళూరు,జనవరి 17:** కర్ణాటకలోని బీదర్‌లో దోపిడీకి పాల్పడి అక్కడ ఇద్దరిపై కాల్పులు జరిపిన ఘటన మరువకముందే కర్ణాటకలో శుక్రవారం మధ్యాహ్నం మరో దోపిడీ జరిగింది. దక్షిన కన్నడ జిల్లాలోని ఉల్లాల్ కేసీ రోడ్డులో ఉన్న ఓ బ్యాంకులోకి పట్టపగలే దోపిడీ ముఠా ప్రవేశించింది. బ్యాంకు ఉద్యోగులు, ఖాతాదారులను తుపాకులతో బెదిరించిన ముఠా సభ్యులు.. భారీ మొత్తంలో నగదు, బంగారం దోచుకొని పరారయ్యారు. ఫియట్ కారులో వచ్చిన ఐదుగురు దుండగులు ఈ దోపిడీకి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దోపిడీ తర్వాత దుండగులు మంగళూరు వైపు పరారైనట్లు తెలుస్తోంది.

## ఉక్కు రెక్కల ఆయుధాలతో కొత్త శిఖరాలకు ఏపీ

**అమరావతి,జనవరి17:** విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, కుమారస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 'ఇది ఏపీ ప్రజలు గర్వించదగ్గ విషయం. విశాఖ ఉక్కు అంటే కేవలం పరిశ్రమ మాత్రమే కాదు. విశాఖ ఉక్కుకు ఆంధ్రుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

**– తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ %దీ,జుఁ**



**కల్వకుర్తి:**ప్రజా నాయకుడు, పిలిస్తే పలికే నేత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అలుపెరుగని ప్రజా సేవకులు, నిత్య కృషివరులు, నిరాడంబరులు నిగర్వి దానంలో కర్ణుడు గుణంలో రాముడు ప్రజా నాయకుడు కార్యసాధకుడు,కల్వకుర్తి అభివృద్ధి ప్రదాత,పేదల పెన్నిధి, విద్యావంతుడు, మంచి మనస్సు గల ప్రజల మనిషి జనహృదయనేత పిలిస్తే పలికే మన ప్రియతమ నాయకులు విలువలేరిగిన నాయకుడు పరిణితి చెందిన రాజనీతి రాజనీతజ్ఞుడు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ...ఈ కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతూ నూతన ఉత్తేజంతో మరింత ముందుకు సాగాలని ఆశిస్తూ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ అందరి మన్ననలు పొందిన అభిమాన నాయకుడికి మరొక్క మారు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము

# ప్రధాని మోదీతో తెలంగాణ విద్యార్థిని ముఖాముఖి!



**న్యూఢిల్లీ:** దేశ ప్రధానమంత్రిని కలవడం అంటే మాటలు కాదు ఆయనను కలిసేందుకు రాష్ట్రాల సీఎం లే అపాయింట్మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇక ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు, కానీ ఇంటర్మీడియట్ చదువుతున్న సాధారణ విద్యార్థునికి ఆ ఛాన్స్ దక్కడం మామూలు విషయం కాదు.. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థిని లక్కీ ఛాన్స్ కొట్టేసింది. నల్లగొండ జిల్లాకు చెందిన అంజలి విద్యార్థిని ప్రధాని మోదీతో ముఖాముఖీగా మాట్లాడా రు. ప్రధానితో సంభాషించే ఛాన్స్ ఇచ్చినందుకు విద్యార్థి అనందం వ్యక్తం చేశారు. పరీక్షలపై మోదీతో చర్చించి నట్లు విద్యార్థి తెలిపారు. తెలంగాణలోని నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలా నికి చెందిన స్టూడెంట్ అంజలి..ఈమధ్యే ఢిల్లీలో జరిగిన పరీక్ష పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోదీతో ముఖా ముఖిగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థు లతో పరీక్షకు సంబంధిత ఒత్తిడిని తగ్గించడం, వారి విద్య ప్రయాణాలకు సహాయక వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇక అంజలి ప్రస్తుతం మోడల్ స్కూల్లో ఇంటర్ రెండో ఏడాది చదువుతుంది. ఈ కార్యక్ర మంలో ప్రధాని మోదీ కలిసే అవకాశం, ఆయనతో మాట్లాడే అశకాశం లభించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ అంజలిని ఎంపిక చేసింది. అంజలి ప్రధాని మోదీని కలవడంపై ఆ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణి అమె గైడ్ టీచర్ సీత సంతోషం వ్యక్తం చేశారు. అంజలి సాధించిన విజ యం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇంత గౌరవప్ర దమైన కార్యక్రమంలో తమ పాఠశాలకు చెందిన విద్యా ర్థిని ప్రాతినిధ్యం వహించి నందుకు అంజలిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీని విద్యార్థులు ప్రశ్నలు అడిగినట్లు చెప్పారు.
వాటికి మోదీ సమాధానం ఇచ్చారు. ఎగ్జామ్స్ విశ్వా సంతో ఎలా ఎదుర్కొవాలో టిప్స్ చెప్పారు.

# పేద ప్రజల మేలు కోరే..ఉప్పల వేంకటేశ్ అన్నపై...సరికొత్త పాట రిలీజ్

**ఉప్పల వేంకటేశ్ అన్న జన్మదినం పురస్కరించుకుని సరికొత్త పాటను డేడికేట్ చేసిన చౌటి విజయ్ కుమార్**



**కల్వకుర్తి :** తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వేంకటేశ్ అన్న జన్మదినం పురస్కరించుకుని ఉప్పల వేంకటేశ్ అన్న ముఖ్య అనుచరుడు పడకల్ గ్రామ చౌటి విజయ్ కుమార్ సింగర్ భీముడుతో రాసి పాడిచ్చిన సరికొత్త పాటను శుక్రవారం హైదరాబాదులోని ఉప్పల వేంకటేశ్ అన్న కార్యాలయంలో రిలీజ్ చేయడం జరిగింది.కల్వకుర్తిలో ...ప్రజల కోసంమై కదిలినాడు.... అంటూ నూతన ఒరవడిని సృష్టించే కొత్త పాట రిలీజ్ కావడంతో అభిమానుల్లో ఆనందాన్ని రేకెత్తించింది.ఈ పాటలో పేద ప్రజలకు,పేద విద్యార్థులకు చేసిన గొప్ప మేలును అందులో వర్ణించారు.సింగర్ భీముడు,యువ నాయకుడు చౌటి విజయ్ కుమార్‌కు ఉప్పల వేంకటేశ్ అన్న అభినందనలు తెలిపారు.కొత్త పాట లాంచ్‌లో తలకొండపల్లి మాజీ ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,సర్పంచ్ సంఘం మాజీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, యువ నాయకుడు పబ్బ సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రజల దృష్టిని మళ్లించడానికి కేటీఆర్ ఎత్తుగడలు

**– పోలమోని రామకృష్ణ యాదవ్ రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి**



**ఇబ్రహీంపట్నం :**తమ వల్లే కాంగ్రెస్ రైతు భరోసా ఇచ్చిందని చెప్పడానికి.. బీఆర్ఎస్ నేతలు రైతు దీక్ష చేపట్టారురైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పాటుపడుతోంది ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలురైతు కూలీలకు ఆత్మీయ భరోసా కింద రూ.12 వేలు మీడియా సమావేశంలో వారితో పాటు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీకాంత్ రెడ్డి,రాష్ట్ర కో కన్వీనర్ అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్ష కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారకరామారావు గారితో కలిసి పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీ క్యామ మల్లేష్






**భువనగిరి :** చేవెళ్ల నియోజకవర్గం, షాబాద్ మండల కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసానికి వ్యతిరేకంగా రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారకరామారావు గారితో కలిసి పాల్గొన్న భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీ క్యామ మల్లేష్ గారు ఈ కార్యక్రమం లో మాజీ మంత్రివర్యులు సబిత ఇంద్రారెడ్డి గారు, శ్రీనివాస్ గౌడ్ గారు, మెహమ్మద్ అలీ గారు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు, ముఠా గోపాల్ గారు, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారు, అంజయ్య యాదవ్ గారు, యువ నాయకులు కార్తీక్ రెడ్డి గారు, మరియు జిల్లా ముఖ్య నాయకులు , మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం

**ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి**






**ఇబ్రహీంపట్నం :**ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ పేద వారికి ఇళ్ళు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదని మొదటి విడతగా 3500 ఇళ్ల ను నిర్మించి ప్రతీ గ్రామంలో నిజమైన పేద వారిని గుర్తించి ఇల్లు అందిస్తామని నియోజకవర్గం మొత్తం 20 వేల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేదలకు అందించే బాధ్యత తమదన్నారు. ఎన్నికల సమయంలో మేము ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులతో పాటు , ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలలో భాగంగా శ్రీ మహ గణపతి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవి జాతర స్వర్ణోత్సవాలలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చిత్తరమ్మ గుడిలో మహ గణపతి పూజలో పాల్గొన్నారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారు వేద పండితుల ఆశీర్వచనలు తీసుకున్నారు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంతయ్య గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, బాలరాజు, నరసింహ, జి నరసింహ, ఇంద్రసేన గుప్తా,సత్యయ్య, శంకర్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి,పెంటారెడ్డి, బుచ్చిరెడ్డి , గౌరిశెట్టి శివ గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు..

# విశాఖ ఉక్కు హామీని నిలబెట్టుకున్న కేంద్రం

**ప్లాంట్ పునరుద్ధరణకు రూ.11,440 కోట్ల ప్యాకేజీ**

**మీడియా సమావేశంలో వెల్లడించిన కేంద్రమంత్రులు**

**న్యూఢిల్లీ,జనవరి 17:** విశాఖ ఉక్కు పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టు కుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించిన విషయాన్ని కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి, మరో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మతో కలిసి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ప్యాకేజీ ప్రకటించిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ఏపీ ప్రజల తరఫున ధన్యావాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నెలకొన్న స్టీల్ ప్లాంట్ సమస్యల పరిష్కారానికి అడుగులు పడ్డాయని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు నినాదాన్ని కేంద్రం కాపాడిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్యాకేజీపై రామ్మోహన్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. నష్టాలను అధిగమించేందుకు, మళ్లీ లాభాల బాట పట్టేందుకు కేంద్ర ప్యాకేజీ దోహద పడుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆకాంక్షల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. ఇకపోతే ప్రైవేటీకరణ అంటూ సాగిన ప్రచారానికి తెరపడింది. విశాఖ ఉక్కుకు కేంద్ర ప్రభుత్వం కొత్త ఊపిరులూదింది. తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న కర్మాగారాన్ని పునరుజ్జీవింపజేయడానికి ముందుకొచ్చింది. ఇందుకోసం రూ.11,440 కోట్ల ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్యాకేజీకి గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశం ఆమోదముద్ర వేసినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 'ఇది భారీ రివైవల్ ప్యాకేజీ. స్టీల్ రంగంలో విశాఖ ఉక్కు ప్రధానమైన సంస్థ. విశాఖ ఉక్కు..పోర్టు ఆధారిత స్టీల్ ప్లాంట్. ఈ పరిశ్రమను ఏళ్ల తరబడి సమస్యలు వేధిస్తున్నాయి. విశాఖ ఉక్కుకు ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీ తక్షణం అమల్లోకి వస్తుంది. త్వరలో రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు ప్రారంభమవుతాయి ఆగస్టు నాటికి 3 బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోకి వస్తాయి. ముడి సరకు సరఫరా కోసం ఎన్ఎండీసీతో చర్చిస్తున్నాం. ఆత్మనిర్భర్ భారత్‌లో విశాఖ ఉక్కు కీలక పాత్ర పోషిస్తుంది. దేశ ఉక్కు అవసరాలు తీర్చడంలో విశాఖ స్టీల్ ఎ÷లాంట్‌ది కీలక పాత్ర. స్టీల్ ఎ÷లాంట్ యాజమాన్యం, కార్మికులకు శుభాకాంక్షలు' అని అశ్వినీవైష్ణవ్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన రోజు నుంచి విశాఖ ఉక్కుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారి ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిలతో సమావేశమై కర్మాగారం పునరుజ్జీవంపై చర్చలు జరుపుతూ ఉన్నారు. ఇటీవల ప్రధానిని మరోమారు కలిసి విశాఖ ఉక్కుకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలని కోరారు. దీనిపై వివిధ కోణాల్లో చర్చించిన అనంతరం కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ ప్యాకేజీకి ఆమోదం తెలిపింది. ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యమున్న విశాఖ ఉక్కు కర్మాగారం 2023-24లో రూ.4,848.86 కోట్లు, 2022-23లో రూ.2,858.74 కోట్ల నష్టాన్ని మూటగట్టుకొంది. వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పులు పెరగడం దీనికి ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో స్టీల్ ఎ÷లాంట్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ఎ÷లాంటును సందర్శించారు. ఎ÷లాంటు నిలదొక్కుకోవడానికి రూ.18 వేల కోట్లు అవసరమని విశాఖ ఎంపీ శ్రీభరత్, తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, కార్మిక సంఘాల నేతలు ఆయనకు విన్నవించారు. ఆ తర్వాత కొన్ని రోజులకే కేంద్ర ఉక్కుశాఖ ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద.. జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడిసరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్ల చొప్పున రెండు విడతల్లో సాయం చేసింది. వర్కింగ్ క్యాపిటల్ కోసం చేసిన అప్పుల భారం, తగినంత ముడిసరుకు లేకపోవడం, కోర్టు ఎటాచ్‌మెంట్లు, ఇన్‌సాల్వెన్సీ ప్రొసీడింగ్స్‌తో విశాఖ ఉక్కు కర్మాగారం తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. వీటిని తీర్చడంతోపాటు భవిష్యత్తులో తలెత్తే కష్టాల నుంచి తప్పించడానికి ఒక సమగ్ర ప్రణాళికను తయారు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇదివరకే పార్లమెంటు స్థాయీసంఘానికి చెప్పింది. దానిపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆ సంఘం పార్లమెంటుకు సమర్పించిన నివేదికలో సిఫార్సు చేసింది. దాని ప్రకారమే కేంద్ర ప్రభుత్వం ఈ ప్యాకేజీకి ఆమోదముద్ర వేసినట్లు తెలుస్తోంది.

# పెట్టుబడులు లక్ష్యంగా చంద్రబాబు దావోస్ పర్యటన

**సిఎంతో పాటు పలువురు మంత్రులు, అధికారులు**

**అమరావతి,జనవరి 17:**రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా దావోస్‌లో జరిగే ప్రపంచదేశాల ఆర్థిక సదస్సులో సిఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాల్గొనబోతున్నారు. ఐదు సెషన్లలో ప్రధానవక్తగా మాట్లాడేందుకు రాష్ట్రం తరపున అవకాశం దక్కింది. వాటిలో సీఎం చంద్రబాబు మూడు సెషన్లు.. మంత్రి లోకేశ్ రెండు సెషన్లలో మాట్లాడనున్నారు. అందుకు అనుగుణంగా వారి పేర్లతో 'వైట్‌పేపర్'ను డబ్ల్యూఈఎఫ్ నుంచి అందాయి. ఆహ్వానితులకే సమావేశాల్లో పాల్గొనడానికి, మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. ఈ సమావేశాల్లో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబు శనివారం రాత్రి బయలుదేరి వెళ్లనున్నారు. ఈ నెల 20 నుంచి ఐదురోజుల పాటు దావోస్‌లో జరిగే సమావేశాల్లో ఆయన పాల్గొంటారు. ఈ వేదిక ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను కంపెనీల ప్రతినిధులకు సీఎం వివరించనున్నారు. క్లీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటు.. ఐటీ, పలు కీలకరంగాల్లో పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించేందుకు దావోస్‌ను వేదికగా చేసుకోవాలన్నది ప్రభుత్వ ఆలోచన. ఇటీవల రాష్ట్రానికి వచ్చిన భారీ ప్రాజెక్టుల గురించి వివరించడం ద్వారా ప్రపంచ దృష్టిని ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సదస్సులో పాల్గొనడం ద్వారా రాష్ట్రానికి గరిష్ట పెట్టుబడుల ప్రయోజనాన్ని సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ప్రపంచ దేశాలకు వివరించేలా ప్రత్యేకంగా రాష్ట్ర పెవిలియన్‌ను ఏర్పాటుచేశారు. అందులో ఒకేసారి నాలుగు రౌండ్‌టేబుల్ సమావేశాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. వివిధ కార్యక్రమాల్లో సీఎం బిజీగా గడిపేలా.. వీలైనన్ని రౌండ్‌టేబుల్ సమావేశాలను నిర్వహించే బాధ్యతలను అధికారులు, ఇతర ప్రతినిధులకు అప్పగించారు. ద్వైపాక్షిక సమావేశాల్లో 18 దేశాలకు చెందిన కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో సమావేశం కానున్నారు. సీఐఐ నిర్వహించే బ్రేక్‌ఫాస్ట్ సెషన్‌లో సీఎం, మంత్రులు, అధికారులు పాల్గొంటారు. రాష్ట్రప్రభు త్వం తరఫున వివిధ దిగ్గజ కంపెనీల సీఈవోలతో సమావేశం ఏర్పాటుచేస్తోంది.
రాష్ట్రం ఏర్పాటుచేసే పెవిలియన్‌ను సందర్శించాలని సదస్సుకు హాజరయ్యే వివిధ దేశాల ప్రభుత్వాలకు రాష్ట్ర ప్రభుత్వం లేఖలు రాసింది. దావోస్ వెళ్లే బృందంలో సీఎంతో పాటు మరో ఎనిమిది మందికి అవకాశం లభించింది. ప్రభుత్వ అధికారులు, మంత్రులు మాత్రమే బృందంలో సభ్యులుగా ఉండాలని కేంద్రం నుంచి ఆదేశాలు అందాయి. ఈ ప్రకారం మంత్రులు లోకేశ్, టీజీ భరత్, సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, పీయూష్‌కుమార్, యువరాజ్, సీఎం ముఖ్య భద్రతా అధికారి శ్రీకాంత్, ఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పీడీ వికాస్ మర్మత్ ఈ బృందంలో ఉండేందుకు కేంద్రం నుంచి అనుమతులు వచ్చాయి. అధికారులు, మంత్రులకు సహాయకులుగా మరో 15మంది దావోస్ వెళ్లనున్నారు.రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన పారిశ్రామిక పాలసీలో ప్రత్యేకతలు వంటి అంశాలను వివరించడం ద్వారా పెట్టుబడిదారుల దృష్టి ఆకర్షించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు

# ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3053 దరఖాస్తులు

**హైదరాబాద్,జనవరి17:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3053 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 111, విద్యుత్ శాఖ కు సంబంధించి 100, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 2691 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 96 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ఎలాన్ మస్క్‌కు ఎదురుదెబ్బ.. పేలిన స్టార్‌షిప్ రాకెట్..



**వాషింగ్టన్:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అంతరిక్ష రంగంలో క్రమంగా పురోగతి సాధిస్తున్న ఆయనకు చెందిన స్పేస్ఎక్స్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పునర్వినియోగ భారీ రాకెట్ స్టార్‌షిప్ విఫలమైంది. టెక్సాస్‌లోని బొకాచికా వేదికగా గురువారం సాయంత్రం 4.37 గంటలకు (భారత కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 4 గంటలకు) ఈ రాకెట్‌ను ప్రయోగించారు. అయితే, కరేబియన్ మీదుగా భూవాతావరణంలోకి ప్రవేశించినప్పుడు సాంకేతిక లోపం తలెత్తడంతో అది పేలిపోయింది. దీంతో దాని శకలాలు కరేబియన్ సముంద్రంలో పడిపోయాయి. పెద్దఎత్తున నిప్పులు చిమ్ముతూ అవి పేలిపోయాయి. బూస్టర్ మాత్రం క్షేమంగా లాంచ్ ప్యాడ్‌కి తిరిగి చేరుకుంది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.రాకెట్ పేలిపోవడంపై స్పేస్ ఎక్స్ స్పందించింది. ప్రయోగం విఫలమవడానికి సంబంధించి ముఖ్యమైన సమాచారాన్ని సేకరిస్తున్నామని వెల్లడించింది. ప్రయోగం విఫలమైనప్పటికీ ఇది స్టార్‌షిప్ విశ్వసనీయతను పెంచిందని పేర్కొంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఇదిలాఉంటే.. ప్రయోగ కేంద్రం నుంచి దూసుకెళ్లిన ఎనిమిది నిమిషాల తరువాత స్టార్ షిప్ రాకెట్‌తో తాము కమ్యూనికేషన్ కోల్పోయామని స్పేస్ ఎక్స్ కమ్యూనికేషన్స్ మేనేజర్ డాన్ హుట్ వెల్లడించారు.
కాగా, 232 అడుగుల భారీ రాకెట్ అయిన స్టార్‌షిప్‌లో మొత్తం 33 రాప్టర్ ఇంజిన్లు వాడారు. కాగా, ఈ వీడియోలను ఎలాన్ మస్క్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. విజయవంతం కాకపోయిన.. వినోదం మాత్రం గ్యారెంటీ అంటూ అందులో రాసుకొచ్చారు.

## రాష్ట్రపతి చేతుల మీదుగా ఖేల్ రత్న అందుకున్న షూటర్ మనూభాకర్, చెస్ చాంపియన్ గుకేశ్



**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్ మెడలిస్ట్ షూటర్ మనూ భాకర్, చెస్ వరల్డ్ చాంపియన్ డీ గుకేశ్.. ఇవాళ మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డులు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఆ అవార్డులను స్వీకరించారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ వేడుక జరిగింది. హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారాలింపిక్ గోల్డ్ విన్నింగ్ హైజంపర్ ప్రవీణ్ కుమార్ కూడా ఖేల్ రత్న పురస్కారాలను అందుకున్నారు.22 ఏళ్ల షూటర్ మనూ భాకర్ .. ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ గెలిచిన తొలి భారతీయ క్రీడాకారిణిగా నిలిచింది. గత ఏడాది ఆగస్టులో జరిగిన క్రీడల్లో ఆమె 10మీ ఎయిర్ పిస్తోల్, 10మీ ఎయిర్ పిస్తోల్ మిక్స్‌డ్ టీం ఈవెంట్లలో బ్రాంచ్ మెడల్ గెలుచుకున్నది. ఇక 18 ఏళ్ల చెస్ చాంపియన్ గుకేశ్.. యువ ప్రపంచ చాంపియన్ అయ్యాడు. చైనాకు చెందిన డింగ్ లీరెన్‌ను ఓడించి ఆ టైటిల్ అందుకున్నాడు. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత ఆ ఘనత సాధించిన రెండో చెస్ క్రీడాకారుడిగా నిలిచాడు.

# నేటితో వైకుంఠ ద్వార దర్శనానికి టోకెన్ల జారీ ముగింపు



**అమరావతి :** ఈనెల 10 నుంచి తిరుమలలో ప్రారంభమైన వైకుంఠ ద్వార దర్శనాలు ముగుస్తుండడంతో టోకెన్ల జారీ ప్రక్రియను టీటీడీ నేటితో ముగించనుంది. వైకుంఠ ద్వార దర్శనం ఎస్ఎస్‌డి టోకెన్లపై టీటీడీఈవో జె.శ్యామలరావు పలు సూచనలు చేశారు.జనవరి 20న దర్శనం కోరే భక్తులకు జనవరి 19న ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ ఉండదని స్పష్టం చేశారు. భక్తులు సర్వదర్శనం క్యూ లైన్‌లో మాత్రమే శ్రీవారి దర్శనం చేసుకోవాల్సి ఉంటుందని వెల్లడించారు. అదేవిధంగా, జనవరి 20న టీటీడీ ప్రోటోకాల్ భక్తులను మినహాయించి వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు చేశామని ఆయన వివరించారు. ఈ కారణంగా జనవరి 19న వీఐపీ బ్రేక్ దర్శనం కోసం ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవన స్పష్టం చేశారు.తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీతిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 67,115 మంది భక్తులు దర్శించుకోగా 16,656 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.03 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# నేడు ఏపీ కేబినెట్.. మహిళల ఫ్రీ బస్సుకు ఆమోదం తెలిపేనా?



**అమరావతి :** ఏపీ మంత్రివర్గ సమావేశంస చివాలయంలో శుక్రవారం జరుగనుంది. ముఖ్య మంత్రి చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, చీఫ్ సెక్రటరీ, మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన నునా న్రు.మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం, గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాల కేటాయింపు, రాష్ట్రంలో మరో 62 అన్న క్యాంటీన్ల ఏర్పాటు, రాష్ట్ర స్థూల ఉత్పత్తి, వృద్ధిరేటు పెంపు, ధాన్యం సేకరణ ,చెల్లింపుల కోసం మార్క్‌ఫెడ్‌కు రూ. 700 కోట్ల రుణ సేకరణపై సమావేశంలో చర్చించనున్నారు.ప్రకాశం బ్యారేజ్ దిగువన కుడివైపు రిటైనింగ్ వాల్‌కు రూ. 294 కోట్లకు అనుమతి, అందరికీ ఇళ్లు పథకం విధివిధానాల జారీకి ఆమోదం తెలిపే అవకాశముంది . గ్రామాల్లో 3, పట్టణాల్లో 2 సెంట్లు ఇచ్చేందుకు ఆమోదం తెలిపే అవకాశంపై చర్చించే అవకాశముంది.

## బార్‌లో అసభ్యకర ప్రవర్తన.. 40 మందిపై కేసు నమోదు



**థానే :** మహారాష్ట్రలోని థానే జిల్లాలోని ఓ బార్‌లో అసభ్యకర ప్రవర్తన కింద 40 మందిపై కేసు నమోదు చేశారు. దీంట్లో 8 మంది మహిళా సర్వర్లు, మరికొంత మంది కస్టర్లు కూడా ఉన్నారు. బార్‌లో ఆ వ్యక్తులు అభ్యం తరకరంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కళ్యాణ్-షిల్ రోడ్డు మార్గంలో ఉన్న బార్‌లో అర్థరాత్రి అధికారులు తనిఖీ నిర్వహించారు.ఆ సమయంలో బార్‌లో అధికారులు తెలిపారు.

# డ్రాగన్ ఫ్రూట్ తింటే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..? ఇవి తెలిస్తే వెంటనే తింటారు..!

**హైదరాబాద్:** చూసేందుకు పింక్ రంగులో ఎంతో ఆకర్షణీయంగా మనకు డ్రాగన్ ఫ్రూట్ పండ్లు కనిపిస్తాయి. వీటినే పిటాయా అని కూడా పిలుస్తారు. డ్రాగన్ ఫ్రూట్స్ మనకు ఇప్పుడు ఎక్కడ చూసినా అందుబాటులో ఉంటున్నాయి. కేవలం చైనాకు మాత్రమే పరిమితం అయిన ఈ పండును ప్రస్తుతం మన దేశంలోనూ సాగు చేస్తున్నారు. అందువల్ల మనకు డ్రాగన్ ఫ్రూట్స్ విరివిగా లభిస్తున్నాయి. ఇక సీజన్ కావడంతో ప్రస్తుతం మనకు రహదారుల పక్కన డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇవి పైకి పింక్ రంగులో, లోపల తెలుపు రంగులో ఉంటాయి. తింటే రుచి కాస్త చప్పగా, వగరుగా ఉంటుంది. అయితే డ్రాగన్ ఫ్రూట్ పండ్లను నిజంగా మనకు లభించిన వరం అనే చెప్పవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే మనకు అనేక పోషకాలు లభిస్తాయి. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు.ప్రాణాంతక వ్యాధులు రావు..డ్రాగన్ ఫ్రూట్‌లో మన శరీరానికి కావల్సిన అనేకే విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు కూడా వీటిల్లో అధికంగానే ఉంటాయి. ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇవన్నీ మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల బీటా సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను



నాశనం చేస్తాయి. దీంతో వాపులు తగ్గుతాయి. ఈ సమ్మేళనాలు క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా మనల్ని రక్షిస్తాయి. అందువల్ల డ్రాగన్ ఫ్రూట్స్‌ను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు.అధిక బరువు, షుగర్‌కు చెక్..డ్రాగన్ ఫ్రూట్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు ఎంతగానో సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను రోజూ తినడం వల్ల బరువును సులభంగా తగ్గించుకోవచ్చు. అలాగే అధ్యయనాలు చెబుతున్న ప్రకారం డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. ఫలితంగా షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. దీంతో ఇతర అవయవాల ఆరోగ్యం దెబ్బ తినకుండా ఉంటుంది.
గుండె ఆరోగ్యానికి..డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల శరీరం కొల్లాజెన్‌ను ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంది. ఇది చర్మం సాగే గుణాన్ని పెంచుతుంది. దీంతో చర్మంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని అతినీలలోహిత కిరణాలు, కాలుష్యం బారి నుంచి రక్షిస్తాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. ఈ పండ్లలో ఒమెగా 3, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. అలాగే గ్యాస్, అసిడిటీ, అజీర్తి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

# దరఖాస్తు చేశారా?.. బ్యాంక్ ఆఫ్ బరోడాలో 1267 పోస్టుల భర్తీకి ముగుస్తున్న గడువు

**హైదరాబాద్:** ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో రెండో అతిపెద్దదైన బ్యాంక్ ఆఫ్ బరోడా 1267 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. శుక్రవారం (జనవరి 17)తో దరఖాస్తు గడువు ముగియనుంది. అర్హతలు ఉండీ ఇప్పటివరకు దరఖాస్తు చేయనివారు అధికారిక వెబ్‌సైట్ అప్లయ్ చేసుకోవచ్చు. రూరల్ అండ్ అగ్రి బ్యాంకింగ్, రిటైల్ లియేబిలిటీస్, ఎంఎస్ఎంఈ బ్యాంకింగ్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, ఫెసిలిటీ మేనేజ్‌మెంట్, కార్పొరేట్ అండ్ ఇన్‌స్టిట్యూషనల్ క్రెడిట్, ఫైనాన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రైజ్ డేటా మేనేజ్‌మెంట్ ఆఫీస్ వంటి విభాగాల్లో ఈ ఖాళీలను భర్తీ చేస్తున్నారు.పోస్టుల వివరాలు.. అగ్రికల్చర్ మార్కెటింగ్ ఆఫీసర్-150అగ్రికల్చర్ మార్కెటింగ్ మేనేజర్-50 మేనేజర్ సేల్స్- 450 రూరల్ అండ్ అగ్రి బ్యాంకింగ్- 200రిటైల్ లయబిలిటీస్- 450 ఎంఎస్ఎంఈ బ్యాంకింగ్- 341




ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ- 9ఫెసిలిటీ మేనేజ్‌మెంట్-22కార్పొరేట్ అండ్ ఇన్‌స్టిట్యూషనల్ క్రెడిట్-30ఫైనాన్స్-13ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ-177ఎంటర్‌ప్రైజ్ డేటా మేనేజ్‌మెంట్ ఆఫీస్-25అర్హతలు: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ డిగ్రీ, డిప్లొమా, పీహెచ్‌డీ, సీఏ/ సీఎంఏ/ సీఎస్/ సీఎఫ్ఏ ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉత్తీర్ణులై ఉండాలి.ఎంపిక విధానం: ఆన్‌లైన్ టెస్ట్, సైకోమెట్రిక్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ తదితరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.పరీక్ష విధానం : మొత్తం 150 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో రీజనింగ్ (25 ప్రశ్నలు- 25 మార్కులు), ఇంగ్లిష్ లాంగ్వేజ్ (25 ప్రశ్నలు- 25 మార్కులు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (25 ప్రశ్నలు- 25 మార్కులు), ప్రొఫెషనల్ నాలెడ్జ్ (75 ప్రశ్నలు- 150 మార్కులు) ఉంటుంది. పరీక్ష సమయం 2.30 గంటలు ఉంటుంది. ఈ పరీక్షలను హైదరాబాద్‌తోపాటు విశాఖపట్నంలోనూ నిర్వహి స్తారు. అప్లికేషన్ ఫీజు: జనరల్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీలకు రూ.6 00. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలకు రూ.10 0దరఖాస్తులు: ఆన్‌లైన్‌లోదరఖాస్తులకు చివరి తేదీ: జనవరి 17

# మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ.. నగదు, ఆభరణాలు ఎత్తుకెళ్లిన దుండగులు

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో దొంగలు రెచ్చిపోతున్నారు. ఏకంగా ప్రముఖులు, ప్రజా ప్రతినిధుల ఇండ్లకు కన్నం వేస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ ఇండ్లల్లో చోరీ ఘటనలు మరువకముందే మరో మాజీ మంత్రి నివాసంలో దొంగలు పడ్డారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో భారీ దొంగతనం జరిగింది.హైదరాబాద్ ఫిలింనగర్‌లోని పొన్నాల ఇంట్లో రూ.1.5 లక్షల నగదుతోపాటు భారీగా బంగారు అభరణాలను దుండగులు చోరీ చేశారు. దీంతో ఆయన సతీమణి అరుణా దేవి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. అయితే చోరీ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.గతేడాది నవంబర్‌లో మంత్రి శ్రీధర్ బాబు ఇంట్లో కూడా దొంగలు పడ్డారు. బంజారాహిల్స్ రోడ్



నెంబర్ 12లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిశ్రీధర్ బాబు ఉంటున్నారు. దీపావళి రోజున సెల్‌ఫోన్ చోరీకి గురైనట్లు గుర్తించారు. అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నివాసంలో కూడా చోరీ జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పడిన తర్వాత భట్టి విక్రమార్క కుటుంబం ప్రజాభవన్‌కు మారిన విషయం తెలిసిందే. దీంతో బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 14లోని ఆయన ఇల్లు ఖాళీగా ఉంది. ఆ ఇంటి బాగోగులు చూసేందుకు రోషన్ మండల్ అనే వ్యక్తిని వాచ్‌మన్‌గా నియమించారు. ఈనెల 21న వాచ్‌మన్‌కు డిప్యూటీ సీఎం పీఎస్‌వో భాస్కర్‌శర్మ ఫోన్ చేయగా కలవలేదు. అనుమానంతో కార్యాలయ సిబ్బందిని ఇంటికి పంపించగా రోషన్ కనిపించలేదు. దీంతో ఇంటిలోపల పరిశీలించగా బెడ్ రూం తలుపులు పగులగొట్టి ఉన్నాయి. కప్‌బోర్డులో ఉండే రూ.80 వేలు విలువ చేసే వెండి వస్తువులు మాయమైనట్లు గుర్తించారు. ఇక కాగజ్ నగర్ మండలం కోసిని గ్రామంలోని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇంట్లో చోరీ జరిగింది. బీరువా తాళాలు పగులగొట్టి విలువైన పత్రాలు ఎత్తుకెళ్లారు.

# ఏఐ ఫోన్ కాల్ తో ప్రధానినే టార్గెట్ చేశారు.. తెరపైకి షాకింగ్ విషయం!

**థాయ్ :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనే అంశం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ ప్రపంచంలో తీవ్ర సంచలనమైన అంశం.
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అనే అంశం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ ప్రపంచంలో తీవ్ర సంచలనమైన అంశం. దీనివల్ల సాంకేతిక రంగంలో ప్రపంచం మరింత దూసుకుపోతుందని కొంతమంది చెబితే.. అదే స్థాయిలో సమస్యలూ ఉన్నాయనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ సమయంలో ఏఐ ఫోన్ కాల్ తో దేశ ప్రధానిని టార్గెట్ చేశారు సైబర్ నేరగాళ్లు.
అవును... ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది గొప్ప వరంలా మారిందనే కామెంట్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో.. ఏఐ ఫోన్ కాల్ తో ఏకంగా దేశ ప్రధానినే మోసం చేయాలని యత్నించారు సైబర్ మాయగాళ్లు. ఈ సందర్భంగా దీనికి



సంబంధించిన షాకింగ్ విషయాలూ వెల్లడించారు థాయ్ ప్రధాని టేటోంగ్టార్న్ షనవత్రా.
తాజాగా ఈ విషయాలను వెల్లడించిన థాయ్ లాండ్ ప్రధాని షనవత్రా... తనకూ తొలుత ఓ వాయిస్ మెసేజ్ వచ్చిందని.. ఇందులో "మీరు ఎలా ఉన్నారు.. నేను మీతో కలిసి పనిచేయాలి అని అనుకుంటున్నా" అని ఉందని వెల్లడించారు. అనంతరం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఓ నేత గొంతుతో తనకు నేరుగా కాల్ చేసి మాట్లాడారని ఆమె తెలిపారు.అదే నంబర్ కు తిరిగి కాల్ చేయడానికి ప్రయత్నించినప్పుడు కాల్ కట్ అయ్యిందని అన్నారు. అనంతరం.. "అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియన్ నేషన్స్"లోని దేశాలలో థాయ్ లాండ్ మాత్రమే విరాళం ఇవ్వలేదని.. వెంటనే ఆ విరాళాలు తమకు ఇవ్వాళని డిమాండ్ చేస్తూ మరో వాయిస్ మేసేజ్ వచ్చిందని ఆమె తెలిపారు.దీంతో... ఒక్కసారిగా అవాక్కయ్యానని అన్నారు. అయితే.. ఆ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నేత ఎవరనే విషయాన్ని మాత్రం ఆమె వెల్లడించలేదు. ఇదే సమయంలో.. ఆ ఫోన్ కాల్ ఎక్కడ నుంచి వచ్చిందనే విషయాన్ని చెప్పలేదు. ప్రస్తుతం ఈ విషయాన్ని అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లూ తెలిపారు.

# పనిగంటలు దేశగతిని మారుస్తాయా? ఒకరేమో వారానికి 70 గంటలు పనిచేయమంటారు

**హైదరాబాద్:**ఒకరేమో వారానికి 70 గంటలు పనిచేయమంటారు. మరొకరు ఇంకో అడుగు ముందుకేసి 90 గంటలు పనిచేయమంటారు. దేశం అభివృద్ధి పథంలో పయని ంచేదుకు ఉన్న ఒకే ఒక్క మంత్రం ఇదేనంటారు. కానీ, వారానికి 48 గంటలు పనిచేస్తూనే ప్రపంచం నివ్వెరపోయే ప్రగతి సాధించామన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు. అంతేకాదు, రోజంతా ఆఫీసుల్లోనే ఉండి రోబోల్లా పనిచేస్తూ పోతే దేశం అభివృద్ధి సంగతి దేవుడెరుగు, తలెత్తే మానసిక, ఆరోగ్య సమస్యల సంగతేంటన్న ప్రశ్న ఉత్పన్నమవుతుందన్న విషయాన్ని వారు మర్చిపోతున్నారు.ఉద్యోగులు వారానికి 70 గంటలు పనిచేస్తే దేశం గొప్ప పురోగతి సాధిస్తుందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి గతంలో ప్రకటించి దేశవ్యాప్త చర్చకు కారణమయ్యారు. తాజాగా, ఎల్‌అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ ఒకడుగు ముందుకు వేసి వారానికి 90 గంటలు పనిచేయాలని సెలవిచ్చి అందరినీ దిగ్భ్రాంతికి గురిచేశారు. నిజానికి ఫ్యాక్టరీల చట్టం 1948 ప్రకారం వారానికి 48 గంటలు మించి పనిచేయకూడదు. ఈ చట్టాలను అనుసరిస్తూనే 75 ఏండ్లలో దేశం అనూహ్య ప్రగతి సాధించింది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరు కార్పొరేట్ దిగ్గజాలు భారత శ్రామికులను వారానికి 70 నుంచి 90 గంటలు పనిచేయాలని సూచించడం ఎంతమాత్రం హేతుబద్ధంగా, ఆచరణాత్మకంగా కనిపించడం లేదు. సుబ్రహ్మణ్యన్ చెప్తున్న దాని ప్రకారం వారానికి 90 గంటలు పనిచేయడమంటే రోజుకు 12 గంటలకు పైగా శ్రమపడాల్సి ఉంటుంది. నారాయణమూర్తి 70 గంటల ప్రతిపాదనను ఎంతోమంది విమర్శించారు. ఇప్పుడు సుబ్రహ్మణ్యన్ అంతకుమించి విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. సోషల్ మీడియా ఆయనపై జోక్స్, మీమ్స్‌తో విరుచుకుపడింది. గతంలో ఎలాన్ మస్క్, జాక్ మా కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసి విమర్శల పాలయ్యారు.48 గంటల పని విధానం దేశంలో కొనసాగుతున్నప్పటికీ నగర, పట్టణ ప్రాంతాల్లోని కంపెనీ ఉద్యోగులు తగిన వేతనం పొందకుండానే పరిమితికి మించి పనిచేస్తున్న మాట వాస్తవం. ఉద్యోగులు కష్టపడి పనిచేస్తూ



దేశాన్ని ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లారు. సాధారణ పనిదినాల అమలు చట్టాలు వర్తించని రీతిలో 88 శాతం మంది భారత ఉద్యోగులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఇండీడ్ అనే గ్లోబల్ సంస్థ సర్వేలో తేలింది. ప్రభుత్వ సెలవు దినాలు, సిక్ లీవ్‌లో ఉన్నప్పుడు కూడా కంపెనీ యాజమాన్యాలు తమతో పనిచేయించుకుంటున్నాయని 85 శాతం మంది ఉద్యోగులు చెప్పినట్టు సర్వే పేర్కొన్నది. విధులు ముగిశాక యాజమాన్యాలు పంపే సందేశాలకు స్పందించకుంటే ప్రమోషన్లు వంటి ప్రయోజనాలను ఎక్కడ కోల్పోతామోనన్న భయం ఉద్యోగులను వెంటాడుతూ ఉంటుంది. కొన్ని రంగాల్లో ఉద్యోగులు ఇప్పటికే పనికి సంబంధించి కంపెనీ ఆదేశాలు పాటించేందుకు రోజంతా అందుబాటులో ఉంటున్నారు. కొందరు అదనపు జీతభత్యాలు పొందకుండానే నిర్దేశిత పని గంటలకు మించి శ్రమపడుతున్నారు. కానీ, పదిహేను అగ్రశ్రేణి గ్లోబల్ టెక్ కంపెనీల ఉద్యోగులు వారానికి 50 గంటల లోపే పనిచేస్తుండటం గమనార్హం. 'ఓవర్‌టైమ్' కారణంగా అత్యధిక మరణాలు సంభవించే దేశాల్లో ఇండియా ముందు వరుసలో ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్త సర్వేలో వెల్లడైంది.సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలపై దేశ వ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తడంతో ఎల్‌అండ్‌టీ స్పందించింది. అసాధారణ ఫలితాలు సాధించేందుకు అసాధారణ ప్రయత్నాలు చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడానికి మాత్రమే సుబ్రహ్మణ్యన్ ఆ వ్యాఖ్యలు చేశారని చెప్పుకొచ్చింది. అభివృద్ధి చెందిన దేశంగా ఇండియాను ముందుకు తీసుకెళ్లడానికి మరింత అంకితభావంతో పనిచేయాలనేదే ఎల్ అండ్ టీ లక్ష్యమని, కంపెనీ ఉద్దేశాన్ని, విస్తృత లక్ష్యాలను చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తున్నాయని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇక నారాయణమూర్తి వారానికి 70 గంటల పని విధానం ప్రతిపాదనపై ప్రముఖ ఐటీ కంపెనీ జోహో కార్పొరేషన్ సీఈవో శ్రీధర్ వెంబూ తీవ్రంగానే స్పందించారు.'జపాన్, దక్షిణ కొరియా, తైవాన్, చైనాలు మితిమీరిన శ్రమతో అభివృద్ధి సాధించాయి. ఇవి తమ ప్రజలను శిక్షించే స్థాయిలో పనిభారం మోపాయి. ఆఫీసుల్లో, ఫ్యాక్టరీల్లో రెక్కలుముక్కలు చేసుకుని జనం పనిచేసిన కారణంగా ఈ దేశాల్లో జనాభా బాగా తగ్గిపోతున్నది. ఫలితంగా అక్కడి ప్రభుత్వాలే ప్రజలను ఇంకా ఎక్కువ పిల్లలను కనండి అని వేడుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది' అని విరుచుకుపడ్డారు. ఎక్కువ గంటలు కష్టపడి పనిచేస్తూ అభివృద్ధి సాధించిన దేశాల్లోని ప్రజలు వృద్ధాప్యంలో ఒంటరిగా బతకాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. కంపెనీల రథసారథులు కొద్దిమంది ఎక్కువ గంటలు పనిచేస్తే చాలని, ఉద్యోగులంతా ఒళ్లు హూనం చేసుకుని శ్రమిస్తే వ్యతిరేక ఫలితాలు తప్పవని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థిక ప్రగతిలో ఇండియాకు చైనా ఎన్నటికీ ఆదర్శం కాకూడదని వెంబూ చేసిన హెచ్చరిక హేతుబద్ధంగా కనిపిస్తున్నది.
మూర్తి, సుబ్రహ్మణ్యన్ చెప్పినట్టు రోజుకు అందరూ సగటున పది గంటలు పనిచేస్తే ఆయుష్షు కూడా తగ్గిపోయే అవకాశం ఉన్నదని చెప్తున్నారు. అధిక పనిగంటల వల్ల మానసిక, శారీరక ఒత్తిడి పెరుగుతుంది. అప్పుడు సామాజిక జీవితం అంటూ ఏమీ మిగలదన్నది అత్యధికుల మాట. భారత శీఘ్ర ఆర్థిక ప్రగతికి ఈ ఇద్దరు దక్షిణాది కార్పొరేట్ దిగ్గజాలు ఒకే తీరున సూచించిన పరిష్కార మార్గాలను పరిశీలిస్తే ఇండియాలో 1970, 80లలో ప్రచారంలో ఉన్న ఒక వింత పుక్కిటి పురాణం పాత తరం వారికి గుర్తుకొస్తున్నది. అప్పట్లో జపాన్ అనేక రంగాల్లో అమెరికా, ఐరోపా దేశాలను తలదన్నే రీతిలో ఆర్థికాభివృద్ధి సాధించడం మొదలైంది. దానికి కారణం జపాన్‌లో కార్మికులకు కంపెనీల యాజమాన్యాలపై అసంతృప్తి, ఆగ్రహం వస్తే పని బంద్ చేసి సమ్మెలకు నడిచింది.

# సైబర్ నేరగాళ్ల కొత్తఎత్తులు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలో మోసాలకు తెరలేపుతూ ఆన్‌లైన్ వ్యాపారులను బెంబేలెత్తిస్తున్నారు



**హైదరాబాద్:** సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలో మోసాలకు తెరలేపుతూ ఆన్‌లైన్ వ్యాపారులను బెంబేలెత్తిస్తున్నారు. బాధితుల వద్ద కొట్టేసిన సొమ్మును ఈ-కామర్స్, ట్రావెల్ ఏజెంట్ల సైట్లకు మళ్లించి తమకు కావాల్సిన వస్తువులు, ట్కఫ్లైట్ టిక్కెట్లు కొనుగోలు చేస్తున్నారు. బాధితులు డిపాజిట్ చేసిన సొమ్ము ఏ ఖాతా నుంచి ఏ ఖాతాలోకి బదిలీ అయ్యిందనే విషయంపై పోలీసులు దర్యాప్తు జరిపినప్పుడు డిస్టినేషన్ ఖాతా రెగ్యులర్‌గా వ్యాపారం చేసే వారిదై ఉంటుంది. సైబర్ నేరగాళ్లకు చెందిన ప్రధాన బ్యాంకు ఖాతాలకు ఆయా వ్యాపారులకు సంబంధించిన ఖాతాకు లింక్ ఉండటంతో రెండు, మూడు, నాలుగు లేయర్లలో ఉండే వ్యాపారుల ఖాతాలు కూడా ఫ్రీజ్ అవుతున్నాయి. ఇలా సైబర్‌నేరగాళ్లు ఆన్‌లైన్ వ్యాపారులను కూడా హడలెత్తిస్తున్నారు. పోలీసులు బ్యాంకు ఖాతాలు లింక్ ఉండటంతో మేం ఫ్రీజ్ చేశామని, అది దొంగ సొత్తు అని, మీ ఖాతాకు నేరానికి సంబంధించిన సొమ్ము ఉన్నంత వరకు మీరు బాధ్యులే అవుతారని చెబుతున్నారు. దీంతో కొందరు వ్యాపారులు తమకు తెలియకుండా జరిగిందని, ఎంత సొమ్ము మా ఖాతాలో పడిందో ఆ సొమ్మును బాధితుడికి ఇచ్చేస్తామని, మా ఖాతాలు డ్రీఫీజ్ చేయాలంటూ పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్న ఘటనలు ఉంటున్నాయి.ఆన్‌లైన్ సైట్లే కీలకంఈ-కామర్స్, ట్రావెల్ ఏజెన్సీ తదితర ఆన్‌లైన్ వ్యాపారాలు నిర్వహించే సైట్లను సైబర్‌నేరగాళ్లు టార్గెట్ చేస్తున్నారు. వివిధ సైబర్ నేరాలలో బాధితులు డబ్బులు సైబర్‌నేరగాళ్లు సూచించే బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ చేయడం ఆయా ఖాతాలకు నగదు బదిలీ చేయడం చేస్తుంటారు. ఇలా మొదటి ఖాతాలో పడే సొమ్మును విభజిస్తూ ఇతర ఖాతాల్లోకి బదిలీ చేస్తుంటారు. ఇలా బదిలీ చేసే క్రమంలో తమ టీమ్‌లకు అవసరమైన బల్క్ ఫ్లైట్ టిక్కెట్లు, ఈ-కామర్స్‌లో హోల్‌సేల్‌గా కొనుగోలు చేసే సమయంలో లక్షల్లో చెల్లింపులు ఉండటంతో ఆయా నేరఖాతాల్లోకి బదిలీ చేస్తున్నారు. అయితే ఈ-కామర్స్ వ్యాపారులకు అది దొంగ సొమ్మా? కదా అనే విషయంపై పట్టింపు ఉండదు. తమ ఖాతాకు నగదు బదిలీ అయ్యిందా అంతే దానికి ప్రతిఫలంగా వస్తువు డెలివరీ చేయాలని తమ పనిలో నిమగ్నమవుతారు. ఇక్కడే కొన్ని సెక్యూరిటీ చెక్స్ పెట్టుకోవడంతో సైబర్‌నేరగాళ్ల ఖాతాతో లింకున్న అనుమానిత బ్యాంకు ఖాతాలను గుర్తించేందుకు వీలుంటుంది.ఈ-కామర్స్ వెబ్‌సైట్లకు ఛాలెంజ్‌సైబర్ నేరగాళ్లు ఈ-కామర్స్, ట్రావెల్ ఏజెన్సీ వెబ్‌సైట్లకు ఛాలెంజ్ విసురుతున్నారు. అంతా ఆన్‌లైన్‌లోనే లావాదేవీలు జరుగుతున్న క్రమంలో కొనేవాడు ఉపయోగించిన బ్యాంకు ఖాతా నిజమైందా? దొంగదా? అని గుర్తించడం కష్టంగానే మారుతున్నది. దీంతో ఆన్‌లైన్ కొనుగోలు వ్యవహారాలలో మరింత సెక్యూరిటీని, ఖాతాదారుల నిర్ధారణకు సంబంధించిన ఆప్షన్స్ ఆయా సంస్థలు ఏర్పాటు చేసుకోవాల్సి వస్తుందని సైబర్‌నిపుణులు పేర్కొంటున్నారు. సైబర్‌నేరగాళ్లు ఉచ్చులో చిక్కి ఇటు సామాన్యులు బాధితులవుతుండగా, అదే విధంగా వ్యాపారులు సైతం కొన్ని సందర్భాల్లో మారుతున్నారు.

# కార్యకర్త ప్రాణమంటూ లోకేష్ భావోద్వేగ లేఖ

**అమరావతి :**తెలుగుదేశం పార్టీ ఎపుడూ ఒక మాట చెబుతూ ఉంటుంది. కార్యకర్తలే ప్రాణమని. వారే పార్టీకి జీవగర్రని.తెలుగుదేశం పార్టీ ఎపుడూ ఒక మాట చెబుతూ ఉంటుంది. కార్యకర్తలే ప్రాణమని. వారే పార్టీకి జీవగర్రని. వారు లేకపోతే పార్టీయే లేదని. అలనాడు అన్న నందమూరి అంటే అశేష విశేష అభిమానం కనబరచి తెలుగుదేశం పార్టీకి రథ చక్రాలుగా మారిన ఎందరో అభిమానులు తరువాత కాలంలో కరడు కట్టిన పార్టీ కార్యకర్తలు అయ్యారు.వారిని అలా పార్టీకి పునా దులుగా తరగని ఆస్తిగా మార్చడంతో టీడీపీ అధినాయకుడు చం ద్రబాబు పాత్ర నిరుపమానమైంది. ఆయన చేసిన కృషి కూడా వెలకట్టలేనిది. గత పదేళ్లుగా టీడీపీలో క్రియాశీలకంగా ఉంటూ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న నారా లోకేష్ నాయకత్వంలో పర్యవేక్షణలో టీడీపీ కొత్త పుంతలు తొక్కింది.కార్యకర్తల సంక్షేమం కోసం లోకేష్ తీసుకుంటున్న చర్యలు మరో మెట్టున పార్టీ కార్యకర్తను నిలబెట్టాయి. కార్యకర్త లేకపోతే పార్టీ లేదు అని అంటారు. అదే నిజమని చెబుతూ కార్యకర్తనే అధినేతగా చేసి వారిని ఎంతో సమాదరిస్తూ నారా లోకేష్ తీసుకుంటున్న అనేక చర్యల ఫలితమే తెలుగుదేశం పార్టీ ఏకంగా కోటి సభ్యత్వాలను దాని దేశంలో తనకు పోటీ సరిసాటి మరో పార్టీ లేదని నిరూపించుకోవడం.
ఇది నిజంగా రికార్డు. దీనిని సాధించడంలో లోకేష్ పాత్ర చాలా కీలకం. ఆయన ఎంతో ప్రోత్సాహం ఉత్సాహం ఇస్తూ కార్యకర్తలను పార్టీని వెన్నుదన్నుగా మారుస్తూ మరో వందేళ్ల పాటు టీడీపీ సలక్షణంగా ఉండేందుకు బలమైన పునాదులు వేస్తున్నారు ఇదిలా ఉండగా కోటి సభ్యత్వాల మార్క్ దాటిన సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి నారా లోకేష్ రాసిన భావోద్వేగ పూరితమైన లేఖ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా ప్రాణసమానమైన కార్యకర్తలకు అభినందనలతో అంటూ లోకేష్ చేసిన సంభోదన క్యాడర్ కి కొత్త ఊపిరి పోసేలా ఉంది.ఇక ఈ లేఖలో అన్న గారి ప్రస్తావన చేశారు లోకేష్. ఆనాడు నందమూరి తారక రామారావు పార్టీ పెట్టిన ముహూర్త బలం చాలా గట్టిది అని ఆయన చెప్పిన మాట నిజమే. అలా కేవలం ఎన్టీఆర్ అన్న ఒకే ఒక్కరితో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ ప్రయాణం ఈ రోజు కోటి మందితో అతి పెద్ద కుటుంబంగా మారిందని లోకేష్ గుర్తు చేశారు.తెలుగుదేశం సభ్యత్వం అంటే వారు టీడీపీ



కుటుంబమే అని ఆయన ఇచ్చిన చేయూత కూడా బహు గొప్పది అని చెప్పాల్సి ఉంది. పార్టీ సభ్యత్వాన్ని ఒక యాగంగా చేశారని అందుకోసం ఊరూరా జై టీడీపీ అంటూ ఒక పండుగనే చేశారని క్యాడర్ ని లోకేష్ ప్రశంసించారు.కేవలం ఏపీ తెలంగాణాలలో మాత్రమే కాకుండా దేశ విదేశాల్లో ఉన్న ఎన్‌ఆర్‌ఐలు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు అయ్యారని లోకేష్ గుర్తు చేసుకున్నారు. అందుకే టీడీపీ సభ్యత్వ నమోదులో గత రికార్డులు బద్ధలయ్యాని కోటి సభ్యత్వాలతో సరికొత్త చరిత్ర సృష్టించామని ఆయన గర్వంగా చాటారు. టీడీపీ బలం, బలగం అంతా కార్యకర్తలే అని లోకేష్ మరోమారు వారిని కొనియాడారు.ఇక వైసీపీ హయమాలో పీక మీద కత్తి పెట్టి బెదిరించినా టీడీపీ తప్ప మరో పేరు నోట రాదని చెప్పి తన ప్రాణాన్ని విడిచిన చంద్రయ్య అనే కార్యకర్తను నారా లోకేష్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అంతే కాదు ప్రత్యర్థులను ఎదురొడ్డి జై చంద్రబాబు అన్న అంజిరెడ్డి తాత తెగువ తనకు నిత్యస్ఫూర్తి అని గొప్పగా చెప్పారు.అదే విధంగా సార్వత్రిక ఎన్నికల్లో బూత్ ఏజెంట్ గా ఉండటానికి వీలు లేదని ప్రత్యర్థి మూకలు గొడ్డలి వేటు వేసినా రక్తపు గాయాలతోనే పోలింగ్ బూత్లో కూర్చొని రిగ్గింగ్ అడ్డుకున్న ఉక్కు మహిళ మంజుల ధైర్యం గురించి సైతం ఆయన గుర్తు చేసుకున్నారు. ఇవన్నీ ఉదాహరణలు అని ఆయన పేర్కొంటూ ప్రతీ గ్రామంలో ప్రాణం కంటే పార్టీనే ఎక్కువ అని చాటి చెబుతూ పసుపు జెండాను మోస్తున్న క్యాడర్ కి ఎన్ని జన్మలెత్తినా రుణం తీర్చుకోలేనిదని ఆయన భావోద్వేగమయ్యారు.దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టిడిపికి మాత్రమే సొంతమని లోకేష్ స్పష్టం చేశారు. అందుకే మరే పార్టీ ఇవ్వని గౌరవం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు. పార్టీలో ఏ కీలక నిర్ణయం చంద్రబాబు తీసుకోవాలీ అన్నా కార్యకర్తలతోనే చర్చిస్తారు అని దటీజ్ తెలుగుదేశం పార్టీ అని లోకేష్ లేఖలో పేర్కొన్నారు.పార్టీకి దిశా నిర్దేశం చేసేది క్యాడరే అని ఆయన మరో మారు ప్రకటించారు. అటువంటి కార్యకర్తలకు ఉపాధి, వైద్యంతో పాటు వారి పిల్లల చదువు కోసం కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా తనకు ఎంతో పవిత్రమైన బాధ్యతను అప్పగించారని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలో ఇప్పటివరకు 2500 మందికి పైగా కార్యకర్తల పిల్లల చదువులకు సహాయం అందించామని, అలాగే, వివిధ ప్రమాదాల్లో మరణించిన సుమారు 5164 మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల రూపాయలు చొప్పున రూ. 103 కోట్ల 28 లక్షల రూపాయలు అందజేసామని ఆయన వివరించారు.అంతే కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మంది కార్యకర్తలకు వైద్య సహాయం అందించామని, సుమారు 2000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని, సుమారు 5000 మంది కార్యకర్తల కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలిచి రూ. 19 కోట్లు ఆర్థిక సహాయం చేసామని లోకేష్ వెల్లడించారు.ఇక ఎన్టీఆర్ మోడల్ స్కూళ్ల ద్వారా ఉచిత విద్య, ఉపకారవేతనాలకు, ప్రైవేట్ స్కూళ్లలోనూ ఫీజుల్లో రాయితీలు రూ. 2 కోట్ల 35 లక్షల రూపాయలు చెల్లించామని అన్నారు. చదువు పూర్తయిన వారికి ఉపాధి ఉద్యోగావకాశాలు సాధించేలా నైపుణ్యశిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం సభ్యత్వం ద్వారా వచ్చే ప్రమాద బీమా ప్రయోజనాన్ని రూ. 5 లక్షలకు పెంచామని లోకేష్ కీలకమైన ప్రకటన చేసారు. పార్టీ జెండా మోసే ప్రతి కార్యకర్తకు అండగా నిలవడమే తన ఎజెండాగా ఈ లేఖలో లోకేష్ గట్టిగా మరోసారి చాటారు. ఇక కొన్ని నియోజకవర్గాల నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని లక్షకు పైగా సభ్యత్వాలు చెయ్యడంతో పాటు లైఫ్ టైమ్ సభ్యత్వాలు కూడా ఎక్కువగా చేశారని పేర్కొంటూ వారికి ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.ఇక టీడీపీ కోటి సభ్యత్వాలతో రికార్డులు బద్దలు కొట్టడంలో భాగస్వామి అయిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలంటూ లోకేష్ ముగించిన ఈ లేఖ ఎంతో స్ఫూర్తిగా ఉంది. పార్టీ క్యాడర్ కి ఎంతో ఉత్సాహంగా ప్రోత్సాహంగా ఉంది. అంతే కాదు మిగిలిన అనడంలో అతిశయోక్తి లేదు.

# మహా కుంభమేళాలో

## శ్రీవారికి వైభవంగా స్నపన తిరుమంజనం



**తిరుమల:** ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మిక సమ్మేళనమైన మహా కుంభమేళాల ప్రయాగ్‌రాజ్ దశాశ్వమేధ ఘాట్ వద్ద స్నపన తిరుమంజనాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించింది.తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చకుల బృందం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసస్వామివారికి స్నపన తిరుమంజనాన్ని పవిత్ర గంగా నది ఒడ్డున కన్నుల పండువగా నిర్వహించారు.పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు శ్రీ సూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, పురుష సూక్తం, నారాయణ సూక్తం, మొదలైన పంచ సూక్తాలను అర్చకులు పఠించారు. అభిషేకానంతరం తులసి మాలలతో ఉత్సవ మూర్తులను అలంకరించారు.
సహస్రధారాపాత్రతో అభిషేక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం చక్రతాళ్వార్ ను మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ గంగా నదిలోకి తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించి చక్రస్నాన మహోత్సవాన్ని నిర్వహించారు.

# కల్లు సీసాలో కట్ల పాము ప్రత్యక్షం.. షాకైన బాధితుడు



**నాగర్‌కర్నూల్ :** పొద్దంతా కాయకష్టం చేసే కూలీలు.. సాయంత్రానికి కల్లు తాగేందుకు కల్లు దుకాణానికి వెళ్తుంటారు. అక్కడ ఓ సీసా కల్లు తాగి.. ఇంటికి వెళ్లిపోతారు. అయితే అలా కల్లు తాగేందుకు కల్లు దుకాణానికి వెళ్లిన ఓ వ్యక్తికి ఊహించని ఘటన ఎదురైంది. తాను తీసుకున్న కల్లు సీసాను తాగేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఆ సీసాలో కట్ల పాము ప్రత్యక్షమైంది. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన ఆ వ్యక్తి తాగిన రెండు బుక్కల కల్లును నోట్లో నుంచి బయటకు ఉమ్మేశాడు. అతనికి ప్రాణాపాయం కూడా తప్పింది. గుటగుట కల్లు తాగి ఉంటే అతను ప్రాణాలు కోల్పోయేవాడు. ఈ ఘటనతో ఆగ్రహం చెందిన స్థానికులు కల్లు దుకాణంపై దాడి చేశారు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో గురువారం రాత్రి వెలుగు చూసింది.అయితే స్థానికులు ఆగ్రహానికి గురైన తర్వాత కూడా ఆ కల్లు దుకాణం యజమాని నిర్లక్ష్యం వహించాడు. జనాలకు కల్లు విక్రయిస్తూ.. బాధితుల మాటలను వినిపించుకోలేదు. తమ ప్రాణాలతో చెలగాటమాడటం సరికాదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్లు నింపే క్రమంలో పరిశుభ్రత పాటించాలని స్థానికులు సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు.

# భాష మార్చుకోవాల్సింది నేను కాదు.. సీఎం రేవంత్ రెడ్డి: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హైదరాబాద్:** భాష మార్చుకోవాల్సింది తాను కాదని.. సీఎం రేవంత్ రెడ్డి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై అక్రమ కేసులు బనాయిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలపై ప్రశ్నిస్తున్నందుకే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. పోలీసు విధులకు ఆటంకం కలిగించారన్న కేసులో మాసబ్‌ట్యాంక్ సీఐ ఎదుట కౌశిక్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పోలీసులు తనను గంటపాటు విచారించారని, 32 ప్రశ్నలు అడిగారన్నారు. అడిగిన ప్రశ్నలనే మళ్లీ అడిగారని చెప్పారు. తాను అన్నింటికీ సమాధానం ఇచ్చానని, తన స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారని వెల్లడించారు. రేవంత్ రెడ్డి ఎన్ని కేసులు పెట్టినా భయపడేదే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ 420 హామీలు, 6 గ్యారంటీలపై ప్రశ్నిస్తూనే ఉంటానని వెల్లడించారు.డిసెంబర్ 4న ఫిర్యాదు చేయడానికి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లానని తెలిపారు. ఏసీపీ అపాయింట్‌మెంట్ తీసుకునే అక్కడికి వెళ్లానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్ రెడ్డి తన ఫోన్‌ను ట్యాపింగ్ చేస్తున్నారని ఫిర్యాదు చేయడానికి వెళ్తే తనపైనే తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై ఇప్పటివరకు ఎందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఒక రౌడీషీటర్ ఇచ్చిన ఫిర్యాదుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై కేసు నమోదుచేశారని చెప్పారు.
కానీ బాధ్యతకలిగిన ఎమ్మెల్యేగా తాను ఫిర్యాదు చేస్తేమాత్రం కంప్లైంట్ ఫైల్ చేయలేదన్నారు. పోలీసులే ముందుండి కాంగ్రెస్ గూండాలతో దాడి చేయిస్తున్నారని ఆరోపించారు. పండుగ రోజు కూడా తనను దొంగలా అరె స్టు చేశారని మండిపడ్డారు. భాష మార్చుకోవాల్సింది తాను కాదని, సీఎం రేవంత్ రెడ్డేనని చెప్పారు.

# ఆగివున్న టిప్పర్‌ను ఢికొట్టిన ప్రైవేట్ బస్సు.. నలుగురు దుర్మరణం చిత్తూరు



**చిత్తూరు:** చిత్తూరు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారు జామున గంగాసాగరం వద్ద ఆగివున్న టిప్పర్‌ను ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టి బోల్తా పడింది. దీంతో బస్సులో ఉన్న నలుగురు మృతిచెందారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసు లు ఘటనా స్థలానికి చేరుకుని న వ శ ి య ం క చ ర్య లం చేపట్టారు. క్షతగాత్రులను తమిళనాడులోని వేలూరు సీఎంసీ, నరివి దవాఖానలకు తరలించారు.ట్రావెల్స్ బస్సు తిరుపతి నుంచి మధురై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. లారీని ఢికొట్టిన అనంతరం 20 అడుగులు జారుకుంటూ వెళ్లిన బస్సు.. రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలోని విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ఆగింది. కరెంటు పోల్ బస్సులోకి చొచ్చుకుపోవడంతో నలుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ దవాఖానల్లో క్షతగాత్రులను పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయపడినవారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై కేసునమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఫెర్టిలిటీ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం.. హైదరాబాద్ షేక్‌పేటలో భారీ అగ్నిప్రమాదం



**హైదరాబాద్:** హైదరాబాద్ షేక్‌పేటలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున ఫిలింనగర్ పరిధిలోని ఓ బిల్డింగ్ మొదటి అంతస్తులో ఉన్న జుహి ఫెర్టిలిటీ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరే గాయి. క్రమంగా అవి పక్కనే ఉన్న ఆకాశ్ స్టడీ సెంటర్‌లో మంటలు అంటుకోవడంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో ప్రాంతంలో పెద్ద ఎత్తున పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అయితే భారీగా పొగతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందులు ఎదురయ్యాయి. మెట్ల ద్వారా మొదటి అంతస్తుకు వెళ్లేందుకు సిబ్బంది ప్రయత్నించినప్పటికీ వీలుకాకపోవడంతో నిచ్చెన సాయంతో పైకిఎక్కి ఫెర్టిలిటీ సెంటర్ అద్దాలు పగులగొట్టి లోపలికి వెళ్లారు. అతికష్టం మీద మంటలను అదుపుచేయగలిగారు. అయితే అదే బిల్డింగ్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న రిలయన్స్ ట్రెండ్స్‌కు మంటలు వ్యాపించకుండా జాగ్రత్తపడ్డారు.

అదేవిధంగా పక్కనే బాయిస్, గర్ల్స్ హాస్టల్స్ ఉండటంతో అప్రమత్తమైన అధికారులు వారందరినీ ఖాళీ చేయించారు. కాగా, విద్యుదాఘాతంతోనే మంటలు చెలరేగాయని అధికారులు వెల్లడించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదని తెలిపారు.

# శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఫాస్ట్ ట్రాక్ ఇమ్మిగ్రేషన్ షురూ



**హైదరాబాద్:**ఇంతకూ ఈ విధానం ఎలా పని చేస్తుంది? దీంతో విదేశీ ప్రయాణాలు చేసే వారికి ఎలాంటి సౌకర్యం ఉంటుందన్న విషయా నికి వస్తే..విదేశాలకు వెళ్లే ప్రయాణికులు వేగంగా ఇమ్మిగ్రేషన్ పూర్తి చేసేందుకు వీలుగా శంషాబాద్ ఎయిర్ పోర్టులో కొత్త వసతిని ఏర్పాటు చేశారు. ఫాస్ట్ ట్రాక్ ఇమ్మిగ్రేషన్ ట్రస్టెడ్ ట్రావెలర్ ప్రోగ్రాంలో భాగంగా దీన్ని ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా శంషాబాద్ ఎయిర్ పోర్టుతో పాటు చెన్నై.. ముంబయి.. కోల్ కతా.. బెంగళూరు.. కొచ్చిన్ ఎయిర్ పోర్టుల్లో ఈ వసతిని షురూ చేశారు.ఇంతకూ ఈ విధానం ఎలా పని చేస్తుంది? దీంతో విదేశీ ప్రయాణాలు చేసే వారికి ఎలాంటి సౌకర్యం ఉంటుందన్న విషయానికి వస్తే.. ఇమ్మిగ్రేషన్ కోసం తరచూ ఆలస్యం అవుతూ ఉంటుంది. అలాంటి తిప్పలు లేకుండా ఉండేందుకు ఈ కొత్త విధానాన్ని తెర మీదకు తీసుకొచ్చారు. ఈ విధానాన్ని వినియో గించుకోవాలంటే విదేశాలకు వెళ్లే ప్రయాణికులు నెల ముందే ఆన్ లైన్ లో అప్లికేషన్ పెట్టు కోవాలి.ఈ అప్లికేషన్ లో ప్రయాణికులు తమ ఫింగర్ ప్రింట్స్.. ఫోటోను ఇవ్వాల్సి ఉంటుంది. ఈ సమాచారాన్ని అందించిన తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుంది. ఈ లోపు క్రాస్ చెక్ చేయటంతో పాటు.. అనుమతి జారీ చేస్తారు. ఈ కొత్త విధానానికి వీలుగా శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఎనిమిది ఎలక్ట్రానిక్ గేట్లను ఏర్పాటు చేశారు. భారత పాస్ పోర్టు ఉన్నవారు.. ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా కార్డుదారుల కోసం ఈ వసతిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

## ఆకాశంలో రాకెట్ పేలితే ఎలా ఉంటుందో తెలుసా?



**ఎలాన్ మస్క్ :**అంతరిక్ష రంగంలో తనదైన మార్కు చూపిస్తున్న ఎలాన్ మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థకు భారీ దెబ్బ తగిలిందనే చర్చ మొదలైంది.ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన "స్పేస్ ఎక్స్" చేపట్టిన ప్రతిష్టాత్మక "స్టార్ షిప్" ప్రయోగం గురించి తెలిసిందే. ఈ సమయంలో... ఆ ప్రతిష్టాత్మక పునర్వినియోగ భారీ రాకెట్ విఫలమైంది. టెక్సస్ లోని బొకా చికా వేదిక నుంచి గురువారం దీన్ని ప్రయోగించగా.. అది భూవాతావరణంలోకి ప్రవేశించగానే పేలిపోయింది.అవును... అంతరిక్ష రంగంలో తనదైన మార్కు చూపిస్తున్న ఎలాన్ మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థకు భారీ దెబ్బ తగిలిందనే చర్చ మొదలైంది. ఈ సంస్థ ప్రయోగించిన భారీ రాకెట్ స్టార్ షిప్ విఫలమైంది. దీంతో... ఈ రాకెట్ శకలాలు కరేబియన్ సముద్రంలో పడ్డాయి. దీనికి సంబంధించిన వీడియో సంచలనంగా మారింది.టెక్సాస్ లోని స్టార్ బేస్ నుంచి జరిగిన ఈ ప్రయోగంలో సూపర్ హెవీ బూస్టర్ ను విజయవంతంగా ఒడిసి పట్టుకుంది కానీ.. చివరికి స్టార్ షిప్ అంతరిక్ష నౌకను మాత్రం కోల్పోయింది. అయితే.. టెస్ట్ ఫ్లైట్ సమయంలో అనేక క్లిష్టమైన విన్యాసాలను విజయవంతంగా అమలు చేయడం విశేషమైన సాంకేతిక నైపుణ్య ప్రదర్శనే అనే కామెంట్లు వినిపిస్తున్నాయి.ఈ 232 అడుగుల భారీ రాకెట్ అయిన దీనిలో మొత్తం 33 రాప్టార్ ఇంజిన్లు వాడారు. ఈ సందర్భంగా స్పందించిన స్పేస్ ఎక్స్.. ప్రయోగం విఫలమైనప్పటికీ ఇది స్టార్ షిప్ విశ్వసనీయతను పెంచిందని.. ప్రయోగానికి సంబంధించిన ముఖ్యమైన సమాచారం సెకరించామని తెలిపారు. ఏమి జరిగిందో తెలుసుకోవడానికి సమయం పడుతుందన్నారు.

# బెజవాడ హైవే పై భారీ ట్రాఫిక్ జాం

**హైదరాబాద్ :**ఏపీ నుంచి హైదరాబాద్ కు వచ్చే రోడ్లు మొత్తం కిక్కిరిసిపోతున్నాయి. ఆర్టీసీ బస్సులు.. ప్రైవేటు బస్సులు.. కార్లు ఇతర ప్రైవేటు వాహనాలతో పాటు బైకుల రద్దీ జోరుగా ఉంది.పండగ వస్తుందంటే చాలు ఊరు గుర్తుకు వస్తుంది. క్యాలెండర్ లో ఎన్ని పండగులు ఉన్నా దసరా.. దీపావళి.. సంక్రాంతి లెక్క వేరు. మిగిలిన రెండు పండగుల లెక్క ఎలా ఉన్నా.. సంక్రాంతి వేళకు మాత్రం ఏదోలా ఊరికి వెళ్లాలన్న పట్టుదల ప్రతి ఒక్కరిలో కనిపిస్తూ ఉంటుంది. దీనికి తోడు ఎప్పుడూ వచ్చే సెలవులకు అదనంగా సెలవులు రావటంతో ఈసారి సంక్రాంతికి సొంతూరుకు వెళ్లే జోరు మరింత పెరిగింది. దీంతో పండక్కి ముందు హైదరాబాద్ హైవేలు ఎంతలా కిటకిటలాడాయో తెలిసిందే. సంక్రాంతి ముందు రెండు రోజులు భారీ జామ్ అయ్యాయి.ఇప్పుడు సీన్ రివర్సు అయ్యింది. సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్న ఏపీ వాసులు తిరిగి హైదరాబాద్ కు వచ్చేందుకు ప్రయాణమయ్యారు. దీంతో.. ఏపీ నుంచి హైదరాబాద్ కు వచ్చే రోడ్లు మొత్తం కిక్కిరిసిపోతున్నాయి. ఆర్టీసీ బస్సులు.. ప్రైవేటు బస్సులు..



కార్లు ఇతర ప్రైవేటు వాహనాలతో పాటు బైకుల రద్దీ జోరుగా ఉంది. దీంతో. 65వ నంబరు జాతీయ రహదారి.. ఉమ్మడి నల్గొండ జిల్లా చిట్యాల శివారులోని రైల్వే బ్రిడ్జి వద్ద కంటైనర్ ఇరుక్కుపోయింది. దీంతో.. రోడ్డుకు ఇరువైపులా నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి.. వాహన దారులకు ప్రత్యక్ష నరకాన్ని చూపించింది.క్రేన్ సాయంతో పోలీసులు వాహనాన్ని తొలగించి.. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. ఏపీ నుంచి హైదరాబాద్ కు వచ్చే వాహనాల రద్దీకి అనుగుణంగా జాతీయ రహదారులపై ఉండే టోల్ గేట్ల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టారు. అయినప్పటికి.. వాహనాల జోరుతో భారీ జాంలు అయ్యాయి. నల్గొండ జిల్లా గూడూరు.. పంతంగి.. కొర్లపహాడ్ టోల్ ప్లాజాల మీదుగా గురువారం ఒక్కరోజున లక్ష వాహనాలు హైదరాబాద్ కు వెళ్లాయి. గూడూరులో టోల్ ప్లాజా వద్ద రద్దీని తప్పించేందుకు వంద అడుగుల దూరంలోనే ఫాస్టాగ్ స్కాన్ అయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ.. రద్దీని తట్టుకోలేని పరిస్థితి.ఏపీ నుంచి వరదలా వస్తున్న వాహనాల జోరుకు తగ్గట్లే జాతీయ రహదారి మీద పోలీసు బందోబస్తు భారీగా ఏర్పాటు చేశారు. 200 మంది పోలీసులను హైవే మీద పెట్రోలింగ్ కోసం ఏర్పాటు చేశారు. చౌటుప్పల్ మండలం పంతంగి ప్లాజా వద్ద సాధారణంగా రోజుకు 20 వేల వాహనాలు ప్రయాణమవుతుంటాయి.

# సుప్రీంకోర్టుకు బీఆర్ఎస్.. ఆ ఎమ్మెల్యేల్లో టెన్షన్

**న్యూఢిల్లీ:** బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంది.బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలుపొంది.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంది. మొన్నటివరకు హైకోర్టును ఆశ్రయించిన గులాబీ పార్టీ.. ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లింది. దీంతో ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఏం తీర్పు ఇవ్వనుందా అన్న ఉత్కంఠ సాగుతోంది.ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టులో గురువారం బీఆర్ఎస్ పార్టీ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును దానికి జతచేసింది. ఇలాంటి కేసుల్లో స్పీకర్ మూడు నెలల్లోగా అనర్హత పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొన్నదని, దానికి అనుగుణంగా తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకోవడం లేదని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది. నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకునేలా చొరవ చూపాలని సుప్రీంకోర్టును కోరింది.దానం నాగేందర్, కడియం శ్రీహరి,



తెల్లం వెంకట్రావు తొలుత బీఆర్ఎస్ బీ ఫామ్ మీద ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ గూటికి చేరారు. దీంతో వీరిపై చర్యలు తీసుకోవాలని ముందుగా స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. కానీ.. స్పీకర్ నుంచి స్పందన లేకపోవడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెంటనే హైకోర్టును ఆశ్రయించారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని, విచారణ జరపాలని కోరారు. వారిని డిస్ క్వాలిఫై చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. దాంతో విచారణ చేపట్టిన హైకోర్టు స్పీకర్‌కు, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీచేసింది.వెంటనే ఫిరాయింపుదారులపై విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఆదేశాలిచ్చింది. కానీ.. ఆరు నెలలు గడిచినా స్పీకర్ నుంచి ఇంతవరకు ఎలాంటి స్పందన లేదు. దీంతో ఇదే క్రమంలో మరో ఏడుగురు ఎమ్మెల్యేలు సైతం పార్టీ మారారు. ఈ మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్పీకర్‌కు మరోసారి బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది.అయినప్పటికీ స్పీకర్ స్పందించకపోవడంతో తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలు అవుతున్నా చర్యలు తీసుకోవడం లేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. మిగిలిన ఏడుగురికి వ్యతిరేకింగా రిట్ పిటిషన్ వేశారు. దీంతో ఈ కేసు విషయమై సుప్రీంకోర్టు ఎలా స్పందించబోతోంది..? ఎలాంటి తీర్పునివ్వబోతోంది..? అన్న ఉత్కంఠ ఫిరాయింపు ఎమ్మెల్యేలలో కనిపిస్తోంది.

# మా అబ్బాయిని ఓపెన్ ఏఐ చంపేసింది.. పూర్ణిమా రావు సంచలనం

**అమరావతి :**భారత సంతతికి చెందిన 26 ఏళ్ల సుచిర్ బాలాజీ ఇటీవల అనుమానాస్పద రీతిలో మరణించిన సంగతి తెలిసిందే. తన కొడుకు మరణంపై అతడి తల్లి పూర్ణిమారావు షాకింగ్ వ్యాఖ్యలు చేశారు.భారత సంతతికి చెందిన 26 ఏళ్ల సుచిర్ బాలాజీ ఇటీవల అనుమానాస్పద రీతిలో మరణించిన సంగతి తెలిసిందే. తన కొడుకు మరణంపై అతడి తల్లి పూర్ణిమారావు షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. చాట్ జీపీటీ మాతృ సంస్థ ఓపెన్ ఏఐలో నాలుగేళ్లు పరిశోధనలు చేసిన విజిల్ బ్లోయర్ హత్యకు గురైనట్లుగా ఆమె ఆరోపిస్తున్నారు. ఓపెన్ ఏఐకు వ్యతిరేకంగా తన కొడుకు వద్ద ఆధారాలు ఉన్నాయని.. అందుకే హత్య చేసినట్లుగా ఆమె చెబుతన్నారు. తమ రహస్యాలు ఇతరులకు తెలీకుండా ఉండాలనే కారణంతోనే తన కొడుకును హత్య చేసినట్లుగా ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి.తాజాగా యూఎస్ లో టక్కర్ కార్లసన్ తో ఇంటర్వ్యూ సందర్భంగా ఆమె తన కొడుకు మరణానికి కారణాలతో పాటు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు సంబంధించిన పలు విషయాల్ని బయటపెట్టారు. తన కొడుకు చనిపోవటానికి ఒక రోజు ముందు బర్త్ డే వేడుకల్ని జరుపుకున్నాడని.. ఒకవేళ అతను సూసైడ్ చేసుకోవాలనుకుంటే ఆ వేడుకల్ని జరుపుకునే వాడా? అని ఆమె ప్రశ్నిస్తున్నారు.



సూసైడ్ చేసుకోవాలన్నదే అతడి ఆలోచన అయితే.. అతడి తండ్రి ఇచ్చిన గిఫ్టులను ఎందుకు తీసుకుంటాడు? ఓపెన్ ఏఐకు వ్యతిరేకంగా నా కొడుకు దగ్గర ఆధారాలు ఉన్నాయన్న ఆమె.. "అందుకే దాడి చేసి చంపారు. నా కొడుకు చనిపోయిన తర్వాత కొన్ని డాక్యుమెంట్లు కనిపించటం లేదు. చాట్ జీపీటీ రూపకర్తలు విచారణపై వారి ప్రభావాన్ని చూపారు. ఈ విషయం గురించి తెలిసిన స్థానికుల్ని తమ వైపు ఉంచుకున్నారు. నిజం చెప్పటానికి ఎవరూ ముందుకు రావటం లేదు. లాయర్లు సైతం దీనని ఆత్మహత్యగా చెబుతున్నారు. కేవలం పద్నాలుగు నిమిషాల వ్యవధిలోనే నా కొడుకు మరణాన్ని ఆత్మహత్యగా అధికారు తేల్చారు" అంటూ ఆమె చెబుతున్న మాటలు ఇప్పుడు సంచలనంగా మారాయి.తన ఇంటర్వ్యూ పోస్టును ఎలాన్ మస్క్ ఎక్స్ లోనూ పోస్టు చేశారు. దీనికి స్పందించిన ఆయన.. దీన్నో తీవ్రమైన అంశంగా పేర్కొన్నారు. గత ఏడాది నవంబరు 26న బాలాజీ మరణించాడు. శాన్ ఫ్రాన్సిస్కోలోని తన అపార్టుమెంట్లో చోటు చేసుకున్న అతడి మరణం.. ఆలస్యంగా వెలుగు చూసింది. ప్రాథమిక విచారణ అనంతరం పోలీసులు దీన్ని ఆత్మహత్యగా పేర్కొన్నారు. దీనిపై అతడి తల్లి పూర్ణిమా రావు న్యాయపోరాటానికి దిగారు.తన కొడుకు మరణంపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ప్రైవేటు ఇన్వెస్టిగేటర్ ను నియమించుకొని రెండోసారి పోస్టుమార్టంనిర్వహించారు. ఆ ఫలితాలు పోలీసులు తెలిపిన దానికి భిన్నంగా ఉన్నట్లు ఇటీవల వెల్లడించారు. అపార్టుమెంట్ లో వస్తువుల్ని ఎవరో దోచుకున్నట్లుగా ఉందని.. బాత్రూంలో ఘర్షణ పడిన ఆనవాళ్లు ఉన్నాయని.. రక్తపు మరకలు కన్పించినట్లుగా పేర్కొన్న ఆమె.. 'ఎవరో కొట్టి ఉంటారని అనిపిస్తోంది. ఈ ఘోరమైన హత్యను అధికారులు ఆత్మహత్యగా చెబుతున్నారు. దీనిపై ఎఫ్ బీఐతో దర్యాప్తు జరిపించాలి" అని పూర్ణిమా రావు కోరగా.. ఈ వ్యాఖ్యల పోస్టుపై ఎలాన్ మస్క్ స్పందిస్తూ.. ఆత్మహత్యగా అని పించట్లేదంటూ పేర్కొన్నారు. ఇప్పుడీ వ్యవహారం కొత్త దుమారంగా మారింది.

# కొల్లేరు ఆక్రమణలపై సుప్రీం సీరియస్.. ఉక్కుపాదంతో అణిచేయండి



**న్యూఢిల్లీ:** తాజా జారీ చేసిన ఉత్తర్వులు మత్స్యకారుల జీవనోపాధికి అడ్డంకులు కల్పించవని.. వారికి అవగాహన కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేయాలని.. కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని పేర్కొన్నారు.కొల్లేరు ఆక్రమణలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. సహజ నీటి ప్రవాహాన్ని అడ్డుకొని నిర్మించిన చేపల చెరువుల సంగతి తేల్చాలని స్పష్టం చేసింది. అంతేకాదు.. కొల్లేరు సరిహద్దులను గుర్తించి అక్షాంశాలు.. రేఖాంశాలు ఖరారు చేయాలని ఆదేశించింది. నిర్దిష్ట గడువు లోపు కొల్లేరులోని వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో ఉన్న చిన్న.. పెద్ద చేపల చెరువులను నిర్దిష్ట గడువులోపు ధ్వంసం చేయాలని.. వంద ఎకరాలకు పైబడి విస్తీర్ణంలో ఉన్న చెరువులను పదిహేను రోజుల్లోపు.. మిగిలిన చెరువులను 2006 మే 31లోపు తొలగించాలని నివేదిక ఇచ్చినప్పటికి ఇప్పటివరకు అమలు చేయలేదు.చేపల చెరువుల్ని ధ్వంసం చేయాలని 2006 ఏప్రిల్ 20 నుంచే మొదలు పెట్టాలని 2006 ఏప్రిల్ పదిన సుప్రీం చెప్పినా.. ఇప్పటివరకు అమలు చేసింది లేదు. సుప్రీం ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం అమలు చేయని అంశంపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలన్న పిటిషన్ జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సమాచారం ప్రకారం కొల్లేరు వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో 15,339 ఎకరాలు వివిధ వ్యక్తుల నియంత్రణలో ఉన్నట్లుగా అమికస్ క్యూరీ తెలిపారు. 6,908.48 హెక్టార్లలో ఆక్వాకల్చర్ ఉంది. ప్రస్తుతం కోర్టు ముందు ఉంచిన సమాచారం ప్రకారం చెరువుగట్ల నిర్మాణం వల్ల సరస్సులో సహజనీటి ప్రవాహానికి అడ్డంకులు ఎదురవుత ున్నాయి. కలెక్టర్ అనుమతులతోనే భారీగా పెట్టుబడులుపెట్టి చేపల చెరువులు ఏర్పాటు చేసుకన్న వారి ప్రయోజనాల్ని రక్షించాలన్న వినతిని కోర్టు నో చెప్పింది.డిసెంబరు 11న సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం మూడు నెలల్లోపు రాష్ట్ర ప్రభుత్వం కచ్చితమైన డిజిటల్ మ్యాప్ లతో చిత్తడి నేలల సరిహద్దులను క్షేత్రస్థాయిలో ఖరారు చేయాల్సి ఉంటుంది. ఆక్రమణలను తొలగించటానికి ఎలాంటి చర్యలు తీసుకున్నదీ చెప్పాలన్నారు. చిత్తడి నేతల్ని సరిగా సంరక్షించటం లేదని కోర్టుకు సమర్పించిన ఫోటోల ద్వారా తెలుస్తుందన్న సుప్రీం.. ఈ ఇష్యూను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని పేర్కొంది. అంతేకాదు.. ఈ మొత్తం ఇష్యూలో అధఇకారుల కుమ్మక్కును కొట్టిపారేయలేమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి వ్యాఖ్యానించారు.కొల్లేరు సంరక్షణ కోసం 2006ఏప్రిల్ 10న సుప్రీంకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను ఉల్లంఘిస్తున్న ప్రభుత్వ అధికారులపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కాకినాడకు చెందిన కె.మృత్యుంజయరావు గత ఏడాది డిసెంబరు ఒకటిన నాటి సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ను ప్రతివాదిగా చేరుస్తూ దాఖలు చేసిన పిటిషన్ ను గురువారం సుప్రీంకోర్టు ధర్మాసనం తాజా ఉత్తర్వులను జారీచేసింది. ఈ ధర్మాసనంలో జస్టిస్ బీఆర్ గవాయి.. జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్.. జస్టిస్ కె.వినోద్ చంద్రన్ లు ఉన్నారు. తాజా జారీ చేసిన ఉత్తర్వులు మత్స్యకారుల జీవనోపాధికి అడ్డంకులు కల్పించవని.. వారికి అవగాహన కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేయాలని.. కోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని పేర్కొన్నారు.

## బెంగళూరు ఎయిర్ పోర్టులో ఖరీదైన వాచీల్నిదర్జాగా కొట్టేశాడు

**బెంగళూరు :**బ్రెజిల్ కు చెందిన 34 ఏళ్ల ఒక విదేశీ ప్రయాణికుడు.. తన స్వదేశానికి వెళ్లేందుకు బెంగళూరు కెంపగౌడ అంతర్జాతీయ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు.బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రమయంలో ఒక విదేశీ దొంగ ప్రదర్శించిన చేతివాటం షాకింగ్ గా మారింది. ఖరీదైన వాచీలను ఇట్టే కొట్టేసిన ఈ ఘనుడు.. సదరు షాపులోని వ్యక్తికి.. 'మీరు నన్నెప్పటికి మర్చిపోలేరంటూ' వ్యాఖ్యానించి వెళ్లిపోయాడు. అయితే.. అతడి మాటల్లోని అసలు అర్థం నాలుగురోజులకు కానీ అర్థం కాని పరిస్థితి. షాకింగ్ గా మారిన ఈ ఉదంతంలోకి వెళితే.. సదరు విదేశీ దొంగ చేతివాటం టాలెంట్ ఎంతన్నది అర్థమవుతుంది.బ్రెజిల్ కు చెందిన 34 ఏళ్ల ఒక విదేశీ ప్రయాణికుడు.. తన స్వదేశానికి వెళ్లేందుకు బెంగళూరు కెంపగౌడ అంతర్జాతీయ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఎయిర్ పోర్టులోని ఒక లగ్జరీ వాచ్ దుకాణానికి వెళ్లాడు. అక్కడి సేల్స్ మెన్ అతడికి వాచీలను చూపించాడు. ఈ క్రమంలో ఒక వాచ్ ను కొనుగోలు చేశాడు. మరిన్ని వాచ్ లను



చూపించాలని కోరాడు. ఆ పనిలో సేల్స్ పర్సన్ మునిగిపోయిన సమయంలో రూ.94 వేలకు పైనే విలువైన ఒక ఫ్రెడ్రిక్ కాన్ స్టాంట్ వాచ్ ను కొట్టేశాడు.

గంట పాటు అక్కడే ఉండి మరో మూడు ఖరీదైన వాచ్ లను కొనుగోలు చేశాడు. తన ప్లాన్ లో భాగంగా తన పాస్ పోర్టు.. బోర్డింగ్ పాస్ లను షాప్ కౌంటర్ వద్ద వదిలేసి.. బయటకు వచ్చాడు. తర్వాత తాను హడావుడిలో తన పాస్ పోర్టు.. బోర్డింగ్ పాస్ లను మర్చిపోయినట్లుగా పేర్కొంటూ కౌంటర్ వద్దకు వచ్చి.. చేతి వాటాన్ని ప్రదర్శించి రూ.2.4 లక్షల విలువైన వాచ్ ను కొట్టేశాడు.

తిరిగి వెళ్లే టైంలో.. తనను ఎప్పటికి మర్చిపోలేరని.. బెస్టు ఫారిన్ కస్టమర్లలో తాను ఒకడిగా ఎప్పటికి మిగిలిపోతానంటూ అక్కడి సిబ్బందికి మాటలు చెప్పేసి.. చల్లగా జారుకున్నాడు. ఈ ఉదంతం జరిగిన రెండు రోజులకు షోరూంలో స్టాక్ ఆడిట్ జరిగింది. ఈ క్రమంలో ఖరీదైన వాచీలు కనిపించకుండా పోయిన విషయాన్ని గుర్తించారు. వెంటనే.. సీసీ కెమేరా ఫుటేజ్ ను పరిశీలించగా.. బ్రెజిల్ ప్రయాణికుడి ఘనకార్యం బయటకు వచ్చింది. దీంతో.. షాప్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇచ్చింది. మొత్తంగా చూస్తే.. నిందితుడు రూ.8 లక్షల విలువైన నాలుగు వాచ్ లను కొనగా.. రూ.3.3 లక్షల విలువైన రెండు వాచీలను కొట్టేసినట్లుగా గుర్తించారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరిని గ్రామ సభ ద్వారా పారదర్శకంగా ఎంపిక చేయాలి

**సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ**



**:-మరిపెడ :**కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రవేశపెట్టబోయే రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు నూతన రేషన్ కార్డులు భూమిలేని రైతు కూలీలకు కూలి భరోసా మొదలగు సంక్షేమ పథకాలు జనవరి 26వ తారీఖున ప్రారంభమయ్య పథకాలన్నిటికీ గ్రామ సభలో అధికారులు పారదర్శకత పాటించి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని అధికారులకు అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సహకరించాలని పార్టీలకు అతీతంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారుల జాబితాలను గ్రామసభలో పారదర్శకత పాటించి అర్హులైన ప్రతివారికి ఎంపిక చేయాలని అదేవిధంగా వాన కాలంలో రైతు భరోసా ఆగి నందుకు దానిని కూడా కలిపి ఏకకాలంలో రెండు పంటల రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేయాలి ఇందిరమ్మ ఇండ్లను గ్రామ సభ ద్వారా అధికారులు రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలి భూమిలేని కూలీలకు ఇచ్చే భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనిని 20 రోజులు కనీసం చేయని వారిని కూడా ఈ పథకంలో లబ్ధి దారులుగా చేకూర్చి వారికి ఈ పథకాన్ని కూడా వర్తింప చేయాలి నూతన రేషన్ కార్డులను ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న కొంతమందికి పేర్లు నూతన రేషన్ కార్డులలో జాబితాలో రాలేదు వాటిని కూడా అధికారులు పున పరిశీలించి అందరి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంజూరు అయ్యే విధంగా చూడాలని కోరడం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న ఏఐటీయూసీ నాయకులు నారాయణ అంజి మొదలగువారు తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే డా" భూక్యా మురళి నాయక్ మెడికల్ కాలేజ్ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు

**అధికారులతో చర్చించి పనుల పురోగతి పై చర్చించిన ఎమ్మెల్యే**



**:-మహబూబాబాద్ :**మహ బూబాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న మెడికల్ కాలేజ్ నిర్మాణం పూర్తి గా వాడకంలోకి రాకపో వడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళి నాయక్ ఈ రోజు మెడికల్ కళాశాలను సందర్శించిడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, కాం ట్రాక్టర్ల ను ఉద్దేశించి మాట్లాడారు.ఎంతో కష్టపడి చదివితే మెడికల్ కాలేజ్ లో సిటు లభిస్తుందని,అంతేకాకుండా ఎంతోమంది ప్రాణాలు కాపాడాలని వాళ్ళు వైద్య విద్యను ఎంపిక చేసుకొని చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందులు కావొద్దు అని అన్ని విధాలుగా వారికి సౌకర్యాలు కల్పించాలని అన్నారు.వైద్య విద్య పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.అంతేకాకుండా వీలైనంత త్వరగా మెడికల్ కళాశాల,మరియు మెడికల్ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని పనులు వేగవంతం చేసి మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మెడికల్ కలశాల ప్రిన్సిపాల్ ,మరియు.ఆర్ అండ్ బి అధికారులు కళాశాల యాజమాన్యం కాంట్రాక్టర్ లు సంభందిత అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా పోలీస్ ఎస్పీ కార్యాలయంలో మెగా మెడికల్ క్యాంప్ సంబంధిచిన పోస్టర్ ను ఆవిష్కరించిన



**మహబూబాబాద్ :**మహబూ బాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీస్ నెత్రుత్వంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 9:00 లకు గంగారం మండలం బాలికల ఆశ్రమ పాఠశాల నందు గిరిజన ప్రాంతాల ప్రజలకు అత్యోత్తమ మెరుగైన వైద్య సేవలు అందించుటకై నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంప్ సంబంధిచిన పోస్టర్ ను ఈరోజు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.19.01.2025. ఆదివారం రోజున గంగారం మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలయందు మెగా మెడికల్ క్యాంప్ ఏర్పర్చి అనుభవగ్యూలైన గుండె, కంటి, చెవి ముక్కు, చర్మ మరియు వైద్యనిపుణులచే వైద్యం మరియు మందులు అందించడం జరిగితుంది అన్నారు.గంగారం, కొత్తగూడ, గూడూరు మరియు పరిసర ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరు అని కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి, గూడూరు సీఐ బాబురావు, టౌన్ సీఐ దేవేంద, రూరల్ సీఐ సర్వయ్య, బయ్యారం సీఐ రవి, మరిపెడ సీఐ రాజకుమార్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు.ప్రజా సేవకులు



**మల్యాల అర్టికల్చర్ ను సందర్శించి, సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ ప్రభుత్వ అధికారులు అంటే ప్రజలకు సేవకులు అని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు**

**మహబూబాబాద్ :**మహబూబాబాద్ జిల్లా మాల్యాల ఆర్టికల్చర్ ను సంద ర్శించి, సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్.

ఆర్టికల్చర లఉద్యోగులు ,శాస్త్రవేత్తలు ప్రజలు అందుబాటులో ఉండాలన్నారు.ప్రజలను ఇబ్బ ందులకు గురి చేస్తే చర్యలు తప్పవని అన్నారు.కేవీకే లో పరిశోధన లు చేసిన కొత్త రకం వంగ డాలను స్థానిక రైతులకు ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండా రైతులు హార్టికల్చర్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు అధికారులు సరిగా స్పందించక పోతే నేరుగా నా దృష్టికి తీసుకు రండి నేను నేరుగా వస్తా అన్నారు.పంట పొలాల్లో రైతులు అధిక మొత్తంలో పురుగుల మందులు చల్లడం వలన భూసారం తగ్గి పంట దిగుబడులు కూడా తక్కువగా వస్తాయి కావున పరిశోధకులు చూపించిన విధంగా మీరు పాటించండి పంట దిగుబడులు పెంచుకోవాలి సూచించారు.ఈ కార్యక్రమంలో పరిశోధన అధికారులు ,జిల్లా నాయకులు,గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అతిధి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం




**మద్దూరు, (జనవరి 17) :** మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యాపకులుగా హిస్టరీ, పొలిటికల్ సైన్స్,బోటనీ, జువాలజి మరియు కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులకు పీ.జీ లో కనీసం 55% మార్కులు ( ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 50% మార్కులు)కలిగి ఉండి పీ హెచ్ డి, నెట్,ఎస్ ఎల్ ఈ టి, ఎస్ ఇ టి కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులకు అటెస్టెడ్ కాపీలను జతపరిచి జనవరి 21 వరకు కళాశాలలో అందించాలని తెలిపారు.

## చాంబర్ ఆఫ్ కామర్స్ లో రోడ్డు భద్రత వారోత్సవాల్లో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**



**:-తొర్రూర్ :**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ లో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్విచక్ర వాహనదా రులకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొన్నారు.రోడ్డు భద్రతపై ప్రజల అవగాహన పెంచేందుకు, ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగింది. శాసనసభ్యురాలు స్వయంగా హెల్మెట్లు అందజేస్తూ, వాహనదారులకు రక్షణా అవసరాన్ని వివరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ. రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. ద్విచక్ర వాహనదారుల ప్రమాదాలను తగ్గించడానికి హెల్మెట్ ధరించడం కీలకమని సూచించారు.ప్రజల ప్రాణాలను కాపాడే చర్యల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ తీసుకున్న ఈ మంచి ప్రయత్నాన్ని వారు అభినందించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతపై చిన్న ప్రదర్శనలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక పోలీసు అధికారులు, రోడ్డు భద్రతా నిపుణులు పాల్గొని, వాహనదారులకు కీలక సూచనలు అందించారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు, రోడ్డు భద్రతా అధికారులు, యువత, మరియు పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు..ఈ కార్యక్రమం ద్వారా వందలాది హెల్మెట్లు పంపిణీ చేయబడి, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెరిగేలా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమం రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించే సంస్కృతిని ప్రజల్లో పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించింది.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గంగరబోయిన రఘు తన మన బేధం లేదు పక్క జిల్లాలోను సేవా కార్యక్రమాలు



**సహాయం చేయడమే నా లక్ష్యం ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటా**

**:-జనగాం :**జనగామ జిల్లా జనగామ మండలం చిటకోడూరు గ్రామానికి చెందిన సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతునికి భార్య ఇద్దరు పిల్లలున్నారు కాగా వారి దీనస్థితినీ దిన దిన గండంగా మారడంతో విషయం తెలుసుకున్న కురవి కి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు ఇన్స్టాగ్రాం రఘు తన ఫాలోవర్స్ తిరుపతిలో
ఉండే సుధీర్ కి విషయం వివరించగా అతను స్పందించి వెంటనే రఘుకు అక్షరాల ఐదు వేల రూపాయలు పంపించి ఆ కుటుంబానికి,పిల్లలకు తండ్రి లేని లోటు మనం తీర్చలేము మన వంతు సహాయంగా అవసర నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# రాయపర్తి మండల బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయలు చేసిన ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**:-రాయపర్తి :**పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో బాధిత మృతుల కుటుంబాలను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందిస్తూ, వారికి చేయూతగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు మండల ప్రముఖులు, పార్టీ సీనియర్ నాయకులు, యువత నాయకులు, మహిళా నాయ కులు తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు మరియు మద్దతు అందించేందుకు వారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

## ప్రభుత్వ పథకాల అమలుకై ఇంటింటి సర్వే



**/ మద్దూరు, (జనవరి 17) :**ఈనెల 26 నుండి ప్రారంభం కానున్న ఇంది రమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ కొరకు శుక్రవారం మద్దూరు ఎంపీడీవో, ఎంపీవో మద్దూరు మండల కేంద్రంతో పాటు దోరెపల్లి గ్రామంలో దరఖాస్తుదారుల ఇంటిదగ్గరకు వెల్లి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఇంటికి వెల్లి పరిశీలించి అర్హులను గుర్తిస్తున్నామని అన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్ పంపిణి



**మద్దూరు, (జనవరి 17) :** మద్దూరు మండల కేంద్రం లోని ఖుర్షీద బేగం భర్త మహమ్మద్ గౌస్ కు శుక్రవారం 85000 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును మైనార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా మైనారిటీ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ రహీం, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ నాయకులు హుసేన్,సలాం, బారి, అహేమద్,రావుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్,పాలకమండలి సభ్యుల

**ప్రమాణ స్వకారోత్సవానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**షాద్ నగర్ జనవరి17:**శుక్రవారం గుడిమల్కపూర్ మార్కెట్ యార్డు నందు నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే మాట్లా డుతూ.నాలుగు సంవత్సరాల తరువాత పాలక మండలిని నియమించడమే కాకుండా చైర్మన్, వైస్ చైర్మన్ గా బీసీ బిడ్డలను నియమించడం హర్షించదగ్గ విషయం అని పేర్కొన్నారు. మార్కెట్ కు వచ్చే పేద రైతులకు మార్కెట్ కమిటీ సొంత లాభాలతో మధ్యాహ్నం భోజనం కల్పించే అవకాశాలను పరిశీ లించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్,శాసన మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య, మక్తల్ శాసన సభ్యులు వాకాటి శ్రీహరి,లైబ్రరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం లో భూకంపం హెచ్చరిక కంట్రోల్ రూమ్ ఎర్పాటు చేయాలీ.: డా సంతోష్ కుమార్



**మండలం తాడ్వాయి జిల్లా ములుగు తేదీ, 17/01/2025 శుక్రవారం :**
17.1.2025 శుక్రవారం రోజున తాడవాయి మండల కేంద్రము లో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశం లో ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు డా సంతోష్ కుమార్ గారూ మాట్లాడుతూ ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్రం లొ ప్రత్యేకమైన జిల్ల ఈ జిల్లాలో అనేక రకాలుగా ఖనిజ వనరులు పుష్కలంగా ఉన్నాయి ఇక్కడ అబివృద్ధి పేరిట అనేక ద్యములు గోదావరి నది మీదా నిర్మాణం చేయూడం, దేవాదుల, సమ్మక్క, మేడిగడ్డ బ్యరేజి నిర్మాణం తొ నీటి వొత్తిడి ద్వారా భూమి కన్పించడం 6 నెలలో రెండు సార్లు రావడం జరిగిందీ అనేక రూక్ష సంపద వినాశనం జరిగిందీ ఇట్టి ప్రాంతం లో అనేక అక్రమ వలసల ద్వారా అడివి నీ నాశనం చేస్తూ భూమికీ హాని చేయడం, వనరుల విద్వాసం తొ మేడారం ప్రాంతం లొ భూకంపాలు సంబవేస్తున్నవి కనుక ప్రభుత్వము వెంటనే స్పందించి ఏటూరునాగారం లొ భూకంపాల నీవరణ మరియు ముందస్తు జాగ్రత్తలు అవగాహన కొరకు ఇట్టి ప్రాంతం లొ ప్రజల అప్రమత్తం చేయడం కోసం భూకంపాల కంట్రొల్ రూమ్ ఎర్పాటు చేయాలీ ఆని ప్రభుత్వం ని కోరుతునాము. అదేవిధంగా వనరులు దోపిడీ అరికట్టాలి, అక్రమ వలసలను నిరోధించాలి, అడవులను రక్షించాలి ఆని కోరుతున్నాను డా సంతోష్ కుమార్ ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్ల అధ్యక్షులు

# టాటా ఏఐఏ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జయప్రదం

**విజేతలకు బహుమతుల ప్రధానం**





**భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని 28 వ వార్డు రామాటాకీస్ ఏరియాలో టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో జరిగిన మహిళలకు ముగ్గుల పోటీలు విజయవంతమయ్యాయి. పోటీల తీరును టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ లైఫ్ ప్లానర్ ఆయుష్ యోగ ఇన్స్టక్టర్ కైరో ప్రాక్టర్ బుద్దిస్ట్ సొసైటీ అఫ్ ఇండియా జిల్లా ప్రెసిడెంట్ కమల రాణి కొచ్చెర్ల, ప్రముఖ యోగ గురువు గుమలాపురం సత్యనారాయణ పర్యవేక్షించడం జరిగింది. ముగ్గుల పోటీల వల్ల రామ టాకీస్ ప్రాంతమంతా సందడిగా మారింది. ఇందులో గెలుపొందిన విజేతలకు టాటా ఏఐఏ కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ సతీష్ జక్కుల బహుమతులను ఇవ్వడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడారు. ముగ్గుల పోటీల వల్ల మహిళలలో టాలెంట్ బయట పడుతుందని పేర్కొన్నారు. పోటీల ద్వారానే వారి ప్రతిభ అందరికీ కనబడుతుందని వివరించారు. పోటీలలో పాల్గొంటే ఆనందంతో పాటు ఆరోగ్యం సైతం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# మందుల ఉమా భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు

**మరిపెడ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు**



**:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ ఎంపీడీఓ కార్యాలయంలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగిని మందుల ఉమా అనారోగ్యం తో మరణించడం ఇట్టి విషయంతెలుసుకొని ఆమె భౌతికాయానికి పూలమాలసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మరిపెడ మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ మాజీ కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ అఫ్జల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోర గంగయ్య సయ్యద్ సర్వర్, అచ్చ శ్రీనివాస్ సయ్యద్ సాలిక్, ఎడెల్లి అఖిల్, కొర్ని సురేష్ మరియు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారికి అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం - మినీ వ్యాన్, బస్సు ఢీకొని 9 మంది దుర్మరణం

**పుణే,జనవరి17:** పుణే-నాసిక్ హైవేపై మినీ వ్యాన్, బస్సు ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 9 మంది మరణించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు నారాయణగావ్‌లో ఈ ప్రమాదం జరిగింది. జున్నార్ గ్రామాల నుండి ప్రజలను తీసుకెళ్తున్న వ్యాన్ ప్రమాదానికి గురైంది. ట్రక్కు వెనుక భాగాన్ని ఢీకొట్టిన మినీ వ్యాన్ నియంత్రణ కోల్పోయి రోడ్డు పక్కన ఆగి ఉన్న బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్ పూర్తిగా ధ్వంసమైంది. వ్యాన్ ప్రయాణికులతో నారాయణగావ్‌కు వెళుతోంది. బ్రేక్‌డౌన్ కారణంగా బస్సును హైవే పక్కన నిలిపివేశారు.

## దేశ స్వాతంత్రాన్ని గుర్తించకపోవడం ఆర్ఎస్ఎస్ అవివేకం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మోహన్ భగవత్ దిష్టిబొమ్మ ఊరేగింపు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17** :కొత్తగూడెం ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్ వ్యాఖ్యలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో మోహన్ భగవత్ దిష్టిబొమ్మను ఊరేగించి నిరసన చేపట్టారు. భారత దేశానికి 'నిజమైన స్వాతంత్ర్యం' అయోధ్యలో రామ మందిరం ప్రారంభమైన రోజే వచ్చిందన్న భగవత్ వ్యాఖ్యలు దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసి ప్రాణాలు వదిలిన సమరయోధులను కించపరిచే విధంగా ఉన్నాయని తక్షణమే తన వ్యాఖ్యలు ఉపసంహారించుకుని దేశానికి క్షమాపణ చెప్పాలన్నారు. లేకుంటే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన్ని దేశంలో తిరగనివ్వమని హెచ్చరించారు. స్వాతంత్ర సమరంలో పోరాటం చేయని ఆర్ఎస్ఎస్ వాళ్లకు చరిత్ర తెలియకపోతే గత కొన్ని సంవత్సరాలుగా ఆగస్టు 15 నాడు ఎర్రకోటపై జాతీయ జెండా ఎగరేసేస్తున్న వాళ్ళ నాయకుడు, ప్రధానమంత్రి మోడీ ని అడిగి తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో పోరాటలు చేసి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిందని, దీన్ని ప్రపంచం గుర్తించిందని కానీ ఆర్ఎస్ఎస్ గుర్తించకాపోడం వాళ్ళ అవివేకానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాల సత్యనారాయణ రెడ్డి, జిల్లా జనరల్ సక్రెటరీలు గులాం మతిన్, కుంచం వెంకటేష్, పల్లి ప్రణయ్, తాటి పవన్, కసనబోయిన రామూర్తి, (రాము) కొత్తగూడెం టౌన్ ప్రేసిడెంట్ మద్దెల జయ సూర్య, చుంచుపల్లి మండలం ప్రేసిడెంట్ అంతడుపుల శివ కుమార్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ అల్లెపు రాజు, సాయి ప్రకాష్, పాల్వంచ రూరల్ ప్రెసిడెంట్ మెలిగ మహేష్, లక్ష్మిదేవిపల్లి మండలం సెక్రటరీ జీడీ మహేష్, అశ్వారావుపేట అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాహుల్, నవీన్, సందీప్ మాలోత్ విఘ్నేష్ నాయక్, షేక్ షఫీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వార్త తరంగాలు క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్టీవో



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17** :కొత్తగూడెంలో వార్త తరంగాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రత్నకుమార్ ఆధ్వర్యంలో వార్తా తరంగాలు జాతీయ దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన మో టార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఇంచార్జ్ ఆర్టీవో వెంకటరమణ.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ ప్రతినిత్యం ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని చేరవేస్తూ మునుముందు రోజులలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా వార్తా తరంగాలు సిబ్బంది కి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వార్త తరంగాలు 25 సంవత్సరమును పురస్కరించుకొని సిల్వర్ జూబ్లీ మెమొంటు ను అందజేసిన స్టాఫ్ రిపోర్టర్ రత్నకుమార్.

## జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిని సన్మానించిన కోరుట్ల బిజెపి నాయకులు



**కోరుట్ల , జనవరి 17:** జాతీయ పసుపు బోర్డు మొదటి చైర్ పర్సన్ గా నియమితులైన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ పల్లె గంగారెడ్డి ని గౌరవపూర్వకంగా కలిసి సన్మానించిన కోరుట్ల పట్టణ బీజేపీ నాయకులు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డా" యాదగిరి బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేని మహేష్, పట్టణ మాజీ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్ పాల్గొన్నారు.

## చేనేత పద్మ సమైక్య' పట్టణ అధ్యక్షులుగా కటుకం గణేష్ నియామకం



**కోరుట్ల , జనవరి 17:**'చేనేత పద్మ సమైక్య' కోరుట్ల పట్టణ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన కటుకం గణేష్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొండా రాం మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి రాంపల్లి బాలరాజు శుక్రవారం కటుకం గణేష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంటం ఉదయ్ కుమార్ నేత, కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి గజ్జెల్లి గణేష్, కోరుట్ల మండల అధ్యక్షులు గుండేటి సంతోష్ పాల్గొన్నారు.

## భద్రాచలం ఆర్ డి ఓ కార్యాలయంలో సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న ఎల్ టి ఆర్ కేసులను తక్షణమే పరిస్కారం చేయాలని

**ఆదివాసీ సేన డిమాండ్**

**ఆదివాసీ సేన కోర్స నరేశ్ అధ్యక్షత న జరిగిన సమావేశంలో రాష్ట్ర నాయకులు యలకం రామకృష్ణ కలిసి పాల్గొన్నారు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17** :భద్రాచలం ఆర్ డి ఓ కి వినతిపత్రం అందజేసి ఏజెన్సీ ప్రాంతంలో బూర్గంపాడు భద్రాచలం, దుమ్ముగూడెం చర్ల పెండింగ్ లో ఉన్న ఎల్ టి ఆర్ కేసులను పరిష్కరించాలని ఏజెన్సీ చట్టాలను కాపాడాలని ఈ



సందర్భంగా కోరారు.అలాగే భూ బదలాయింపు నిరోధక చట్టం ఎల్ టి ఆర్/1959,సవరణ చట్టం 1/1970,1349 ఎఫ్ పసలీలను అనుసరించి ఆదివాసీలుకు ప్రత్యేక అభివృద్ధి సంరక్షణ నిమి6భారత రాజ్యాంగంలోని అధికరణ 244 ప్రకారం 5 వ షెడ్యూల్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని 5వ షెడ్యూల్నే రాజ్యాంగంలో మరో రాజ్యాంగంగా అభివర్ణిస్తూ ఆదివాసీల గూడెలను 5 వ షెడ్యూల్ ప్రాంతాలని లేదా ఏజెన్సీ ప్రాంతాలని పేర్కొన్నారు ఈ ప్రాంతంలో ప్రత్యేక చట్టాలు అమలు ఉన్నాయి అని భారత రాష్ట్రపతి లేదా రాష్ట్ర గవర్నర్ ఆమోదిస్తే తప్ప ఇతర చట్టాలు ఈ ప్రాంతంలో అమలు కావు ఆదివాసీలకు శాంతి, సూపరి పరిపాలన అందించేందుకు ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసేందుకు అధికారాలు ఇవ్వడం జరిగిందని దీని ఫలితంగా ఏజెన్సీ ప్రాంతంలో కి గోరిజనేతరుల దోపిడీని మరియు అక్రమ వలసలను అరికట్టేందుకు అనేక చట్టాలను రూపొందించడం జరిగింది. కానీ నేడు ప్రభుత్వ భూములను 1/70 చట్టం నిబంధనలకు విరుద్ధంగా గోరిజనేతరులు ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించి అక్రమ కట్టడాలు మరియు బహుళ అంతస్థులు నిర్మిస్తూ,నివసిస్తూ వడ్డీ వ్యాపారాలు చేసుకుంటున్నారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర వలస వాదులను ప్రోత్సాహిస్తూ 5 షెడ్యూల్ ప్రాంతం చట్టాలను అన్యాక్రాంతం దురాక్రమణ చేయడం ప్రత్యేక నిబంధనలకు ఉల్లంఘన చేయడం వలన స్థానిక ఆదివాసీలు మరియు ప్రభుత్వంకు నష్టం కల్పిస్తున్నారు షెడ్యూల్ ప్రాంతంలో మైదాన ప్రాంత గిరిజనేతర అక్రమ వలసలు పెరిగిపోయి గిరిజనుల సాంస్కృతి సంప్రదాయలు ఆచార వ్యవహారాలు స్వేచ్ఛ జీవన విధానానికి తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉన్నందున వలస గిరిజనేతరుల పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటూ సత్వరమే వారిపై ఎల్ టి ఆర్ కేసులు మరియు క్రిమినల్ కేసులు నమోదు చేసి గిరిజనేతరులు ఆక్రమించిన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా మానవహక్కుల సంఘము అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ న్యాయవాదీ లీగల్ అడ్వైజర్ కారం రమేష్,చందా హనుమంతరావు లీగల్ అడ్వైజర్ పాల్గొన్నారు.

# జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబలైజేషన్ కార్యక్రమం ప్రారంభం

**పోలీస్ శాఖలో విధులను నిర్వర్తించే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వాన్ని కలిగి ఉండాలి డిఎస్పీ రెహమాన్**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17** :హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబైలైజేషన్ పరేడ్ కార్యక్రమం ప్రారంభమయ్యింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్య ంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పాల్గొన్నారు. శుక్రవారం నుండి 15 రోజుల పాటు జరిగే ఈ మొబలైజేషన్ కార్యక్రమంలో పోలీసు శాఖలో కాలానుగుణంగా అనుసరిస్తున్న శిక్షణను ఏఆర్ సిబ్బందికి అందించనున్నారు.పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయతమైన విధులను క్రమశిక్షణతో నిర్వర్తిం చగలుగుతారని డిఎస్పి రెహమాన్ ఈ సందర్భంగా అన్నారు.పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని అందుకు అనుగుణంగా అందరూ భాధ్యతగా పనిచేయాలని తెలిపారు.రిఫ్రెష్ కోర్స్ లాంటి మొబలైజేషన్ ఆర్మడ్ రిజర్వ్ సిబ్బందికి చాలా కీలకమని అన్నారు.శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండటంతో పాటు శారీరకంగా దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు.పదిహేను రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొని గతంలో శిక్షణలో పొందిన మెళుకువలను నివృత్తి చేసుకుంటూ ఇండోర్,ఔట్డోర్,ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు.నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు.ఈ శిక్షణాకాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్,హెూంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.పి ఆర్ వో

## కొత్తగూడెం ఏజెన్సీ గిరిజన గ్రామాలలో కరెంట్ సౌకర్యం లేని పంట భూములలో బోర్వెల్ వేసుకొని

**ప్రత్యామ్నాయంగా సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుకొని సంవత్సరానికి రెండు పంటలు పండించుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 17** :శుక్రవారం నాడు లక్ష్మీదేవి పల్లి మండలం బొజ్జలగూడెం, లక్ష్మీపురం, బంగారుచలక, గ్రామంలోని రైతులు కరెంటు సౌకర్యం లేకపోవడం వలన సోలార్ ద్వారా బోర్వెల్ పంపు సెట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించుకొని పంటలు పండిస్తున్న వారి పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరెంటు సౌకర్యం లేక చాలామంది రైతులు వర్షాధార పంటలపై ఆధారపడి పంటలు పండించుకుంటున్నారని, చాలా గ్రామాలలో గిరిజనుల పంట పొలాలు నీటి సౌకర్యం లేక బీడు భూములుగా మారిపోతున్నాయని అన్నారు.ఈ గ్రామంలోని రైతులు సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుకొని పంటలు పండించుకోవడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా రైతులను అభినందిస్తూ, ఈ ఆలోచన ఎవరి ద్వారా వచ్చిందని రైతులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం మా గ్రామంలో నీటి సౌకర్యం లేక పంటలు పండించలేక చాలా భూములు బీడు భూములుగా మారిపోయాయని, 2017- 18 సంవత్సరంలో రెడ్ కో సంస్థ వారు గిరిజన రైతులకు ప్రత్యేకంగా సలహాలు, సూచనలు ఇచ్చి సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని ముందుకు రావడంతో గ్రామంలోని రైతుల అందరం కలిసి బోర్ వెల్స్ తవ్వించుకున్నామని, ఈ బోర్వెల్స్ కి సోలార్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో సంవత్సరానికి రెండు పంటలు పండించుకుంటున్నామని, దాదాపు పది ఎకరాల వరకు వివిధ రకాల పంటలు సాగు చేసుకుంటున్నామని అన్నారు. సోలార్ తో పాటు మా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పిస్తే తప్పనిసరిగా పంటలు విరివిగా పండించుకొని మా భూములు సస్యశ్యామలము అయ్యేలా చూసుకుంటామని రైతులు పీవో కి తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, మైనింగ్ ఏ డి ఈ రమేష్, రెడ్కో జిఎం అజయ్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ రఘురామయ్య, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా ఫారెస్ట్ జాయింట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయము భద్రాచలం నుండి జారీ చేయడమైనది

# రోజూ బ్లాక్ కాఫీని సేవిస్తే ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో తెలుసా..?

**హైదరాబాద్:** రోజూ ఉదయాన్నే చాలా మందికి టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. ఉదయం నిద్ర లేవగానే చాలా మంది కాఫీ లేదా టీ తో తమ రోజును ప్రారంభిస్తారు. అలా చేయకపోతే వారికి మనస్కరించదు. ఇక టీ తాగేవారు చాలా మందే ఉంటారు. అలాగే కాఫీ ప్రియులు కూడా చాలా మందే ఉంటారు. అయితే రోజూ బ్లాక్ కాఫీ తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని అంటున్నారు వైద్యులు. బ్లాక్ కాఫీని నేరుగా అలాగే తాగాలి. అందులో చక్కెర కలపకూడదు. రుచి చేదుగా ఉంటుంది. అయినప్పటికీ బ్లాక్ కాఫీని రోజూ సేవించాలి. ముఖ్యంగా ఉదయం ఒక కప్పు, సాయంత్రం ఒక కప్పు బ్లాక్ కాఫీని తాగితే అనేక లాభాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే బ్లాక్ కాఫీని సేవించడం వల్ల ఎలాంటి లాభాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.అధిక బరువు తగ్గుతారు.. బ్లాక్ కాఫీలో కెఫీన్ అధికంగా ఉంటుంది. ఇది ఏకాగ్రతను పెంచుతుంది. మానసికంగా అలర్ట్‌గా ఉండేలా చేస్తుంది. ఏకాగ్రత లేని వారు, దేనిపై కూడా ధ్యాస పెట్టలేకపోతున్నవారు బ్లాక్ కాఫీని తాగితే మంచిది. దీంతో ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. అలాగే బ్లాక్ కాఫీని సేవించడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు



వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. కనుక బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బ్లాక్ కాఫీని ఆహారంలో భాగం చేసుకోవాలి. దీంతో బరువును సులభంగా తగ్గించుకోవచ్చు.గుండె ఆరోగ్యానికి..రోజూ బ్లాక్ కాఫీని సేవించడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. గుండె జబ్బులు వచ్చే రిస్క్ తక్కువగా ఉంటుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కనుక గుండె ఆరోగ్యంగా ఉండాలని అనుకునేవారు రోజూ బ్లాక్ కాఫీని సేవిస్తుండాలి. అలాగే ఈ కాఫీని తాగితే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి మన శరీరానికి హాని చేసే ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. బ్లాక్ కాఫీని సేవిస్తే మన శరీరంలో డోపమైన్ రిలీజ్ అవుతుంది. దీంతో మూడ్ మారుతుంది. డిప్రెషన్, ఆందోళన,రిలాక్స్ అవుతుంది.

## టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా న్యాయవాది బోజరాజు ప్రశాంత్





**హైదరాబాద్ : జనవరి 17,**
కల్వకుర్తి పట్టణానికి చెందిన న్యాయవాది బోజరాజు ప్రశాంత్ ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ ) లీగల్ సెల్, ఆర్టీఐ డిపార్ట్మెంట్ లకు తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. భోజరాజు ప్రశాంత్ సమాచార హక్కు రక్షణ చట్టం- 2005 రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా, ఇతర సంఘాలలో రాష్ట్ర సభ్యుడిగా పనిచేస్తూ విశేష సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ,ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీ చంద్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి , తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కునూరు రంజిత్ గౌడ్ లకు ధన్యవాదాలు తెలుపుతూ, లీగల్ సెల్ సేవలు ప్రతి కార్యకర్తకి అందేలా, గత ప్రభుత్వ హయంలో కాంగ్రెస్ కార్యకర్తల పైన నమోదు అయిన తప్పుడు కేసులు విచారణలో, కార్యకర్తలకి ఎటువంటి న్యాయ సహాయం చేయడంలో అయిన లీగల్ సెల్ ప్రముఖ పాత్ర వహిస్తుందని, కావున ప్రతి కార్యకర్త లీగల్ సెల్ సేవలు వినియోగించు కోగలరని అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పక్క దారి పట్ట కుండా పేద ప్రజల తరుపున అండగా ఉంటూ, ఆర్టీఐ చట్టం గురించి ప్రతి ఒక్కరికి అవగాహన చేస్తూ,మానవ హక్కుల తరపున పోరాటం చేస్తామని న్యాయవాది బోజరాజు ప్రశాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ కునూరు రంజిత్ గౌడ్, రాష్ట్ర లీగల్ సెల్ కమిటీ సభ్యులు అనిల్ గౌడ్, సంతోష్ ,నిరంజన్ , వంగల కర్ణ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులోకి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానం



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు, జనవరి 17,**రైతులకు పంటలలో ఆశించే చీడ పీడల విషయ పరిజ్ఞానాన్ని తెలుసుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వ ఎన్ పి ఎస్ ఎస్, రాష్ట్ర ప్రభుత్వ ఏపీ ఎస్ ఎస్ లను ఆవిష్కరించిందని చరవాణి ఈ యాప్ లను డౌన్లోడ్ చేసుకుని పంటపై ఆశించిన చీడపీడల పురుగుల ఫోటోలను తీసి పంపించి రైతుల వివరాలను నమోదు చేసిన వెంటనే సంబంధిత చరవాణి కి నివారణ చర్యలు మెసేజ్ రూపంలో కనిపిస్తున్నాయని వ్యవసాయ అధికారి కే .తిరుపతి రావు తెలిపారు పెద్ద చీపురు వలస కర్రివలస పంటలను పరిశీలించిన అనంతరం రైతుల మొబైల్ యాప్ ద్వారా తెలుసుకునే శిక్షణను ఇచ్చారు వరి పంట నారుమడులలో అగ్గి తెగులు ఆకుమచ్చ తెగులు ఆశించి ఉన్నాయని ఫోటోలు తీసి పంపించిన వెంటనే అజాక్సిస్ట్రోబిన్ మందును పిచికారి చేయవలసిందిగా మెసేజ్ వచ్చిందని తెలిపారు ప్రస్తుతం ఉదయం పూట పొగ మంచు పడుతూ పగలు రాత్రి ఉష్ణోగ్రతలలో తేడాలు అధికంగా ఉండడం వలన వరి నారుమడులలో అగ్గి తెగులు ఆశించిందని రైతుల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు అధిక నత్రజని వాడినట్లయితే ఆకుమచ్చ తెగులు ఆశిస్తుందని కావున విచక్షణారహితంగా రసాయన ఎరువులు వాడొద్దని తెలిపారు. ఇనుము దాతు లోపం వలన నారుమడులు తెల్లగా మారినట్లయితే వెంటనే నీరు పెట్టడం ద్వారా భూమిలో ఉన్న ఇనుము ధాతువును పంటకు అందించే రూపంలోనికి మార్చడం ద్వారా ఇనుము లోపాన్ని నివారించవచ్చని ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు వినోద్ కుమార్ , మోహనకృష్ణ పాల్గొన్నారు.


## కర్జెల్లి అటవీ క్షేత్రధికార్యాలయం లో ఆర్టీ ఐ దరఖాస్తు నీకాడే వెంకటేష్





**చింతల మానేపల్లి :జనవరి17** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలం పరిధిలోని గూడెం సెక్షన్, దిందా బీట్ పరిధిలోతీగల ఒర్రె, దొంగల మడుగు అటవీ ప్రాంతంలో గత సంవత్సరములో మంజూరురైనా ప్లాంటేషన్ పై ప్రొసీడింగ్ కాపీ, మరియు ప్రజా దానం దుర్వినియోగం చేసినందునప్రజా ప్రయోజనాల దృశ్యా ప్లాంటేషన్ యొక్క ఖర్చుల వివరాలు, మొక్కల వివరాలు, ప్లాంటేషన్ కబ్జా చేసిన వారిపై తీసుకున్న చర్యలు. ప్లాంటేషన్ కి సంబంధిత అధికారుల బాధ్యతలపై వివరాలు కోరుతూ సమాచారం ఇవ్వవలసిందిగా ఆర్టీ ఐ దరఖాస్తు కర్జెల్లి అటవీ క్షేత్రధికార్యాలయంలో శ్రీనివాస జూనియర్ అసిస్టెంట్ కుఆర్టీ ఐ దరఖాస్తు వెంకటేష్ దిందా నివాసి పెట్టినారు. పూర్తి సమాచారం ఇవ్వగలరని కోరినారు.

### కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్ష నరసింహ సాలగ్రామ అశ్రమం భద్రాచలం అశ్వమేదాది యాగముతో సమానమైన శ్రీ నృసింహ దీక్ష ప్రారంభం



**భద్రాచలం : జనవరి 17 :** శనివారం ఉదయం ఏడు గంటలకు మహా సుదర్శన నారసింహ హెూమం తో శ్రీ నృసింహ దీక్ష ప్రారంభమవుతుంది. 32 రోజుల కాలం పాటు అత్యంత నియమనిష్టలతో నృసింహ మహామంత్ర పారాయణ చేస్తూ కొనసాగే దీక్ష 32 రోజుల దీక్ష అనంతరం తొమ్మిది లక్షలసార్లు నృసింహ మహా మంత్రంతో కల్పవృక్ష నరసింహ స్వామి సన్నిధి లో అత్యంత వైభవంగా నృసింహ యాగం నిర్వహించుకొని అహెూబిల క్షేత్రానికి గరుడ ముడితో ప్రయాణం32 రోజులు కూడా లో దీక్షాపరులకు ప్రతినిత్యం అన్న ప్రసాదము మరియు అల్పాహారాన్ని కూడా శ్రీ నృసింహ సేవా వాహిని ద్వారా ఇవ్వడం జరుగుతుందిదీక్ష తీసుకును వారు శనివారం ఉదయం 7 గంటలకు రావాలి. పసుపు వస్త్రాలు ధరించాలివివిధ ప్రాంతాల్లో దీక్ష తీసుకునే వారు తులసీ మాలను ఆలయ అర్చకులు తోటి నరసింహ మహా మంత్రం పూజ చేసుకొని దీక్ష తీసుకోగలరు.

## సిర్పూర్(టి) మండలంలో ఘనంగా నిర్వహించిన తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

**పాల్గొన్న జిల్లా కోశాధికారి ఇస్మాయిల్, ఉప- కోశాధికారి కబీర్ అహ్మద్**



**"సిర్పూర్ టౌన్ : జనవరి 17,**
: కొముురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో తీన్మార్ మల్లన్న పుట్టిన రోజును పురస్కరిం చుకొని జిల్లా కోశాధికారి మొ హమ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో నిర్వ హించిన జన్మదిన వేడుకలలో ఉప కోశాధికారి కబీర్ అహ్మద్ సిర్పూర్(టి)మండల కమిటీ సభ్యులతో కలిసి తీన్మా ర్ మల్లన్న జన్మదిన వేడు కలను ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తీన్మార్ మల్లన్న ఇలాంటి జన్మదినా లు మరెనెన్నో జరుపుకోవా లని కాంక్షిస్తూ నిరుపేదలకు అండగా,సామాన్య మా నవునికి చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.ఇదే విధంగా తీన్మార్ మల్లన్న ఆఖరి శ్వాస వరకు పేద ప్రజల స్వేచ్ఛ కొరకు, పోరాడాలని కాంక్షించారు. ఈ జన్మదినం వేడుకలలో తీన్మార్ మల్లన్న టీమ్, సిర్పూర్(టి)మండల అధ్య క్షులు మొహమ్మద్ అజీర్, ఉపాధ్యక్షులు చరణ్దాస్, ప్రధాన కార్యదర్శి మహ మ్మద్ రిజ్వాన్, కోశాధికారి అమర్ హుస్సేన్, సోషల్ మీడియా కన్వీనర్ వైజ్, ఆర్గనైజార్ సెక్రటరీ అబ్దుల్ తహసిన్,కోఆర్డినేటర్ అబ్దుల్ తైసిన్, మామిడి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రాయి సెంటర్లు కమిటీలు నియామపకం జల్, జంగిల్, జమిన్ హక్కుల రక్షణకై

**తరతరాలు 9తెగల ఆదివాసుల సంస్కృతీ, సంప్రదాయాలు, కాపాడుటకై**
**చింతల మానేపల్లి లో నూతన రాయి సెంటర్ కమిటీ సభ్యులు ఎన్నిక**
**జాతీయ ,రాజ్ గోండ్ సేవా సమితిఅధ్యక్షులు,హోర్జు,పంతులు,తుడుందెబ్బ రాష్ట్రనాయకులు పోషం, కుర్సింగ మోతిరామ్ అధ్యర్యంలో**



**చింతల మానేపల్లి :జనవరి 17**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండలం లో నూతన రాయి సెంటర్ కమిటీని జాతీయ అధ్యక్షులు హోర్జు పంతులు ఆధ్వర్యంలో కమిటిని ఎన్నుకున్నరు..గౌరవ అధ్యక్షులు :కత్తెర్ల మల్లేష్, సర్మేడి, కొమరం కనకయ్య, ఉపామెడి, ఎదుల సాగర్, ఎర్ర శేఖర్, రాయి మేడి, మేకల ప్రసాద్, మాడవి రామస్వామి, పిల్ల సంతోష్, గిత్కర్, సిడెం ప్రశాంత్, గట్కాల్, పూజారి కిష్టయ్య, దేవర, పూజారి చింతయ్య, ఖాబ్రేవల్, కత్తెర్ల బీమేష్, కార్యదర్శులు,, గొర్లపల్లి నరేష్, పోషగుల కొండాయ్య, సోయం తిరుపతి, పెదం రవి, సలహాదారులు :ఆలం శంకర్, మాడవి గిర్మాజీ, బండి బిక్షపతీ, పోశెట్టి పొట్టి, గడ్డం రామయ్య జిల్లా సభ్యులు, కన్నెరా, సత్తయ్య, జిల్లా అధ్యక్షులు బుర్ర దుపేష్. లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల బెజ్జూర్ పెంచికల్ పేట్, కాగజ్ నగర్, కౌటాల,ఆసిఫాబాద్,9తెగల ఆదివాసులు జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, అన్ని మండలాల సర్మీడిలు, ఉప సర్మేడిలు చింతల మానేపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల గొంతుక తీన్మార్ మల్లన్న

### టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్

**ఘనంగా తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు**



**"ఆసిఫాబాద్ జనవరి 17**
: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు శుక్రవారం కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జీవన్ దీప్ హాస్టల్లో తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షులు ఉప్పరి నగేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూజే -ఐజేయు ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతుకగా , జనాలలో జర్నలిజంలో అంచెలంచెలుగా ఎదిగి పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉండడం చాలా గర్వకారణం అని అన్నారు. ఇంకా మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు ఉప్పరి నరేష్ , ఉపాధ్యక్షులు రాజలింగు, కార్యదర్శి పల్లె శ్రీనివాస్, కోశాధికారి నల్ల తిరుపతి, కాగజ్నగర్ మండల అధ్యక్షులు కడారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేకల క్రాంతి కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ మల్లె పెల్లి రాజ నరసయ్య, ప్రధాన కార్యదర్శి మాదాసు నాగేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలను పట్టించుకొనే వారు లేరా



**దమ్మపేట:- జనవరి, 17 :**దమ్మపేట, మల్లారం శివారులో గత పాలకులు అర, కొరగా ,డబల్ బెడ్ రూమ్స్ కొరకు నిర్మించిన పిల్లర్ల కాలి స్థలంలో ఇల్లు లేని నిరుపేదలు డెరాలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చ లేదు.ఈ ప్రభుత్వం అయన నిరుపేదలకు అండగా ఉండి వీటిని స్థిర పరచాలని ఇందిరమ్మ పాలన సాగుతుందని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.వీరికి అండగా ,సి పి ఐ (ఏం ఎల్) మాస్ లైన్ నాయకులు వున్నారు.

## ఆర్టీఐ లైవ్, ఆర్టీఐ నిఘా న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**జుక్కల్:జనవరి17,**
: కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపులో శుక్రవారం రోజున ఆర్టీఐ లైవ్ న్యూస్, ఆర్టీఐ నిఘా న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తన చేతుల మీద ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ:- ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎల్లప్పుడూ వాస్తవాలను ప్రజల వద్దకు చేరవేస్తూ, నిజాలను నిర్భయంగా రాస్తూ ఎంతో ఆదరాభినాలను చూరగొందని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాయి పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రమేష్ పటేల్ , మహేష్,నగేష్, కేష సందీప్, అమూల్, సచిన్,పండరి,ఆర్టీఐ లైవ్ న్యూస్ రిపోర్టర్, మాలి శివరామ్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ప్రమోషన్ పొందిన వారికి స్వేరోస్ సన్మానం



**కోదాడ : జనవరి 17, :** ఇటీవలే ఎస్ఐ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న పులి వెంకటేశ్వర్లు,గుగులోతు వెంకటేశ్వర్లు,ఎండి ఇస్మాయిల్ లకు స్వేరొస్ నెట్ వర్క్ ఆధ్వర్యంలో స్థానిక శిల్పి రెస్టారెంట్ లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్భంగా స్వేరోస్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చెరుకుపల్లి కిరణ్ మాట్లాడుతూ ట్రైనింగ్ పూర్తిచేసుకుని బాడ్జిని పొందడం ఎంతో ఆనందించదగ్గ విషయమని వారు అన్నారు.వెనకబడిన వర్గాల ప్రజలు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కి వచ్చిన వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.నిత్యజీవితంలో ఎంతో క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగిస్తూ,వృత్తి పట్ల అంకితభావంతో అంతే పేరు ప్రఖ్యాతలు సంపాదించారని అన్నారు.సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ప్రజలకు ఎనలేని సేవలు అందించి అంతే పేరు తెచ్చుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్,గంధం బుచ్చారావు,ఎంఈఎఫ్ జాయింట్ సెక్రెటరీ పులి శ్రీనివాస్,పిడి పంది కళ్యాణ్,శిల్పి సుధాకర్,గుండ్లపల్లి రామారావు,చెడపంగు నాగార్జున స్వేరో,పాముల రాకేష్ స్వేరో,బీసీ నాయకులు చలిగంటి రామారావు,మైనార్టీ నాయకులు భాజన్,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## అరకొరగా కాకుండా అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలి

**లీస్టులో పేర్లు వచ్చిన తర్వాత ఆదాయం సర్టిఫికెట్స్ అడగటం సరికాదు**
**సిపిఐ డిమాండ్**
**పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి**



**గరిడేపల్లి : జనవరి 17,:**అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి రావటానికి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అధికారం లోకి వచ్చిన తర్వాత పూర్తిగా అమలు చేయకుండా,అరకొరగా అమలు చేసి చేతులు దులుపుకోవటం సరి కాదని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం ఎంపీడీఓ గార్కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వచ్చిన రేషన్ కార్డుల జాబితా లో అర్హులైన అందరి పేర్లు రాలేదని, మండలం లోని అన్ని గ్రామాలలలో కూడా పరిస్థితి ఇదే విదంగా వున్నదని ఆయన అన్నారు.ప్రజపాలనలో దరఖాస్తులు స్వీకరించి, ఆన్లైన్ చేసిన తర్వాత కూడా కొన్ని పేర్లు వచ్చి కొన్ని పేర్లు రాకపోవడం దారుణం అని,ప్రభుత్వం ఇప్పటికైనా అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇచ్చి పేదలకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం జాబితా లో పేర్లు వచ్చిన వారిని కూడా ఆదాయం సర్టిఫికెట్ అడగటం అంటే, జాబితాలో పేర్లు వచ్చిన అందరికి కూడా రేషన్ కార్డులు ఇచ్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని అర్ధం అవుతోందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య,యడ్ల అంజిరెడ్డి,కుందూరు వెంకటరెడ్డి, గోధుమల ఈశ్వరాచారీ, దైద చద్రాక్, గోవిందు, బాలకృష్ణ, చందాల నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యువెల్లర్లూ వ్యాపారుల నుంచి డిమాండ్.. ఆల్టైం గరిష్టానికి బంగారం ధరలు.. !

**హైదరాబాద్:**దేశీయ బులియన్ మార్కెట్లో స్థానికుల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించడంతో వరుసగా మూడో రోజు బంగారం ధరలు పెరిగాయి. దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం 99.9శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.700 వృద్ధి చెంది రికార్డు గరిష్ట స్థాయికి చేరువైంది. శుక్రవారం తులం బంగారం ధర రూ.82,000 పలికింది. గురువారం 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.81,300 వద్ద స్థిర పడింది. ఆభరణాల తయారీలో వినియోగించే 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర వరుసగా మూడో రోజూ రూ.700 వృద్ధితో 81,600 ముగిసింది. గురువారం 99.5శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.80,900 వద్ద స్థిర పడింది. మరోవైపు, శుక్రవారం కిలో వెండి ధర రూ.500 తగ్గి రూ. 93,500 వద్ద ముగిస్తే, బుధవారం రూ.94,000 వద్ద స్థిర పడింది. గతేడాది అక్టోబర్ 31న 99.9 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,400, 99.5 శాతం స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.82,000లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది.అంతర్జాతీయ మార్కెట్లో బలహీన ధోరణులు నెలకొన్నా, దేశీయంగా జ్యువెల్లర్లు, వ్యాపారుల నుంచి అధిక డిమాండ్ ఉండటంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఇక మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో



గోల్డ్ కాంట్రాక్ట్స్ ఫిబ్రవరి డెలివరీ తులం ధర రూ.424 (0.54 శాతం) తగ్గి రూ.78, 802 వరకూ పెరిగి ముగింపు స వ ం య ా ని కి ర ూ . 78,800లకు చేరుకుందని ఎల్కేపీ సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ అనలిస్ట్ ఉపాధ్యక్షులు జతిన్ త్రివేది చెప్పారు. మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలు త ొ గ ్ గ వ ం ం ఖ ం పట్టడంతోపాటు ద్రవ్యోల్బణంతోపాటు అమెరికా డేటా పాజిటివ్గా ఉండటంతో బంగారం ధర పెరుగుదలపై ఆశలు పెరిగాయన్నారు. ఎంసీఎక్స్లో శుక్రవారం కిలో వెండి మార్చి డెలివరీ ధర రూ.1,093 (1.18 శాతం) తగ్గి రూ.91,710 పలికింది.అంతర్జాతీయంగా, కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్లో ఔన్స్ బంగారం ధర 21.10 డాలర్లు (0.77 శాతం) తగ్గి 2,729.80 డాలర్లకు చేరుకుంది. యూఎస్ హౌసింగ్ అండ్ ఇండస్ట్రీయల్ ప్రొడక్షన్ డేటా రానున్న నేపథ్యంలో ఔన్స్ బంగారం ధర 2,750 డాలర్ల దిగువకు పడిపోయిందని కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ కాయ్నాత్ చెయిన్వాలా తెలిపారు. ఎకనమిక్ డేటా బలహీన పడితే ఈ ఏడాది మూడు లేదా నాలుగు సార్లు వడ్డీరేట్లు తగ్గించే అవకాశం ఉందని యూఎస్ ఫెడ్ రిజర్వ్ గవర్నర్ క్రిస్టోఫర్ వాలర్ చెప్పారు. వడ్డీరేట్లు తగ్గితే బంగారం ధరలు పెరుగుతాయన్నారు. మరోవైపు, కామెక్స్ సిల్వర్ ఫ్యూచర్స్లో 1.47 శాతం తగ్గి ఔన్స్ వెండి ధర చేరుకుంది.

## నేడు మైదుకూరులో చంద్రబాబు పర్యటన

**అమరావతి,జనవరి17:** మైదుకూరులో ఏపీ సిఎం చంద్రబాబు శనివారం పర్యటించనున్నారు. శనివారం కడప జిల్లా పర్యటనలో భాగంగా మైదుకూరులో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్'ను సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో ఆయన మాట్లాడనున్నారు. ఇక ఎన్టీఆర్ వర్ధంతిని కూడా మైదుకూరులోనే సీఎం చంద్రబాబు నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 10:30కి ఉండవల్లి నివాసం నుంచి ఉ.11:05 గంటలకు విజయవాడ ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. విజయవాడ ఎయిర్పోర్టు నుంచి ఉ.11:50 నిమిషాలకు కడప ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు కడప విమానాశ్రయం నుంచి మ. 12:10 నిమిషాలకు మైదుకూరులో ఏర్పాటు చేసిన హెలిపాడ్కు చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటల 20 నిమిషాలకు కెవిస్సీ కళ్యాణ మండపానికి చేరుకుని ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 1:50 నిమిషాలకు ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. కేవిస్సీ కళ్యాణ మండపం నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి వినాయక నగర్లోని మున్సిపల్ కార్మికుని ఇంటిని సందర్శించి చెత్త సేకరణ గురించి వివరిస్తారు.

# ఐపీఎల్‌కు రోహిత్-కోహ్లీ దూరం.. స్టార్లపై బీసీసీఐ ఉక్కుపాదం



రోహిత్ శర్మ-విరాట్ కోహ్లీ.. ఈ మోడర్న్ గ్రేట్స్ లేకుండా ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ను ఊహించగలమా? అంటే కష్టమనే చెప్పాలి. అసలు ఆ ఆలోచన కూడా చేయలేరు అభిమానులు. కానీ పరిస్థితులు చూస్తుంటే ఇది జరిగే ప్రమాదం కనిపిస్తోంది. రోహిత్-కోహ్లీ ఆడకపోతే లీగ్ వ్యాల్యూ పడిపోవచ్చనే సందేహం మీకు రావొచ్చు. కానీ భారత క్రికెట్ బోర్డు ఆలోచన వేరేలా ఉంది. ఐపీఎల్ కంటే టీమిండియానే తమకు ముఖ్యం అని భావిస్తోంది. అందుకే భారత జట్టులోని ప్రతి ఆటగాడు తప్పనిసరిగా పాటించాలంటూ 10 నిబంధనలతో కొత్త పాలసీని ప్రవేశపెట్టింది. రోహిత్, కోహ్లీ అయినా సరే వీటిని ఫాలో అవ్వకపోతే ఐపీఎల్‌లో ఆడకుండా బ్యాన్ విధిస్తామని హెచ్చరించింది.

హద్దు మీరితే నిషేధమే!రోహిత్, కోహ్లీకి ఇన్నాళ్లూ టీమిండియాలో ఎదురులేకుండా పోయింది. ఒకరు ప్రస్తుత సారథి, మరొకరు మాజీ కెప్టెన్ అవడంతో వాళ్ల మాటే శాసనంగా ఉండేది. వీళ్లతో పాటు ఇతర స్టార్లు కూడా హవా చలాయించేవారు. ఒకవైపు టీమ్ కోసం తమ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇస్తూనే.. మరోవైపు రూల్స్‌కు లోబడి ఎంజాయ్ చేసేవారు. అయితే క్రమంగా నిబంధనలు సడలిపోవడంతో విదేశీ సిరీస్‌ల్లో ఫ్యామిలీతో కలసిరావడం, ఫొటో సెషన్స్, ప్రాక్టీస్‌కు ప్రైవేటు వెహికిల్స్ రావడం ఇలా చాలా జరిగాయని తెలుస్తోంది. దీంతో సీరియస్ అయిన బోర్డు పెద్దలు రోకో జోడీ కాళ్లకు బంధం మేలని డిసైడ్ అయ్యారట. అందులో భాగంగానే కొత్త రూల్స్ తీసుకొచ్చారని తెలుస్తోంది.కొత్త రూల్స్‌తో గుబులు!బీసీసీఐ కొత్త గైడ్‌లైన్స్ ప్రకారం ఏ టీమిండియా ప్లేయర్ కూడా టూర్ల సమయంలో పర్సనల్ షూట్లకు వెళ్లకూడదు. ప్రాక్టీస్ సెషన్స్ టైమ్‌లో ఆటగాళ్లంతా ఒకేచోట ఉండాలి. నెట్ సెషన్స్‌కు కలసి వెళ్లాలి, అలాగే కలసి తిరిగిరావాలి. వ్యక్తిగత సిబ్బందిని వెంట తెచ్చుకోవడాన్ని నిషేధించింది బోర్డు. ఫ్యామిలీని టూర్లకు తీసుకెళ్లడం మీద అలాగే లగేజీపై పరిమితులు విధించింది. ఏ ఆటగాడైనా సరే దేశవాళీల్లో ఆడాల్సిందేనంటూ కఠిన నిబంధనలు విధించింది. ఈ రూల్స్‌ను అతిక్రమిస్తే ఐపీఎల్‌లో ఆడకుండా బ్యాన్ చేస్తామని వార్నింగ్ ఇచ్చింది. సీనియర్లు కోహ్లీ, రోహిత్, రాహుల్, హార్దిక్ లాంటి వారిని టార్గెట్ చేసుకొని నిబంధనలు మరింత కఠినతరం చేశారనే అభిప్రాయాలు అవుతున్నాయి.

# టీమిండియాకు బీసీసీఐ షాక్.. 10 పాయింట్లతో ప్రక్షాళన షురూ



భారత క్రికెట్ బోర్డు ప్రక్షాళన షురూ చేసింది. టీమిండియా సీనియర్లతో కోచింగ్ స్టాఫ్‌కు పడకపోవడం, డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం గందరగోళంగా ఉండటంపై కన్నెర్ర చేసింది. ఇక నుంచి వీటికి చాన్స్ లేకుండా 10 గైడ్‌లైన్స్‌లు విడుదల చేసింది. వీటిని పాటించని ప్లేయర్లపై కొరడా ఝుళిపించనుంది.భారత క్రికెట్ బోర్డు ప్రక్షాళన షురూ చేసింది. టీమిండియా సీనియర్లతో కోచింగ్ స్టాఫ్‌కు పడకపోవడం, డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం గందరగోళంగా ఉండటంపై కన్నెర్ర చేసింది. కొందరు ఆటగాళ్లు మ్యాచ్ ప్రాక్టీస్ ఎగ్గొట్టడం, నెట్ సెషన్స్‌కు టీమ్‌తో కాకుండా ప్రైవేట్ వెహికిల్స్‌లో రావడం బోర్డు దృష్టికి వెళ్లాయి. అదే సమయంలో అడ్డగోలుగా లగేజీలు తీసుకెళ్లడం, ఫ్యామిలీతో కలసి టూర్లలో ఎంజాయ్ చేస్తూ గేమ్ మీద ఫోకస్ చేయడం లేదనే కంప్లయింట్స్ కూడా వెళ్లాయి. దీంతో సీరియస్ అయిన బీసీసీఐ.. ఇక మీదట వీటికి చాన్స్ లేకుండా ప్రక్షాళన మొదలుపెట్టింది. ఆటగాళ్లందరికీ షాక్ ఇస్తూ.. 10 పాయింట్లతో కూడిన స్ట్రిక్ట్ గైడ్‌లైన్స్ విడుదల చేసింది. వీటిని పాటించని ప్లేయర్లపై కొరడా ఝుళిపిస్తామని వార్నింగ్ ఇచ్చింది. మరి.. ఆ పది పాయింట్లు ఏంటో ఇప్పుడు చూద్దాం.. ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ దారుణంగా విఫలమవడంతో హెడ్ కోచ్ గౌతం గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ, సెలెక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు బీసీసీఐ పెద్దలు. ఇందులో గంభీర్ పలు సూచనలు చేయగా.. మిగతా అంశాలను కూడా పరిగణనలోకి తీసుకొని 10 పాయింట్లతో కొత్త పాలసీని అనౌన్స్ చేసింది బోర్డు. అందులోని ప్రధాన నిర్ణయాలు ఇవే..

డొమెస్టిక్ టోర్నమెంట్స్‌నేషనల్ టీమ్‌కు ఎంపికవ్వాలంటే ఇక మీదట ప్రతి ఆటగాడు డొమెస్టిక్ టోర్నీల్లో కచ్చితంగా ఆడాలి. మ్యాచ్ ఫిట్‌నెస్, స్ట్రెంగ్తనింగ్, ఫామ్‌ను మెరుగుపర్చుకోవడానికి దేశవాళీలు చాలా ముఖ్యమని బోర్డు స్పష్టం చేసింది.

టీమ్‌తోనే జర్నీఆటగాళ్లు ఇక మీదట వ్యక్తిగతంగా కాకుండా జట్టుతోనే ప్రయాణించాలి. ఒకవేళ కుటుంబంతో జర్నీ చేయాలంటే ముందస్తుగా కోచ్ లేదా సెలెక్షన్ కమిటీ పర్మిషన్ తీసుకోవాలి.లగేజీజిఆటగాళ్లు ఇకపై లగేజ్ బ్యాగ్ పరిమితులు పాటించాలి. అదనపు లగేజీ తీసుకెళ్లాలంటే తమ సొంత ఖర్చుతోనే భరించాల్సి ఉంటుంది.పర్సనల్ స్టాఫ్‌బీసీసీఐ అనుమతి లేకుండా ఇక మీదట మేనేజర్లు, చెఫ్స్, సెక్యూరిటీ లాంటి పర్సనల్ స్టాఫ్‌ను వెంట తీసుకెళ్లడం కుదరదు.ప్రాక్టీస్‌జిముందుగా నిర్దేశించిన ప్రాక్టీస్ షెడ్యూల్ ముగిసేవరకు ఆటగాళ్లందరూ గ్రౌండ్‌లోనే ఉండాలి. నెట్ సెషన్ పూర్తైన తర్వాత ఒకేసారి అందరూ కలసి ప్రయాణించాలి.

ఎండార్స్‌మెంట్స్‌టూర్స్ సమయంలో ఎలాంటి పర్సనల్ షూట్స్ లేదా ఎండార్స్‌మెంట్స్‌కు పర్మిషన్ లేదు. గేమ్ మీద ఫోకస్ దెబ్బతినకుండా ఉండేందుకు బోర్డు ఈ మేరకు కఠిన నిబంధన తీసుకొచ్చింది.ఫ్యామిలీజివిదేశీ పర్యటనల సమయంలో ఆటగాళ్ల వెంట వారి కుటుంబ సభ్యులను ఇంతకుముందులా తీసుకెళ్లేందుకు అనుమతి లేదు. 45 రోజుల కంటే ఎక్కువ గల ఫారెన్ టూర్లలో మాత్రమే ప్లేయర్ల ఫ్యామిలీస్‌కు అనుమతి ఇస్తారు. అది కూడా 2 వారాలకే పరిమితం.బోర్డు కార్యక్రమాలుబీసీసీఐ అధికారికంగా నిర్వహించే కార్యక్రమాలకు ఆటగాళ్లు అందుబాటులో ఉండాలి. డుమ్మా కొడితే కఠిన చర్యలు తప్పవు.ఆటగాళ్ల సంబంధాలు

కొత్త పాలసీ ప్రకారం ప్లేయర్లు అందరూ క్రమశిక్షణతో ఉంటూ జట్టు విజయం కోసం కష్టపడాలి. ఆటగాళ్లంతా పరస్పరం ఐక్యతతో ఉండాలి. ఇది ఆటలో మెరుగుదలకు దోహదపడుతుందని బీసీసీఐ స్పష్టం చేసింది. అలాగే సిరీస్ లేదా మ్యాచ్‌లు ముందుగానే ముగిసినా పేర్కొంది.

# మెద్వెదెవ్ అవుట్ సాఫీగా సాగుతున్న ఈ ఏడాది తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు పెద్ద ఝలక్



మెల్‌బోర్న్: సాఫీగా సాగుతున్న ఈ ఏడాది తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు పెద్ద ఝలక్. స్టార్లంతా జోరు ప్రదర్శిస్తున్న వేళ ఐదోసీడ్ డానిల్ మెద్వెదెవ్‌కు షాక్ తగిలింది. అమెరికన్ టీనేజర్, 19 ఏళ్ల లెర్నర్ టీన్ రెండోరౌండ్‌లో నిరుటి రన్నరప్ డానిల్‌ను కంగుతినిపించాడు. ఇక మహిళల 2వ సీడ్ ఇగా స్వియటెక్, 4వ సీడ్ పోలిని, 6వ సీడ్ రిబకినా, 2021 యూఎస్ ఓపెన్ విజేత ఎమ్మా రదుకాను మూడో రౌండ్‌లో ప్రవేశించారు.డానిల్ ఐదు సెట్లు పోరాడినా..: గత ఏడాదేకాదు.. 2021, 2022లోనూ మెల్‌బోర్న్ పార్క్‌లో ఫైనల్లో భంగపడిన మెద్వెదెవ్(రష్యా) ఈసారి ఎలాగైనా టైటిల్ దక్కించుకోవాలన్న పట్టుదలతో బరిలో దిగాడు. కానీ గురువారం జరిగిన దాదాపు ఐదు గంటల పోరులో క్వాలిఫయర్ లెర్నర్ 6-3, 7-6 (4), 6-7 (10), 1-6, 7-6 (7)తో 28 ఏళ్ల మెద్వెదెవ్‌కు షాకిచ్చాడు. ఈ క్రమంలో 1990లో సంప్రాస్ తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పిన్న వయస్సులో మూడోరౌండ్ చేరిన అమెరికన్‌గా లెర్నర్ రికార్డు సృష్టించాడు. టాప్‌సీడ్ సిన్నర్ 4-6, 6-4, 6-1, 6-3తో ట్రిస్టాన్‌ను, ఫ్రిట్జ్ 6-2, 6-1, 6-0తో క్రిస్టియన్‌ను, డిమినార్ 6-2, 6-4, 6-3తో బోయర్‌ను, 13వ సీడ్ హోల్గర్ రూన్ 7-6, (3), 2-6, 6-3, 7-6 (6)తో బెరెటినిని ఓడించి మూడో రౌండ్‌లో అడుగుపెట్టారు.

ఎమ్మాతో ఇగా పోరు: మహిళల ఫేవరెట్ ఇగా స్వియటెక్ 6-0, 6-2తో రెబెకా స్రంకోవాపై గెలిచింది. తదుపరి రౌండ్‌లో ఎమ్మా రదుకానుతో స్వియటెక్ తలపడుతుంది. 22 ఏళ్ల బ్రిటన్ ప్లేయర్ రదుకాను 6-3, 7-5తో అమందాపై గెలిచింది. 4వ సీడ్ పోలిని 6-2, 6-3తో రెనటాపై, 6వ సీడ్ రిబకినా 6-0, 6-3తో జోవిక్‌పై, 8వ సీడ్ ఎమ్మా నవారో 6-3, 3-6, 6-4తో వాంగ్ షియుపై, 9వ సీడ్ కసట్కినా 6-2, 6-0తో యఫాన్‌పై, కొలిన్స్ 7-6 (4), 4-6, 6-2తో అయావాపై నెగ్గారు.బాలాజీ జోడీ శుభారంభం: పురుషుల డబుల్స్‌లో భారత్‌కు చెందిన శ్రీరామ్ బాలాజీ జోడీ/మిగ్వెల్ ఆంజెల్ (మెక్సికో) ద్వయం 6-4, 6-3తో డచ్, కజక్ జంట రాబిన్/అలెగ్జాండర్‌పై గెలుపొందింది.

# 5 కిలోల బియ్యం, బ్రష్‌లు, సబ్బులు..



**ముంబై:** ప్రపంచ క్రికెట్‌లో అత్యంత సంపన్న బోర్డు బీసీసీఐ కాగా రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్‌ల పరంగా చూస్తే ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ)ది ప్రత్యేక స్థానం. దేశవాళీలో ముంబై జట్టుకు, అక్కడి ఆటగాళ్లకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. సంపాదనపరంగా ఎంసీఏకు ఆదాయం తక్కువేమీ కాదు. ఇటీవలే ఎంసీఏ ప్రఖ్యాత వాంఖడే క్రికెట్ మైదానం స్వర్ణోత్సవ వేడుక సందర్భంగా.. స్టేడియం నిర్వహణను చూసుకునే గ్రౌండ్ సిబ్బందికి 'సత్కారం' పేరుతోఎంసీఏ ఇచ్చిన బహుమతులపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.జంబో గిఫ్ట్ హ్యాంపర్' పేరిట 178 మంది వాంఖడే సిబ్బందికి ఎంసీఏ పంపిణీ చేసిన ఆ కిట్‌లో.. ఐదు కిలోల బియ్యం, ఐదు కిలోల పప్పు, ఒక టీ షర్ట్, తువ్వాలు, పెన్నులు, సబ్బులు, కొబ్బరి నూనె, దువ్వెన, టూత్ బ్రష్, పేస్ట్, గొడుగు, బెడ్‌షీట్ వంటి కిరాణా కొట్టు సామాన్లున్నాయి. ఇది చూసిన సిబ్బంది అవాక్కై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## క్వార్టర్స్‌కు కిరణ్, సింధు స్టార్ షట్లర్ పీవీ సింధు, యువ ఆటగాడు



**న్యూఢిల్లీ:** స్టార్ షట్లర్ పీవీ సింధు, యువ ఆటగాడు కిరణ్ జార్జ్ సొంతగడ్డపై జరుగుతున్న ఇండియా ఓపెన్‌లో అదరగొడుతున్నారు. సింగిల్స్‌లో వీరు క్వార్టర్‌ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. ఇక, పురుషుల డబుల్స్‌లో భారత ఏస్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి కూడా ప్రీక్వార్టర్స్‌ను అధిగమించారు. గురువారం జరిగిన ప్రీక్వార్టర్స్‌లో సింధు 21-15, 21-13తో మనామి సుయిజు (జపా న్)ను చిత్తుచేయగా.. కిరణ్ 22-20, 21-13తో అలెక్స్ లేనియర్ (ఫ్రాన్స్)పై గెలిచాడు. హోరాహోరీగా సాగిన పురుషుల డబుల్స్ పోరులో 2022 విజేత సాత్విక్/చిరాగ్ ద్వయం 20-22, 21-14, 21-16తో జపాన్ జంట మిత్సుహషి/ఒకమురను ఓడించింది. మహిళల డబుల్స్‌లో భారత జోడీ అశ్వినీ పొన్నప్ప/తనీషా 9-21, 21-23తో జపాన్ ద్వయం మత్సుమొటొ/ఫకషిమ చేతిలో,

అశ్విని భట్/శిఖా గౌతమ్ జంట 7-21, 10-21తో చైనా జోడీ యాన్ లి/గ్జూ లూవో చేతిలో ఓడారు. క్వార్టర్స్‌లో పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత గ్రెగోరియాతో సింధు, హాంగ్ యాంగ్ (చైనా)తో కిరణ్ అమీతుమీ తేల్చుకోనున్నారు.

## ఫ్యామిలీని పక్కనబెట్టండి క్రికెటర్లపై బీసీసీఐ ఆంక్షలు?



**న్యూఢిల్లీ:** ఇటీవలి కాలంలో భారత క్రికెట్ జట్టును వరుస ఓటములు వెంటాడు తున్నాయి. స్వదేశంలో కివీసపై వైట్‌వాషతో పాటు ఆసీస్ పర్యటనలో సిరీస్ ఓటమితో అంతటా తీవ్ర విమర్శలు ఎదురవు తున్నాయి. దీంతో జట్టును గాడిన పెట్టేందుకు బీసీసీఐ కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. దీంట్లో భాగంగా విదేశీ పర్యటనలో క్రికెటర్లు తమ కుటుంబ సభ్యులను వెంట తీసుకురావడంపై ఆంక్షలు విధించనుంది. కోచ్ గంభీర్ ఈ మార్పుల కోసం గట్టిగా పట్టుబట్టినట్టు తెలుస్తోంది. అందుకే కొవిడ్ ముందున్న నిబంధనలను అమల్లోకి తేవాలనుకుంటోంది. ఇప్పటివరకు క్రికెటర్లు సిరీస్ ఆరంభం నుంచి ముగింపు వరకు భార్యా పిల్లలతో గడిపేవారు. కానీ ఇకపై 45 రోజుల పర్యటన ఉంటే కుటుంబ సభ్యులతో రెండు వారాలకంటే ఎక్కువ సమయం గడిపేందుకు ఆటగాళ్లకు అనుమతి ఇవ్వరని సమాచారం.అలాగే టోర్నీ అంతకన్నా తక్కువ రోజుల్లో ముగిస్తే వారం మాత్రమే పర్మిషన్ ఇస్తారు. అంతేకాకుండా జట్టు ఆటగాళ్ల ప్రయాణాలపైనా ఆంక్షలు ఉండబోతున్నాయి. ఆటగాళ్లంతా ఎవరికి వారు కాకుండా టీమ్ బస్‌లోనే వెళ్లాల్సి ఉంటుంది. ప్రత్యేక వంటవారు, హెయిర్‌డ్రెస్సర్లకు అనుమతి ఉండదు. మరోవైపు దేశవాళీ టోర్నీల్లో ఆడని టీమిండియా ఆటగాళ్ల వేతనాల్లో కూడా కోత విధించాలని ఓ సీనియర్ ప్లేయర్ బోర్డుకు సూచించాడని సమాచారం.

## బరిలో గుకేష్, అర్జున్, హరికృష్ణ



భారత గ్రాండ్‌మాస్టర్ గుకేష్ ప్రపంచ చాంపియన్‌షిప దక్కించుకున్నాక తొలి టోర్నమెంట్‌కు సిద్ధమయ్యాడు. శుక్రవారం నుంచి ఇక్కడ జరిగే ప్రతిష్ఠాత్మక టాటా స్టీల్ చెస్ టోర్నీ.బరిలో గుకేష్, అర్జున్, హరికృష్ణ టినుంచి టాటా చెస్‌వికాన్ జీ (నెదర్లాండ్స్): భారత గ్రాండ్‌మాస్టర్ గుకేష్ ప్రపంచ చాంపియన్‌షిప దక్కించుకున్నాక తొలి టోర్నమెంట్‌కు సిద్ధమయ్యాడు. శుక్రవారం నుంచి ఇక్కడ జరిగే ప్రతిష్ఠాత్మక టాటా స్టీల్ చెస్ టోర్నీ బరిలో దిగుతున్నాడు. గత డిసెంబరులో సింగపూర్‌లో జరిగిన వరల్డ్ చాంపియన్‌షిప ఫైనల్లో డింగ్ లిరెన్‌ను ఓడించి గుకేష్ విశ్వవిజేతగా నిలిచాడు. తదనంతరం న్యూయార్క్‌లో జరిగిన వరల్డ్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నమెంట్‌కు అతడు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఇక, టాటా స్టీల్ చెస్‌లో గుకేషతోపాటు మాస్టర్స్ విభాగంలో భారత గ్రాండ్‌మాస్టర్లు అర్జున్ ఇరిగేసి, ప్రజ్ఞానంద, హరికృష్ణ తలపడుతున్నారు. చాలెంజర్స్ విభాగంలో గ్రాండ్‌మాస్టర్లు విభాగంలో వైశాలీ, దివ్యా దేశ్‌ముఖ్ పోటీలో ఉన్నారు.

## టీమ్‌ఇండియాలో ప్రక్షాళన షురూ.. పది పాయింట్లతో బీసీసీఐ పాలసీ

**ముంబై:** గత నాలుగైదు నెలలుగా టెస్టులలో అత్యంత చెత్త ప్రదర్శన, ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ బెర్తును దక్కించుకోవడంలో విఫలమవడం, డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలు, సీనియర్ల పేలవ ఆటతీరు నేపథ్యంలో బీసీసీఐ జట్టులో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. భారత జట్టు ఆస్ట్రేలియా నుంచి తిరిగొచ్చాక.. కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌తో పాటు కొంత మంది బోర్డు ముఖ్యులతో బీసీసీఐ సమీక్షా సమావేశం నిర్వహించింది.ఈ సమావేశంలో గంభీర్.. జట్టు ప్రక్షాళనలో భాగంగా పలు కీలక సూచనలు చేశాడు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటూ బీసీసీఐ గురువారం పది పాయింట్లతో కఠినమైన కొత్త పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం క్రికెటర్లందరూ ఈ నిబంధనలకు కట్టుబడి ఉండాలని బోర్డు స్పష్టంగా పేర్కొంది. ఇందుకు ఎవరూ అతీతులు కారని తెలిపింది.



దేశవాళీ టోర్నీల్లో ప్రతీ ఒక్కరూ ఆడాల్సిందేనన్న బోర్డు.. జాతీయ జట్టుకు ఎంపికయ్యేందుకు ప్రదర్శనను పరిగణ నలోకి తీసుకుంటామని కుండబద్దలు కొట్టి ంది. దేశవాళీల ద్వారా స్థానిక యువతకు స్టార్ క్రికెటర్లతో ఆడే అవకాశం లభిస్తుందని, తద్వారా వారి అనుభవం పనికొ స్తుందని పేర్కొంది. ప్లేయర్లందరూ విడివిడిగా గాకుండా.. జట్టుతో కలిసి ప్రయా ణించాల్సిందే. దీంతో ప్లేయర్ల మధ్య సంబంధాలు మరింత మెరుగుపడుతాయి. ఒకవేళ ఫ్యామిలీతో కలిసి ప్రయాణించాలంటే అందుకు తగ్గట్లు ముందస్తుగా చీఫ్ కోచ్ లేదా సెలెక్షన్ కమిటీ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.బ్యాగేజీ విషయంలోనూ ప్లేయర్లందరూ నిబంధనలకు కట్టుబడి ఉండాలి. ఒకవేళ పరిమితికి మించిన బరువు ఉంటే సదరు ప్లేయర్ అందుకు కావాల్సిన మొత్తాన్ని భరించాల్సి ఉంటుంది. దీని ద్వారా లగేజీని ఒక క్రమపద్ధతిలో నిర్వహించడంతో పాటు అనవసరపు ఖర్చులు తగ్గించేందుకు వీలు అవుతుందని పేర్కొంది. ఇలా వెళ్లాల్సిన పర్యటన బట్టి బరువు కేటాయింపులు చేసింది. ప్లేయర్లు తమ వ్యక్తిగత సిబ్బంది(వ్యక్తిగత మేనేజర్లు, చెఫ్స్, అసిస్టెంట్స్, సెక్యూరిటీ)ని ఆయా పర్యటనలకు తీసుకురావడంపై బోర్డు కఠిన నిబంధనలు పెట్టింది. బోర్డు అనుమతి లేనిదే ఇప్పటి నుంచి ఇవి సాధ్యం కాదు. షెడ్యూల్ ప్రాక్టీస్ ముగిసే వరకు ప్లేయర్లందరూ వేచి చూడాల్సిందే. ప్రాక్టీస్ అయిపోయిన వెంటనే వెళ్లడానికి వీలులేదు. అందరూ కలిసి ప్రయాణించాల్సిందే. దీంతో సభ్యుల మధ్య మెరుగైన సంబంధాలు నెలకొల్పే ఆసార్కముంటుంది. పర్యటనల సందర్భంగా ప్లేయర్లు ఎలాంటి వ్యక్తిగత షూట్‌లు, ఎండార్స్‌మెంట్‌లలో పాల్గొనేందుకు వీలు లేదు. దీని ద్వారా ఆటపై ఏకాగ్రత దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. భారత్ అవతల 45 రోజుల కంటే ఎక్కువగా ఉండే పర్యటనల్లో రెండు వారాల పాటు ప్లేయర్ల ఇస్తారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# స్వీయ విమర్శతో ముందుకెళ్లాలి! 'నటులు వయసును దృష్టిలో పెట్టుకోవాలి

'నటులు వయసును దృష్టిలో పెట్టుకోవాలి. గతంలో ఉన్నంత యాక్టివ్‌గా ఇప్పుడు ఉండలేకపోతున్నాననే విషయం నాకు కూడా తెలుసు. ప్రేక్షకులు మనల్ని ఎప్పటికీ గుర్తుంచుకోవాలంటే కొన్ని తగ్గించుకోవాలి. అందుకే సినిమాలను తగ్గించాను. అంతే కాని..నాకు అవకాశాలు రాక కాదు. చేయలేక కాదు' అన్నారు ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం.తనయుడు రాజా గౌతమ్‌తో కలిసి ఆయన ప్రధాన పాత్రలో నటించిన 'బ్రహ్మా ఆనందం' చిత్ర టీజర్ లాంచ్ ఈవెంట్ గురువారం హైదరాబాద్‌లో జరిగింది. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని



రాహుల్ యాదవ్ నక్కా నిర్మించారు. ఫిబ్రవరి 14న విడుదలకానుంది. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ 'ఈ కథ విన్నప్పుడే..నేను తాతగా, మా కుమారుడు మనవడిగా అంటే కొత్తగా అనిపించింది. షూటింగ్ టైమ్‌లో వెన్నెల కిషోర్‌ను చూస్తే నవ్వొచ్చేది. చాలా సరదాగా ఉంటాడు.నా లెగసీని కొనసాగించే కమెడియన్‌లలో వెన్నెల కిషోర్ ఒకరు' అన్నారు. 30 ఇయర్స్ ఇండస్ట్రీ అనే ఘనత మెడలో బోర్డులు వేసుకొని మాత్రమే తిరగడానికి పనికొస్తుందని, నటులు ఎప్పటికప్పుడు చెక్ అభిప్రాయపడ్డారు.

# హైదరాబాద్‌లో ల్యాండైన ప్రియాంకా చోప్రా.. మహేశ్ బాబు-జక్కన్న ఎస్ఎస్ఎంబీ 29 కోసమేనా..?

పాపులర్ అమెరికన్ సింగర్ నిక్ జోనస్‌ను పెళ్లి చేసుకున్న తర్వాత బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా హాలీవుడ్‌కు పరిమితమైపోయిందని తెలిసిందే. ఈ భామ రీఎంట్రీకి రెడీ అయినట్టు ఇప్పటికే వార్తలు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. అయితే ఈ బ్యూటీ ఫైనల్‌గా ఎస్ఎస్ఎంబీ 29తో మళ్లీ సిల్వర్ స్క్రీన్‌పై మెరిసేందుకు రెడీ అవుతుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో ప్రియాంకా చోప్రా గురువారం సాయంత్రం టొరంటో నుంచి హైదరాబాద్‌లో ల్యాండైంది. దీనిక్కారణం మహేశ్ బాబు చేయబోతున్న కొత్త సినిమానేనట.ప్రియాంకా చోప్రా ఆర్ఆర్ఆర్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 (%యూవీదీ%29) అనౌన్స్‌మెంట్ ఈవెంట్‌లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిందని నెట్టింట కథనాలు రౌండప్ చేస్తున్నాయి. ప్రియాంకా చోప్రా తప్పకుండా ఎస్ఎస్ఎంబీ 29లో భాగం




కావాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని నెట్టింట ఓ అభిమాని కామెంట్ చేయగా%ొ% ఆమె ఫైనల్ అయిందని భావిస్తున్నా. అయితే మాత్రం అద్భుతమైనదని చెప్పాలి.. అని మరో అభిమాని కామెంట్ చేశారు.ఇదే నిజమైతే ఐదేళ్ల తర్వాత ప్రియాంకా చోప్రా చేయబోతున్న భారతీయ సినిమా ఎస్ఎస్ఎంబీ 29 కానుంది. మరి దీనిపై కొన్ని గంటల్లో క్లారిటీ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2002లో తొలిసారి తమిళ సినిమాతో ఇండస్ట్రీ ఎంట్రీ ఇచ్చింది. ఈ బీహారీ సుందరి ఆ తర్వాత తన ఫోకస్ అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. తుఫాన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు కూడా హాయ్ చెప్పింది.ఈ సినిమా కోసం మహేశ్‌బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిస్తున్నారు.

# ఏం గురాయించి చూస్తున్నవ్.. వీరమల్లు మాట వినాలి.. పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు ఫస్ట్ సింగిల్

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినాలి.. వీరమల్లు మాట వినాలి ప్రోమో కూడా విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ లాంచ్ చేశారు.ఏం గుల్పామ్ ఏం గురాయించి చూస్తున్నవ్ భయపెట్టనీకా..? ఓహో చాలా మందిని చూసినాంలే బిడ్డా. హే మునిమాణిక్యం చూసినవా.. గురాయించి చూస్తుండు బేటా.. మన లెక్క తెల్వదు.. వినాలి.. వీరమల్లు మాట చెబితే వినాలి.. అంటూ తెలంగాణ యాసలో పవన్ కల్యాణ్ స్టైల్‌లో సాగుతున్న లిరిక్స్ ఆకట్టుకుంటూ.. అభిమానులను థ్రిల్ చేస్తున్నాయి. పెంచల్ దాస్ రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజిషన్‌లో పవన్ కల్యాణ్ పాడాడు. ఈ సాంగ్ సినిమాకే హైలెట్‌గా నిలువనుందనడంలో ఎలాంటి సందేహం లేదు.పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. ఏఎం రత్నం




సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు.క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించారని ఇన్‌సైడ్ టాక్. ఇక ఈ చిత్రంలో ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్ అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించబోతున్నాయట.

# మూడు రోజుల్లోనే.. వెంకటేశ్ సంక్రాంతికి వస్తున్నాం బ్రేక్ ఈవెన్ పూర్తి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్ హీరోగా.. ఐశ్వర్యారాజేశ్, మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం సంక్రాంతికి వస్తున్నాం సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం సంక్రాంతి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. తాజాగా ఈ మూవీ వసూళ్లకు సంబంధించి క్రేజీ వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది.గ్రాండ్‌గా ఓపెనింగ్ వసూళ్లతో మొదలైన ఈ చిత్రం రెండు, మూడో రోజు కూడా అదే మేనియాను కొనసాగించింది. సంక్రాంతికి వస్తున్నాం గుంటూరు, సీడెడ్



ప్రాంతాల్లో బ్రేక్ ఈవెన్ మార్క్ పూర్తి చేసుకుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ వీకెండ్‌కు ఇతర ప్రాంతాల్లో బ్రేక్ ఈవెన్‌ను బీట్ చేయనున్నట్టు ట్రేడ్ సర్కిల్ టాక్. ఈ చిత్రం కేవలం విడుదలైన మూడు రోజుల్లోనే గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్ల మార్క్‌ను అధిగమించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. రాబోయే రోజుల్లో మరెన్ని రికార్డులు క్రియేట్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.ఈ చిత్రంలో నరేశ్, పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషించారు.

# 'పట్టుదల'తో పోరాటం తమిళ అగ్ర నటుడు అజిత్ నటిస్తున్న తాజా చిత్రం 'విదాముయార్చి'..



తమిళ అగ్ర నటుడు అజిత్ నటిస్తున్న తాజా చిత్రం 'విదాముయార్చి'.. తెలుగులో 'పట్టుదల' పేరుతో విడుదలకానుంది. ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని ఫిబ్రవరి 6న రిలీజ్ చేయబోతున్నారు. మగిళ్ తిరుమేని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో అజిత్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో ట్కస్టైలిష్‌గా కనిపిస్తున్నారు.ట్రైలర్‌లో తనవాళ్ల కోసం అజిత్ చేసిన పోరాటాలు, కథానాయిక త్రిషతో ఆయన రొమాన్స్, అజర్ బైజాన్‌లో తెరకెక్కించిన యాక్షన్ ఘట్టాలు హైలైట్‌గా నిలిచాయి. యాక్షన్ కింగ్ అర్జున్ పాత్ర సైతం ఆసక్తినిరేకెత్తించింది. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని ట్రైలర్ చూస్తే అర్థమవుతున్నది. ఈ చిత్రానికి కెమెరా: ఓంప్రకాష్, సంగీతం: అనిరుధ్ రవిచందర్, నిర్మాణ సంస్థ: లైకా ప్రొడక్షన్స్.

### గేమ్ ఛేంజర్ - దొంగ దొరికాడు

'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని తమ ప్రాంతంలోని లోకల్ ఛానల్‌లో ప్రసారం చేస్తున్నారంటూ ఇటీవల ఒక నెటిజన్ సోషల్‌మీడియా లో పోస్ట్ పెట్టాడు. దీనిపై సినీ ప్రముఖులు, అభిమానులు ఆగ్రహం వ్యక్తంచేశారు.రామ్ చరణ్‌హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గేమ్ ఛేంజర్' చిత్రం విడుదలై వారం కాకముందే ఏపీలోని ఓ లోకల్ ఛానల్‌లో పైరసీ కాపీని ప్రసారం కావడం చర్చనీయాంశమైంది. దీనిపై ఆగ్రహం వ్యక్తంచేసిన చిత్రబృందం ఇటీవల సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న గాజువాక పోలీసులు దర్యాప్తు జరిపి తాజాగా ఆ ఛానల్ నిర్వాహకులను అరెస్ట్ చేశారు.



సైబర్ క్లూస్ టీమ్ టీవీ ఛానల్‌పై దాడి చేసి సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. 'గేమ్ ఛేంజర్' చిత్రాన్ని తమ ప్రాంతంలోని లోకల్ ఛానల్‌లో ప్రసారం చేస్తున్నారంటూ ఇటీవల ఒక నెటిజన్ సోషల్‌మీడియా లో పోస్ట్ పెట్టాడు. దీనిపై సినీ వ్యక్తంచేశారు.

# మాటిచ్చిన తండేల్ రాజు.. చేపల పులుసు వండిన నాగచైతన్య



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న తాజా చిత్రం తండేల్ రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రానికి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిపల్లవిఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ సినిమా ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. తాజాగా నాగచైతన్య షూట్ లొకేషన్‌లో చేపలపులుసు వండిన వీడియోను షేర్ చేశారు మేకర్స్అన్నా ఇంతకుముందు నాగచైతన్యను కలిసిన కదా.. అప్పుడు మా అంత బాగా ఆయన చేత్తోనే చేపల పులుసు వండుతనని మాటిచ్చినడు. ఆ మాటెంతవరకు కరెక్ట్ అవుతుందో చూడటానికి మేం వెళ్లాం. అచ్చం మాలాగే కట్టెల పొయ్యిపై రుచికరమైన చేపల పులుసు వండాడంటూ ఓ స్థానిక వ్యక్తి సంభాషణలతో సాగుతుంది వీడియో. షూటింగ్ టైంలో చైతూ వండిన చేపల పులుసు తిన్న స్థానికులు సూపర్‌గా ఉందంటూ కితాబిచ్చారు. యేటలో చేపలు పట్టేసాక..మంచి పులుసు ఎట్టేయాలి కదా అంటూ సాగుతున్న మేకింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాప్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. నాగచైతన్య-చందూభారీగానే ఉన్నాయి.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి ఘటన.. బాంద్రా పీఎస్‌లో నిందితుడు

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడని తెలిసిందే. గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని సైఫ్ నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో దాడి చేయగా.. సైఫ్ అలీఖాన్ ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ప్రస్తుతం ముంబైలోని లీలావతి దవాఖానాలో చికిత్స పొందుతున్నాడు



సైఫ్ అలీఖాన్ . తాజాగా సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు నేడు బాంద్రాపోలీస్‌స్టేషన్‌లో నిందితుడిని ప్రశ్నిస్తున్నారు.ఇందుకు సంబంధించిన విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా సైఫ్ అలీ ఖాన్ ఇంట్లోకి ప్రవేశించడానికి దొంగలు ఫైర్ ఎస్కేప్ నిచ్చెనను ఉపయోగించారు. ఇది దోపిడీ ప్రయత్నం అని అనిపిస్తుందని ఇప్పటికే పోలీసులు వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనపై దర్యాప్తు చేసే బాధ్యతను ప్రభుత్వం ప్రముఖ క్రైం బ్రాంచ్ అధికారి, ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ దయా నాయక్‌కు అప్పగించింది. ఈ నేపథ్యంలో క్రైమ్ బ్రాంచ్ అధికారులు, దయా నాయక్ బృందం ఇప్పటికే బాంద్రాలోని సైఫ్ అలీఖాన్ ఇంటిని పరిశీలించింది.కట్టుదిట్టమైన భద్రత ఉన్న ఇంట్లోకి దొంగ ఎలా చొరబడ్డాడు? అనే అంశంతో పాటు సైఫ్‌పై దాడి చేసిన అనంతరం ఎలా తప్పించుకున్నాడు అనే కోణంలో దయా నాయక్ బృందం విచారణ చేయనుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861